06 . 11. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

గురువారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 157 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## కార్తీక మాసంలో ఆధ్యాత్మిక శోభ

- కాగడ హారతి పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ దంపతులు



## బీహార్‌లో ఎన్‌డిఎ కూటమిదే విజయం

మరోమారు ప్రజలు పట్టం కట్టబోతున్నారు

ప్రజల్లో మార్పు గమనించానన్న మోడీ





## బిజెపిలో త్వరలోనే బిఆర్ఎస్ విలీనం

- ఈ రెండు పార్టీలు ఒక్కటే అని రుజువయ్యింది
- గత పార్లమెంట్ ఎన్నికల్లో వీరి బంధం బట్టబయలు
- మైనార్టీలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్న సిఎం
- రేవంత్‌తో భేటీ అయిన క్రైస్తవ సంఘాల నేతలు

## మహిళా క్రికెట్ జట్టుకు మోడీ ఆతిథ్యం

వారిని మనసారా అభినందించిన ప్రధాని



**న్యూఢిల్లీ,నవంబర్5( వెలుతురు):**

మహిళల వన్డే ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టును ప్రధాని మోడీ అభినందించారు. మీరు భారత

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మరింతగా అభివృద్ధి

- అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ఎందుకు నొప్పి
- మైనార్టీల మద్దతుతోనే తాను కొడంగల్‌లో గెలిచా
- జూబ్లీహిల్స్‌లో మరోమారు సిఎం రేవంత్ ప్రచారం



**హైదరాబాద్,నవంబర్5( వెలుతురు):**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ. 400 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. నాలుగు వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం

### కాంగ్రెస్ అంటే ముస్లింలు.. ముస్లింలు అంటే కాంగ్రెస్

అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా షేక్‌పేట్‌లో బుధవారం సాయంత్రం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. భారత రాష్ట్ర సమితి పేరుతో భాజపా ఓట్లు అడుగుతోందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ఎందుకు బాధో చెప్పాలన్నారు. కిషన్‌రెడ్డికి సవాల్ విసిరితే ఎందుకు స్పందించడం లేదు. నిన్న నేను



## బీసీ బిడ్డను రౌడీ అంటారా? ఖబడ్దార్ బీఆర్ఎస్ నేతలారా

- బీసీ ఉద్యమ సమయంలో గులాబీ నేతలే చరిత్ర హీనులుగా మిగిలిపోతారు
- అధికారం కోల్పోయినా దొరతనం మీలో ఇంకా నశించలేదు
- జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ ను ఓడించి బీసీల సత్తా ఏంటో చూపిస్తాం
- యూసఫ్ గూడ వెంకటగిరి ఏరియా ప్రచారంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు

- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కిషన్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్5( వెలుతురు):**

జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఏం చేస్తుందో చెప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు.



## దమ్ముంటే అభివృద్ధిపై చర్చిద్దాం

ఎవరి హయాంలో ఏం చేశామో వివరిద్దాం

సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్



**హైదరాబాద్,నవంబరు5 ( వెలుతురు):**

హైదరాబాద్ అభివృద్ధి పై తనతో చర్చకు రావాలని సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ సవాల్ విసిరారు. హైదరాబాద్ అభివృద్ధి ఎవరి హయాంలో ఏం జరిగిందో వివరిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక

## తేలియాడే జాతీయ ఉద్యానవనం లోక్ తక్ సరస్సును సందర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

దేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఇదే

లోక్ తక్ సరస్సును పర్యాటక అభివృద్ధిపై ఆరా తీసిన కేంద్ర మంత్రి

**మణిపూర్ వెలుతురు నవంబర్ 05:**

మణిపూర్ పర్యటనలో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రపంచంలోనే తేలియాడే జాతీయ ఉద్యానవనంగా పేరొందిన "లోక్





తక్ సరస్సు"ను సందర్శించారు. ఈ సరస్సు ఆద్యంతం పరిశీలించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి బోట్ ఎక్కి అరగంటపాటు తిరిగారు. ఈ సరస్సు విశేషాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం.... మణిపూర్ రాజధాని ఇంఫాల్ కు 48 కి.మీల దూరంలోనున్న బిష్ణుపూర్ జిల్లాలో ఈ లోక్ తక్ సరస్సు

## ఎన్డీఏ కోటి వరాల హామీలు బూటకం

- ఒక్కసారి మహాగట్ బంధన్‌కు అవకాశం ఇవ్వండి
- తెలంగాణ మోడల్ పాలన అందిస్తాం
- బీహార్ ప్రజలకు మంత్రి పొంగులేటి పిలుపు

### కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీతో కలిసి బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 05:**

రెండు దశాబ్దాల పాటు అవినీతి అక్రమాలు అవకాశవాద రాజకీయాలతో బీహార్ రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని బీహార్ కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకులు, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. బీహార్ రాష్ట్రం పశ్చిమ చంపారన్ జిల్లా చనుపటియా అసెంబ్లీ నియోజకవర్గం లో బుధవారం జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ తో కలిసి మంత్రి పొంగులేటి ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి

## డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్

- న్యూయార్క్, వర్జీనియా మేయర్లుగా డెమాక్రట్లు
- న్యూయార్క్ మేయర్‌గా జోహ్రాన్ హమ్దానీ
- వర్జీనియాలో లెఫ్టినెంట్ గవర్నర్‌గా గజాలా హాష్మీ
- ఇద్దరూ భారతీయ మూలాలు ఉన్న వ్యక్తులే కావడం విశేషం

**న్యూయార్క్,నవంబర్5( వెలుతురు):**

అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. అగ్రరాజ్యం అమెరికాలో పలు పదవులకు జరిగిన ఎన్నికల్లో భారతతి సంతతికి చెందిన వ్యక్తులు, డెమోక్రాట్లు తమ హవా కొనసాగించారు. యూఎస్ ఆర్థిక రాజధాని న్యూయార్క్, వర్జీనియాలో జరిగిన తాజా ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థులు, భారత సంతతికి చెందిన వ్యక్తులు విజయం సాధించారు. న్యూయార్క్ మేయర్



## బీహార్‌లో నేడు తొలిదశ పోలింగ్

- భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో తొలిదశ ఓటింగ్
- ఉదయం 7నుంచి సాయంత్రి 6 వరకు పోలింగ్

**పాట్నా,నవంబర్5( వెలుతురు):**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల సమరం కీలక ఘట్టానికి చేరుకుంది. నేటి తొలివడత పోలింగ్‌కు ఇసి పక్కాగా ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో కేటాయించిన పోలింగ్ కేంద్రాకు ప్రత్యేక వాహనాల్లో చేరుకున్నారు. రెండు విడతల పోలింగ్‌లో భాగంగా తొలి




## అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

- తుఫాన్ నష్టం, పనుల పురోగతిపై పవన్ సమీక్ష

**అమరావతి,నవంబర్5( వెలుతురు):**



ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై

## కార్తీక మాసంలో ఆధ్యాత్మిక శోభ



**ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 05:**

కార్తీక మాసంలో అంటే నీ చాలు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ముఖ్యంగా ఈ మాసంలో కాగడ హారతికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అతి ప్రాచీన ఆలయాల్లో ఒకటైన శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠంలో బుధవారం తెల్లవారుజామున నిర్వహించిన కాగడ హారతి వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మఠాధిపతి శ్రీ యోగానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ఎమ్మెల్యే దంపతులచే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన భక్తులతో కలిసి కాగడ హారతిని వెలిగించిన ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ఆధ్యాత్మికత వల్లనే మనిషికి ప్రశాంతత నెలకొంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావనతో మెలగాలని సూచించారు. కార్తీక మాసంలో కోటి దీపోత్సవాలు, కాగడ హారతులతో ఆలయాలలో ఆధ్యాత్మిక శోభనసంతరించుకుంటున్నాయని అన్నారు.

## బీహార్‌లో ఎన్‌డిఎ కూటమిదే విజయం

**న్యూఢిల్లీ,నవంబర్5( వెలుతురు):**

బిహార్‌లో గత ఇరవై ఏళ్లలో కనీవినీ ఎరగని విజయాన్ని ఎన్డీయే కూటమి ఈసారి సాధించబోతోందని, ఓటర్లు ఆ మేరకు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. మరోమారు ఎన్‌డిఎదే బీహార్ అని అన్నారు. ప్రజల్లో కనిపిస్తున్న మార్పునకు ఇది సంకేతం అన్నారు. 'ఆటవిక రాజ్య' నేతలు చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. బిహార్లో తాను ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు ప్రతిచోటా మునుపటి సభ కంటే భారీగా ప్రజలు వస్తున్నారని, ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొంటున్నారని చెప్పారు. బిహార్‌లో భాజపా-ఎన్డీయే మహిళా కార్యకర్తల్ని ఉద్దేశించి మంగళవారం ఆయన నమో యాప్ ద్వారా ప్రసంగించారు. 'మేరే బూత్.. సబ్‌సే మజ్‌బూత్' అనే సంకల్పంతో భాజపా మహిళా కార్యకర్తలు అమోఘమైన కృషి చేస్తున్నారని ప్రధాని ప్రశంసించారు. బిహార్ ఎన్నికలను నేనెంతో క్షుణ్నంగా పరిశీలిస్తున్నాను. అందువల్ల ఎన్డీయేదే గెలుపు అని ఖాయంగా చెప్పగలను. విజయంపై నాకెలాంటి సందేహం లేదు. పోలింగ్ మాత్రం ఇంకా పెరగాలని కోరుకుంటున్నాను. మహిళల సులభతర జీవనాన్ని మెరుగుపరడానికి, వారికి సాధికారత కల్పించడానికి ఎన్డీయే సర్కారు కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు. ఎన్డీయే విజయం కోసం బిహార్ ప్రజలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని చెప్పిన ఓ మహిళతో మోదీ మాట్లాడుతూ- పేదలు, దళితులు, మహా దళితులు, బీసీలు, అత్యంత వెనుకబడిన వర్గాల్లోనూ ఇదే భావన ఉందని అన్నారు.

## మహిళా క్రికెట్ జట్టుకు మోడీ ఆతిథ్యం

పతాకను ఎగరేసారని ప్రశంసలు కురిపించారు. అసమాన ప్రతిభను పరదర్శించారని ప్రశంసించారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీని మహిళా క్రికెట్ జట్టు కలిసింది. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో టీమ్‌ఇండియాకు మోదీ ఆతిథ్యం ఇచ్చారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో జట్టు సభ్యులు సాయంత్రం ప్రధాని నివాసానికి చేరుకున్నారు. వరల్డ్ కప్ విశేషాలను టీమ్ ఇండియా క్రీడాకారిణులు మోదీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా వరల్డ్ కప్ ఛాంపియన్లకు ప్రధాని అభినందనలు తెలిపారు. వరుసగా మూడు ఓటములు, సోషల్ మీడియాలో ఎదురైన ట్రోలింగ్‌ను సైతం ఎదుర్కొని గొప్ప విజేతగా నిలిచారంటూ ప్రశంసించారు. 2017 వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత్ చివరి వరకు పోరాడినా విజయం సాధించకలేక రన్నరప్‌తో సరిపెట్టుకుంది. అప్పుడు మిథాలీ రాజ్ నేతృత్వంలోని జట్టు నరేంద్ర మోదీని కలిసింది. తాజాగా ఆ విషయాన్ని ప్రధాని గుర్తు చేసుకున్నారు. అనంతరం భారత ప్లేయర్లు ప్రధానికి వరల్డ్ కప్ ట్రోఫీతోపాటు 'నమో 1' జెర్సీని అందజేశారు. ఈ సందర్భంగా వారితో ప్రధాని గ్రూప్ ఫోటో దిగారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఆకాశంలో అద్భుతం

దీనినే బీవర్ సూపర్ మూన్ అని పిలుస్తారు. పౌర్ణమి సమయంలో చంద్రుడు తన కక్ష్యలో తిరుగుతూ భూమికి అత్యంత సమీపంలోకి చేరడంతో ఈ అద్భుతం జరిగింది. ఈ సూపర్ మూన్ వేళ.. చంద్రుడు మామూలు కంటే 13 శాతం పెద్దగా.. 30 శాతం ప్రకాశవంతంగా కనిపించాడు. ఈ సారి భూమికి చంద్రుడు మరింత దగ్గరగా వచ్చాడు. ఈ సూపర్ మూన్ ఈ ఏడాదిలో ఏర్పడిన రెండోది. చంద్రుడు.. భూమి చుట్టూ తిరిగే కక్ష్య పూర్తిగా వృత్తాకారంలో ఉండదు. కానీ కక్ష్యలో తిరిగే సమయంలో భూమికి చంద్రుడు దగ్గరగా.. దూరంగా వెళ్తుంటాడు. ఈ పౌర్ణమి వేళ.. చంద్రుడు తన కక్ష్యలో భూమికి సమీపానికి వచ్చినప్పుడు సూపర్ మూన్ అని పిలుస్తారు. ఈ సమయంలో భూమికి చంద్రుడు దాదాపు 3,57,000 కిలోమీటర్ల దూరంలో ఉంటారు. ఈ నేపథ్యంలో సాధారణ పౌర్ణమి కంటే చంద్రుడు పెద్దగా కనిపించాడు. చంద్రుడు చేరుకునే సమయంలో భూమి చుట్టూ దీర్ఘవృత్తాకార కక్ష్యకు సమీపంలో ఉన్న పెరజీ వద్ద సూపర్ మూన్ సంభవిస్తోంది.

## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు

రెండేళ్లలో ఏం చెప్పారో..ఏం జరిగిందో ప్రజలకు తెలిసిపోయిందని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్తితి లేదన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్‌గూడ డివిజన్ వెంకటగిరిలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమకు, భారత రాష్ట్ర సమితికి మధ్య ఎలాంటి అవగాహనా ఒప్పందం జరగలేదని తేల్చిచెప్పారు. కేసీఆర్ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పనిచేశారని.. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి మధ్యనే అవగాహన కుదిరిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంతో పాటు జూబ్లీహిల్స్‌లోనూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు.

## అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు.ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం లభించనుందని తెలిపారు. మొంథా తుఫానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులకి పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తోంది. ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నిధులు పొందడంలో, వాటిని వినియోగించే పక్రియలో సీఎం చంద్రబాబు తగిన సూచనలు అందిస్తున్నారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలన్న కృతనిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉంది. ఇందులో అధికార యంత్రాంగం కీలక భూమిక పోషించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు..

# బిజెపిలో త్వరలోనే బిఆర్ఎస్ విలీనం

**హైదరాబాద్,నవంబర్5 ( వెలుతురు):**

బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి మాజీ సీఎం కేసీఆర్ తాకట్టు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు ఎనిమిది చోట్ల డిపాజిట్ కూడా రాకపోవడానికి కుమ్మక్కు రాజకీయాలే కారణమని విమర్శించారు. బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఎంతోదూరం లేదన్నారు. ఈ మేరకు ఈ రెండు పార్టీలు ఒక్కటే అంటూ బీఆర్ఎస్ బీజేపీ లపై రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధామంత్రి నరేంద్రమోదీకి మద్దతు ఇస్తున్న కేసీఆర్ తెలంగాణకి అత్యంత ప్రమాదకరమని ఆక్షేపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కారు గుర్తుకు ఓటేస్తే కమలం గుర్తుకు వేసినట్లేనని ఆరోపించారు. జూబ్సీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం కలిశారు. ఈ క్రమంలో సీఎంతో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. అలాగే, తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలపై సానుకూలంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. వారి సమస్యలని వెంటనే పరిష్కారిస్తానని మాటిచ్చారు. భారత్ జోడో పాదయాత్ర ద్వారా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశంలోని మైనార్టీలకు ఒక భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేసీఆర్ ఒక వైపు ఉన్నారని.. రాహుల్ గాంధీ, తాను మరోవైపు నిలబడ్డామని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కేంద్రప్రభుత్వం ఎందుకు స్పందించలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ ఇప్పటి వరకు ఎందుకు అనుమతి ఇవ్వలేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రాజకీయ ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ కేసుల విషయంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులను ఎందుకు విచారణకు పిలవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అయ్యే పరిస్థితి ఉందని ఆరోపించారు. గతంలో కవితనే ఈ విషయాన్ని స్పష్టం చేసిందని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసేందుకు జూబ్లీహిల్స్‌ను ప్రయోగశాలగా చూస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ మంత్రివర్గంలో ఒక్క దళితుడే మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. తమ మంత్రివర్గంలో నలుగురు దళితులకు అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌కి అవకాశం ఇచ్చామని అన్నారు. అత్యంత నిరుపేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందించాలన్నదే తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీలని ఈడీ ఆఫీసుకు పిలిచి విచారణ చేశారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో జరిగిన భేటీకి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు లక్ష్మీకాంతరావు, శ్రీ గణేలిష్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, ఏఐసీసీ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు అనిల్ థామస్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మరింతగా అభివృద్ధి

మాట్లాడిన మాటలను వక్రీకరించారు. మొదటి నుంచి నేను సెక్యులర్ భావాలు ఉన్న వ్యక్తిని. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు అనేక అవకాశాలు కల్పించింది. కొడంగల్‌లో నేను 3 సార్లు గెలవడానికి మైనార్టీల సహకారం ఉంది. 20 నెలల కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు ఇబ్బందులు లేకుండా చూశాం. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఎలా ఇచ్చారని కిషన్‌రెడ్డి అడుగుతున్నారు. ఎందుకు ఇవ్వొద్దో.. కిషన్‌రెడ్డి చెప్పాలన్నారు.. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్‌రెడ్డికి ఏం ఇబ్బంది. ప్రధాని మోదీ, మాజీ సీఎం కేసీఆర్ ఒక్కటేనన్నారు. ముస్లింలను భారత రాష్ట్ర సమితి మోసం చేస్తోంది. సవాల్ విసిరి పారిపోవడం కేటీఆర్‌కు అలవాటుగా ఉంది. కేసీఆర్ పదేళ్లలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారా అని సీఎం ప్రశ్నించారు. కాళేశ్వరం కేసులో సీబీఐ విచారణ ఎందుకు జరిపించడం లేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్ అభివృద్ధిపై చర్చలకు రావాలని సవాల్ విసిరారని.. ఆయనకు సవాల్ విసరడం పారిపోవడం అలవాటేనని సెటైర్లు గుప్పించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి తాను సవాల్ విసిరితే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదో ఢిల్లీలో తేల్చుకోవాలని ఛాలెంజ్ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కిషన్‌రెడ్డి చెప్పాలని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో అసలు బీజేపీనే లేదని దెప్పిపొడిచారు. ఇక్కడ బీఆర్ఎస్ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందని పేర్కొన్నారు. ముస్లింలను బీఆర్ఎస్ మోసం చేస్తోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సెంటిమెంట్ పనికి రాదని విమర్శించారు. ఒకవేళ సెంటిమెంట్ అయితే పీజేఆర్‌పై పోటీ పెట్టింది బీఆర్ఎస్ కాదా..? అని అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ జూబ్లీహిల్స్‌కి ఏం ఇచ్చిందని నిలదీశారు. కాంగ్రెస్ అంటే ముస్లిం.. ముస్లిం అంటే కాంగ్రెస్ అని అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని ఉద్ఘాటించారు.

## దమ్ముంటే అభివృద్ధిపై చర్చిద్దాం

రామారావు కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ, సచివాలయం, గాంధీ భవన్ ఎక్కడైనా సరే.. రేవంత్‌తో చర్చకు రెడీ అని ఛాలెంజ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరాశ, నిస్పృహతో ఉన్నారని విమర్శించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి ఖాయమని రేవంత్‌కు అర్థమైందని సెటైర్లు గుప్పించారు. అందుకే తనపై రేవంత్‌రెడ్డి వ్యక్తిగత దూషణలకు దిగారని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తప్పదని భావించి.. రేవంత్‌రెడ్డి తనపై విమర్శలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఆయన కంటే గట్టిగా తాను మాట్లాడగలనని... రేవంత్‌రెడ్డికి సమాధానం చెప్పే సత్తా తనకు ఉందని స్పష్టం చేశారు. కానీ తమ అధినేత కేసీఆర్ సూచనల తోనే రేవంత్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు తాను దిగటం లేదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు చెప్పాలని కేసీఆర్ తనకు చెప్పారని పేర్కొన్నారు. తనను వ్యక్తిగతంగా విమర్శించిన.. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి రేవంత్‌రెడ్డిని తాను గౌరవిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్, జూబ్లీహిల్స్ అభివృద్ధిపై రేవంత్‌రెడ్డి చర్చకు రావాలని సవాల్ విసిరారు. హోంశాఖను పర్యవేక్షిస్తున్న రేవంత్‌రెడ్డి హయాంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఫైర్ అయ్యారు. హైదరాబాద్‌లో గన్, డ్రగ్ కల్చర్ పెరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్.. చెత్త సిటీ, క్రైం సిటీగా మారిందని విమర్శించారు. అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లు కేసీఆర్ హయాంలోనే నిర్మించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని ఫ్లై ఓవర్లు కట్టారో చెప్పాలని సవాల్ విసిరారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వంద లింకు రోడ్లు నిర్మించామని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రోడ్లపై ఉన్న ఒక గుంత కూడా ఎందుకు పూడ్చలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం అంటే కటింగ్ మాస్టర్ మాదిరిగా రేవంత్ వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ సిటీలో మళ్లీ తాగునీటి కష్టాలు తెచ్చింది కాంగ్రెస్ సర్కార్‌నేనని విమర్శించారు. చెత్త సమస్య పరిష్కారానికి స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమానికి తాము శ్రీకారం చుట్టామని నొక్కిచెప్పారు. మెట్రో నిర్మించిన ఎల్అండ్ టీని సీఎం రేవంత్‌రెడ్డి బెదిరించారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఫ్లైల ఓవర్లు, అండర్‌పాసులు నిర్మించామన్నారు. రేవంత్ ప్రభుత్వం కనీసం రోడ్లపై పడిన గుంతలనైనా పూడ్చిందా? అంటూ ప్రశ్నించారు.

హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేదెవరో ప్రజలందరికీ తెలుసునని, కాంగ్రెస్ హయాంలో మంచినీటి కష్టాలు మొదలయ్యాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా మార్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌ను మురికికూపంగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో పవర్ హాలీడేలు విధించేవారని, కేసీఆర్ పాలనలో24గంటలు నాణ్యమైన కరెంట్ అందించామన్నారు. కేసీఆర్ హయాంలో విద్యుత్ వెలుగులు నిండాయని, గ్రీన్ సిటీ ఆఫ్ ది వరల్డ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దామన్నారు. 16వేల నర్సరీలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేశామన్నారు. హెచ్‌సీయూలో జీవవైవిధ్యాన్ని నాశనం చేసిన ఘనత రేవంత్‌రెడ్డిదని అన్నారు. రేవంత్ బెదిరింపులకు ఎన్నో పరిశ్రమలు తరలిపోతున్నాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వాన్నంగా మారాయని విమర్శించారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి ఇక్కడ డ్రగ్స్ దందాను పట్టుకున్నారని, రూ.12వేల డ్రగ్స్ దొరికితే పట్టింపులేదా?.. తెలంగాణ ముఖ్యమంత్రి, పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి రిపోర్ట్‌ను ఇంటింటికీ పంపిస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.5,328 కోట్లు ఖర్చు చేశామని.. మెట్రోపై రూ.1,722 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. స్ఆర్‌డీపీ కింద రూ.333కోట్లతో షేక్‌పేట ఫ్లై ఓవర్‌ను నిర్మించామని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేశామన్నారు. ఎర్రగడ్డలో రూ.900 కోట్లతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించామన్నారు. వెయ్యి పడకలతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించింది వాస్తవం కాదా? అంటూ ప్రశ్నించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో లక్ష డబుల్ బెడ్‌రూంలు కట్టామని, రెహ్మత్‌నగర్‌లో కట్టిన 3600 డబుల్ బెడ్‌రూంలను పంపిణీ చేశామన్నారు. ప్రైవేట్ వాళ్లు కడితే ఒక్కో డబుల్ బెడ్‌రూంకు రూ.కోటి ఛార్జ్ చేసేవారన్నారు. ఆసరా పెన్షన్, కల్యాణలక్ష్మి కింద దాదాపు రూ.600 కోట్లు అందించామన్నారు. 106 మందికి దళితబంధు అందించామన్నారు. పండుగల కోసం 14కోట్లు అందించామని, అన్నపూర్ణ భోజనాల కోసం రూ.2కోట్లు చెల్లించినట్లు వివరించారు. మైనారిటీల కోసం 204 గురుకులాలను ఏర్పాటు చేశామని, రూ.51కోట్లతో గురుకులాలన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బోరబండలో సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.87కోట్లు ఖర్చు చేశామని, రూ.17కోట్లతో ఫంక్షన్ హాలు నిర్మించినట్లు తెలిపారు. రూ.455 కోట్లతో పది సబ్‌స్టేషన్లను కట్టామని, జూబ్లీహిల్స్‌లో విద్యుత్ నిర్వహణ కోసం రూ.505కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఇంటింటికీ తాగునీరు ఇచ్చేందుకు రూ.30కోట్లు ఖర్చు చేశామన్న కేటీఆర్.. రూ.180కోట్లు మంచినీటి కోసం ఖర్చు చేసినట్లు చెప్పుకొచ్చారు. పార్కుల నిర్వహణకు రూ.20కోట్లు, డీఆర్ఎఫ్ పెట్టి ప్రజలకు సహాయక చర్యలు అందించామన్నారు. బీఆర్ఎస్ హయాంలో రూ.5328 కోట్లు ఖర్చు చేస్తే.. రెండేళ్ల రేవంత్ పాలనలో ఎంత ఖర్చు చేశారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రెండేళ్లలో చేసిన అభివృద్ధిని చూపించి రేవంత్ ఓట్లు అడగాలని, గోపీనాథ్ వేసిన శిలాఫలకం జూబ్లీహిల్స్‌లో ఎక్కడికి పోయినా కనిపిస్తుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో 34 అవార్డులు వచ్చాయని.. రేవంత్ పాలనలో ఎన్ని వచ్చాయని ప్రశ్నించారు. ప్రజలే న్యాయనిర్ణేతలని.. జూబ్లీహిల్స్‌లో సరైన జవాబిస్తారన్నారు.

## బీసీ బిడ్డను రౌడీ అంటారా?

## ఖబడ్దార్ బీఆర్ఎస్ నేతలారా

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 05:**

ఒక బీసీ బిడ్డను రౌడీ, గుండాగా చిత్రీకరిస్తున్న బీఆర్ఎస్ నేతలంతా చరిత్రహీనులుగా మిలిగిపోతారని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలంటే దొరలకు ఎప్పుడు చిన్నిచూపే అని ఆమె మండిపడ్డారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని యూసఫ్ గూడ వెంకటగిరిలో బుధవారం ఇంటింటా ప్రచారం మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎంతో మంది సీనియర్లను కాదని జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో ఒక బీసీ బిడ్డ నవీన్ యాదవ్‌ను నిలిపించిందన్నారు. ఈ మేరకు మంత్రి కొండా సురేఖ గురువారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. యువ నాయకుడిగా, నిత్యం ప్రజల్లో ఉండే సేవకుడిగా స్థానికంగా గుర్తింపు పొందిన నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ ప్రజలకే కాకుండా, యావత్తు బీసీ సమాజానికి అత్యవసరమని వివరించారు. పోక్సో చట్టం కింద కేసులు ఎదుర్కొంటున్న 420 నేతలు, రౌడీ షీటర్లను గతంలో కేటీఆర్ బీఆర్ఎస్ కండూ కప్పి పార్టీలో చేర్చుకున్నారని గుర్తు చేశారు. అదే గత రెండు సార్లు ఎన్నికల్లో పోటీ చేసి ఓడినా కూడా నియోజకవర్గాన్ని వీడకుండా నవ యువ ఫౌండేషన్ ద్వారా నిత్యం ప్రజల్లో ఉన్న బీసీ బిడ్డ నవీన్ యాదవ్‌ను మాత్రం రౌడీగా చిత్రీకరించేందుకు కేటీఆర్ విశ్వప్రయత్నాలు చేస్తుండం బీసీ సమాజానికి తీరని అవమానం అని సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. నవ యువ ఫౌండేషన్ ద్వారా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూన్న నవీన్ యాదవ్ నిత్యం ప్రజల్లోనే ఉన్నారన్నారు. యువతకు పోటీ పరీక్షల కోచింగ్ మొదలుకొని బాలింతలకు సీమంతం, పిల్లలకు అన్నప్రాసన వంటి సేవ కార్యక్రమాల ద్వారా చిన్న వయసులోనే తన పెద్ద మనుసును చాటుకున్నారన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా నిత్యం అందుబాటులో ఉండే నాయకుడిగా నవీన్ యాదవ్‌కు స్థానికంగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టిందన్నారు. ఇలాంటి మాస్ ఇమేజ్ ఉన్న బీసీ నాయకుడు చట్టసభలకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడు బీసీ సమాజంలో నాయకత్వం తయారవుతుందన్నారు. దీని కోసం ప్రజలు, ముఖ్యంగా బీసీ సమాజం ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 3.98 లక్షల మంది ఓటర్లు ఉంటే అందులో లక్షకుపైగా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందుతున్నారని గుర్తు చేశారు. ఈ నియోజకవర్గంలో కొత్తగా 15 వేల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. 10 వేల వరకు కొత్త పేర్లను రేషన్‌కార్డుల్లో జోడించామన్నారు. తద్వారా 2 లక్షలకు పైగా ఈ ప్రాంత ప్రజలు రోజూ రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా సన్నబియ్యం తింటున్నారన్నారు. 26 వేల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తోందన్నారు. మహాలక్ష్మీ పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం వల్ల జూబ్లీహిల్స్ మహిళలు రూ.120 కోట్ల డబ్బు ఆదా చేసుకున్నారన్నారు. అంతేకాకుండా 20 వేల కుటుంబాలకు సబ్సీడీ గ్యాస్ అందిస్తోందన్నారు. ఈ సమాజంలో పేదవాడు గౌరవప్రదంగా జీవించాలన్న ఏకైక లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థికంగా ఎన్ని కష్టాలు ఎదురైనా సరే ఈ సంక్షేమ పథకాలను అమల చేస్తున్నారన్నారు. అందువల్ల జూబ్లీహిల్స్‌ను మరింతగా అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్టు చెప్పారు.

## ఎన్డీఏ కోటి వరాల హామీలు బూటకం

పొంగులేటి మాట్లాడుతూ ఎన్డీయే కూటమికి ఓటమి భయం పట్టుకుందని అందువల్లే అలవికాని హామీలను ఇస్తుందని విమర్శించారు. వారి ఎన్నికల ప్రణాళికలో కోటి వరాలు ప్రకటించడం, యువతకు కోటి ఉద్యోగాలు, కోటి మంది లక్‌పతి దీదీలు హామీలు ఇచ్చారని అధికారంలో ఉన్న ఈ 20 సంవత్సరాలలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు, ఎంతమంది దీదీలను లక్ పతులుగా చేశారని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు వీటిని అమలు చేయలేదని ప్రశ్నించారు. బీహార్ ప్రజలను కొత్త కొత్త హామీలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. మహాగట్ బంధన్‌ను గెలిపిస్తే తెలంగాణ మోడల్ పాలనను బీహార్‌లో అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యతను ఇస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని వివరించారు. రైతులకు రుణమాఫీ , 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయిలకే సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి హామీలను అమలు చేస్తున్నామని వివరించారు. బీహార్ ప్రజలు ఈ సారి విజ్ఞతతో ఆలోచించి మహాగట్ బంధన్‌కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. మహాగట్ బంధన్‌ను గెలిపిస్తే యువకుడైన తేజస్వియాదవ్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఎన్డీయే కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్న విషయాన్ని ప్రకటించలేని దుస్థితిలో ఉందని విమర్శించారు. ఈ బహిరంగ సభలో బీహార్ రాష్ట్ర ఇంచార్జ్ కృష్ణ అల్వర్, MGB అభ్యర్థి అభిషేక్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం రోజున సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన పి. సుదర్శన్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల.

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 05:



## సెక్రటేరియట్‌లో సుదర్శన్ రెడ్డికి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 05:

రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ రెడ్డి ని సెక్రటేరియట్‌లోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతచిత్తం సుషుమ్న క్రియాయోగంతో సాధ్యం



నెల్లూరు వెలుతురు నవంబర్ 5:



నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్ ప్రాంగణంలో పూజ్య గురుమాత ఆత్మానందమయి వారి దివ్య సాన్నిధ్యంలో సుషుమ్న క్రియాయోగ ధ్యాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కార్తీక పౌర్ణమి మరియు పరమగురువు భోగ సిద్ధార్, మహావతార్ బాబాజీ, మరియు గురుమాత ఆత్మానందమయి జయంతి సందర్భంలో ఈ ధ్యాన సభ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు, సుషుమ్న క్రియాయోగ సాధకులు, సద్భావనతో పాల్గొన్నారు. ధ్యాన సాంకేతికతల ద్వారా అంతరశాంతిని, ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పొందవచ్చని గురుమాత ఆత్మానందమయి ఉపదేశించారు. ఆమె సందేశంలో ౦ "మనసు ప్రశాంతంగా ఉంటే జీవితం సంపూర్ణమవుతుంది. ధ్యానం ద్వారా మన ఆలోచనలు శుద్ధి చెందుతాయి, సత్ప్రవృత్తి పెరుగుతుంది, ఆత్మజ్ఞానం కలుగుతుంది" అని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి డా. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, శాంతా బయోటెక్ వ్యవస్థాపకుడు డా. కె. ఐ. వరప్రసాద్ రెడ్డి పాల్గొని గురుమాత ఆశీర్వచనాలు అందుకున్నారు. వారు తమ ప్రసంగాలలో సుషుమ్న క్రియాయోగం వంటి ఆధ్యాత్మిక సాధనలు మానవ జీవితానికి శాంతి, సంతోషం, ఆరోగ్యం, ఆత్మవికాసం అందిస్తాయని తెలిపారు. వేదికపై అందంగా అలంకరించబడిన దేవాలయ నిర్మాణం, శ్రీ యంత్రం పుష్పాలంకరణ, సంగీతం మరియు ధ్యాన వాతావరణం భక్తులందరికీ ఆధ్యాత్మిక అనుభూతి కలిగించింది. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం వ్యాప్తి చెందేందుకు, మానసిక ఆరోగ్యం మరియు సమతా భావం నెలకొనేందుకు సుషుమ్న క్రియాయోగ సాధన కీలకమని గురుమాత ఆత్మానందమయి ఆకాంక్షించారు.

## వరంగల్ మార్కెట్‌లో పత్తి సంచులు తడిచిన ఘటనపై విచారణకు మంత్రి తుమ్మల ఆదేశం



హైదరాబాద్ వెలుతురు నవంబర్ 05:

వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో 04.11.2025న భారీ వర్షం కారణంగా పత్తి సంచులు తడిచిన ఘటనపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు విచారణ ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీమతి లక్ష్మీ భాయి గారి సూచనలతో రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ విచారణ నిర్వహించారు. విచారణలో 7329 బస్తాల పత్తిలో 59 బస్తాలు మాత్రమే తడిసినట్లు తేలింది. తడిసిన పత్తిని సిబ్బంది సహాయంతో ఆరబెట్టి అదే రోజున కొనుగోలు చేశారు. విచారణ నివేదిక ప్రకారం రైతులకు ఎటువంటి ఆర్థిక నష్టం జరగలేదు. రీజనల్ జాయింట్ డైరెక్టర్ నివేదికను మంత్రి గారికి సమర్పించిన మార్కెటింగ్ డైరెక్టర్

# రాజకీయ ఒత్తిడా డోంట్ కేర్

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 05:



తెలంగాణ ప్రభుత్వంలో పలువురు ఐఏఎస్ ల పనితీరుపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కొంతమంది అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గిన మరికొంత మంది ఆఫీసర్లు ప్రజల కోసం పని చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. పక్క రాష్ట్రం ఏపీలో ఐఏఎస్ ల పనితీరు , అడ్మినిస్ట్రేషన్ పై సానుకూల స్పందన ఉండగా తెలంగాణాలో ఇందుకు భిన్నమైన వాతావరణం ఉంది. అందుకు అనుగుణంగా ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు ఆఫీసర్లకు పవర్స్ ఇవ్వడం తో పాటు పొలిటికల్ ఇన్వాల్మెంట్ లేకుండా చూస్తున్నారు. కానీ తెలంగాణలో పలువురు సమర్థవంతమైన అధికారులను లూప్ లైన్ లో ఉంచిన ప్రజల కోసమే తప్పితే పొలిటికల్ ఇన్వాల్మెంట్ లకు భయపకుండా ముందుకు వెళ్తున్నారన్న పేరుంది.దాన కిశోర్ , లోకేష్ కుమార్ , అరవింద్ కుమార్ , సందీప్ కుమార్ సుల్తానియా , వికాస్ రాజ్ , మహేష్ దత్ ఎక్కా , రాహుల్ బొజ్జా , హరిత , జయేష్ రంజన్ , నవీన్ మిట్టల్, శ్రీదేవి లాంటి పలువురు సీనియర్ ఆఫీసర్లకు ప్రజల్లో తగిన గుర్తింపు ఉంది. ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తిన వెంటనే స్పందించే అధికారులుగా ప్రజల్లో పేరుంది. గతంలో ఐఏఎస్ లంటే దేవుళ్లతో సమానంగా చూసే ప్రజలకు గత బిఆర్ఎస్ హయం నుండి ఐఏఎస్ ల విలువ లేకుండా చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. పదేళ్ల కొద్దీ మందికే పగ్గాలు ఇచ్చి తమ చెప్పు చేతల్లో పెట్టుకొని ప్రజలకు సంబంధాలు దూరం చేసారు.ఇప్పుడు అదే తంతును కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుంది.కర్ణన్,సర్ఫా రాజ్ అహ్మద్ , శ్రీధర్ , మాణిక్ రాజ్ , యోగితా రాణా , శ్రీనివాస్ రాజు (రిటైర్డ్ ) లాంటి ఆఫీసర్ల తీరు పై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన సీఎస్ చోద్యం చూస్తున్నారన్న ప్రచారం సాగుతోంది.ఈ మధ్య కాలంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ బాధ్యతలు తీసుకున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టప్పాల్ చూసే పరిస్థితి లేదు. రొటీన్ ఫైళ్లను పట్టించుకోవడం లేదంటున్నారు కింది స్థాయి సిబ్బంది.

# అంతర్జాతీయ వేదికపై తెలంగాణ స్ఫూర్తిని చాటిన మంత్రి సీతక్క

- "ప్రతికూలతల నుండి మహిళా సాధికారత వైపు" అనే అంశంపై గ్లోబల్ వేదికను ఆకట్టుకున్న సీతక్క ప్రసంగం
- ప్రతిష్ఠాత్మక 'VVGF గ్లోబల్ సమ్మిట్' లో ప్రసంగించిన మంత్రి సీతక్క



నెదర్లాండ్స్ లో జరిగిన VVGF సదస్సులో పెరూ దేశపు మొట్టమొదటి మహిళ ప్రధాని బెట్రిజ్ మెరినో తో మంత్రి సీతక్క




నెదర్లాండ్స్ వెలుతురు నవంబర్ 05:

తెలంగాణ పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అంతర్జాతీయ వేదికపై తెలంగాణ స్ఫూర్తిని ప్రతిధ్వనింపజేశారు. నెదర్లాండ్స్‌లో జరిగిన మహిళా నాయకత్వ సదస్సు 'వైటల్ వాయిసెస్ గ్లోబల్ ఫెలోషిప్ (VVGF) గ్లోబల్ సమ్మిట్' లో ఆమె From Adversity to Empowerment - The Power of Women to Transform Nations" అనే అంశంపై ప్రధాన ప్రసంగం చేశారు. "ప్రతికూలతల నుండి సాధికారతవైపు – దేశాలను మారుస్తున్న మహిళల శక్తి" అనే సీతక్క ప్రసంగం అక్కడి శ్రోతలందరినీ ఆకట్టుకుంది. తన చిన్ననాటి ఆదివాసీ బాలిక జీవితం నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగిన ప్రేరణాత్మక ప్రయాణాన్ని, ఆ మార్గంలో సమాజానికి అందించిన సేవలను, ప్రజాస్వామ్య పోరాటాలను, కరోనా కాలంలో చేసిన సహాయ కార్యక్రమాలను సీతక్క వివరించారు. పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రపంచ వేదికపై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ "నేను తెలంగాణలోని చిన్న ఆదివాసీ గిరిజన గ్రామంలో పుట్టాను. పేదరికం, అసమానతలు నా బాల్యాన్ని మలిచాయి. 16 ఏళ్ల వయసులో న్యాయం కోసం అడవుల్లోకి వెళ్లి నక్సలైట్ ఉద్యమంలో చేరాను. కానీ అసలైన మార్పు తుపాకీతో కాదు, విద్య, అనుభూతి, సాధికారతతో సాధ్యమవుతుందని తెలుసుకున్నాను " అని తెలిపారు. తాను జనజీవన స్రవంతిలో కలిసిన తర్వాత తిరిగి విద్యను ప్రారంభించి, ఎం.ఏ., ఎల్.ఎల్.బి., ఎల్.ఎల్.ఎం., మరియు ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీహెచ్.డి పూర్తి చేసినట్లు చెప్పారు. "అడవుల నుండి ప్రజాస్వామ్య సభల వరకు నా ప్రయాణం సాక్ష్యం. ప్రజల కోసం ప్రజాస్వామ్యంలోనే నిజమైన విప్లవం ఉంటుంది," అన్నారు. సీతక్క తెలంగాణలో మహిళల సాధికారతపై ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. "ఇందిరా మహిళా శక్తి పాలసీ ద్వారా మహిళా సంఘాలను ఆర్థికంగా స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దుతున్నాం. మహిళలు క్యాంటీన్లు నడుపుతున్నారు, సోలార్ ప్లాంట్లు నిర్వహిస్తున్నారు, ఆర్టీసీకి బస్సులు అద్దె కు ఇస్తున్నారు, పెట్రోల్ బంకులు నడుపుతున్నారు. ఆర్టీసి బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఉచిత ప్రయాణికులు ఇప్పుడు ఆర్టీసి అద్దె బస్సులకు యాజమానులుగా ఎదిగారు" అని ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలు సాధించిన విజయాలను గ్లోబల్ వేదికపై ఆవిష్కరించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళల భాగస్వామ్యం 40 శాతం కాగా, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అది 20 శాతం లోపే ఉందని తెలిపారు. స్థూల జాతి ఉత్పత్తిలో మహిళలకు భాగస్వామ్యం పెంచేలా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చే సంకల్పంతో మా ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రతి సంవత్సరం కనీసం రూ.25 వేల కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలు మహిళా సంఘాలకు అందిస్తున్నాం," అని తెలిపారు. 'వడ్డీ లేని రుణాలు' పథకం కింద ఏటా రూ. వేయి కోట్ల కు పైగా మహిళా సంఘాలకు వడ్డీలు చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. 63 లక్షల మంది మహిళల సంఘటిత శక్తిగా "ఇందిరా మహిళా శక్తి" పనిచేస్తోందని, ప్రతి ఆడబిడ్డ ఆర్థికంగా స్వావలంబిగా మారడం తమ లక్ష్యమని చెప్పారు. మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలపై మాట్లాడుతూ, "ఆరోగ్యలక్ష్మి, బాలమృతం, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లక్షలాది తల్లులు, పిల్లలకు పోషకాహారం అందిస్తున్నాం. అడవుల్లోని దూరప్రాంత గ్రామాల్లో కూడా డిజిటల్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటు చేస్తున్నాం," అని వివరించారు. పర్యావరణ పరిరక్షణతోపాటు గిరిజనుల హక్కులను కాపాడడమే తెలంగాణ అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని సీతక్క పేర్కొన్నారు. సవాళ్లను అధిగమిస్తూ ములుగు అడవుల్లో కంటేయినర్లలో పాఠశాలు, వైద్య కేంద్రాలను నిర్వహిస్తున్న విషయాన్ని ప్రపంచ దేశాల ముందు ఆవిష్కరించారు. ప్రపంచవ్యాప్తంగా మహిళల సాధికారత లక్ష్యంగా మారిందని ఆమె పేర్కొన్నారు. "ఆఫ్రికాలో కోడింగ్ నేర్చుకుంటున్న అమ్మాయి, లాటిన్ అమెరికాలో వ్యాపారం ప్రారంభించిన తల్లి, భారతదేశంలోని గిరిజన స్త్రీ... మన అందరికి ఒకే గమ్యం. మహిళ అభివృద్ధి చెందితే, సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుంది. మహిళల సాధికారతే దేశ సాధికారత," అని ఆమె హితవు పలికారు. "నా ప్రయాణం అడవుల నుండి గ్లోబల్ వేదికల వరకూ సాగింది. సాధికారత ఎవరో ఇస్తే కాదు. మనమే సాధించేది, పంచేది. ప్రపంచానికి మహిళల శక్తి చూపించాల్సిన సమయం వచ్చింది" అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. మంత్రి సీతక్క ప్రసంగం సదస్సులో పాల్గొన్న అనేకమంది మహిళలకు ప్రేరణగా నిలిచింది. ఆమె ప్రసంగం ముగిసిన వెంటనే వేదిక మొత్తం చప్పట్లతో మారుమోగింది. చిత్తశుద్ధి, నిబద్ధత, పట్టుదలకి కృషిని జోడిస్తే – ఎక్కడో ఆదివాసీ గిరిజన ప్రాంతంలో పుట్టిన సీతక్కలాంటి సాధారణ మహిళలు కూడా ప్రపంచ వేదికలపై తమ ముద్ర వేయగలరని చెప్పడానికి ఆమె విజయగాథ ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. ఈ అంతర్జాతీయ సదస్సులో పెరూ దేశపు మొట్టమొదటి మహిళ ప్రధాని బెట్రిజ్ మెరినో, వివిధ దేశాలకు చెందిన మహిళా ఎంపీలు, మహిళా ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. ఆయా దేశాల్లో నెలకొన్న పరిస్థితులు, మహిళలు ఎదుర్కొంటున్న సవాళు ,, సాధించాల్సిన లక్ష్యాలపై తమ అనుభవాలను వివరించారు.



నెదర్లాండ్స్ లో జరిగిన VVGF సదస్సులో మొరాకో ఎంపీ తో మంత్రి సీతక్క

## గత పాలకుల నిర్లక్ష్యం వల్లే రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులకు శాపం

### - ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 05:



అదిలాబాద్ పట్టణంలో అనేక సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి, రైల్వే అండర్ బ్రిడ్జి గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటాలతో పనులు పూర్తి చేయాలని పరిపాలన అనుమతులు వచ్చినప్పటికీ కేంద్రం సిద్ధంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం తన వాటా చెల్లించక పోవడం వల్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులకు ఆటంకం ఏర్పడిందన్నారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. 94 కోట్ల ప్రాజెక్టుని కేంద్ర ప్రభుత్వమే రైల్వే డిపార్ట్మెంట్ కి చెల్లించేందుకు ఈ పనులు రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో పూర్తిచేయాలని ఇప్పటికే ప్రాథమికంగా ఎం ఓ యు ఒప్పందం కుదుర్చుకున్న విషయాన్ని గుర్తు చేశారు. రైల్వే డిపార్ట్మెంట్ నుంచి సాంబశివరావు, ఆర్ అండ్ బి సి .రాజేశ్వర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ తో కలిసి కొన్ని విషయాలతో చర్చలు జరిపామన్నారు. ఆదిలాబాద్ లో అతిపెద్ద సమస్య ఆర్ఓబి పనులు ప్రారంభించడం. మిగతా మిగతా భూసేకరణ కావాల్సిన నిధులు కూడా రైల్వే డిపార్ట్మెంట్ కి సంబంధించిన నిధులు కేంద్ర ప్రభుత్వమే భరించెదను సిద్ధంగా ఉందన్నారు. అదిలాబాద్ ప్రజలకు ఇబ్బందిగా ఉన్న సమస్యలను పరిష్కరించి కృషి చేయాలని అధికారులు ఆదేశించడం జరిగింది అన్నారు. మే నెలలో పూర్తి చేయాలో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుందమన్నారు..



# సంపాదకీయం..

# అభినందనలు కాదు...ప్రోత్సాహం అందించండి !




మనదేశంలో క్రీడల్లో గెలిచాకనే అభినందనలు, ప్రశంసలు వెల్లువెత్తుతాయి. కానీ ఆడుకోవడానికి పాఠశాల స్థాయిలో లేదా కాలేజీ స్థాయిలో ప్రోత్సాహం మాత్రం అంతంత మాత్రమే. ఏ ప్రభుత్వం వచ్చినా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం అంటుందే తప్ప..ఆచరించి చూపడం లేదు. ఈ విధానం మారలి. క్రీడలకు ప్రత్యేక పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలి. ఆర్థికంగా వారికి అండగా నిలవాలి. క్రీడ ఏదైనా నేర్చుకునేం దుకు అవసరమైన వసతులు కల్పించాలి. అప్పుడే భారత్ ప్రపంచస్థాయిలో సగర్వంగా నిలబడగలుగు తుంది. క్రీడాకరులు అందుకు సిద్దంగా ఉన్నారు. ఇటీవలి మహిళా క్రికెట్ కప్ విజేతల ప్రయాణమే ఇందుకు ఉదాహరణ. ఇందులో ఆడిన వారంతా దేశం కోసం చెమటోడ్చారు. తాము పడ్డ కష్టాన్ని మరచిపోయి, దేశ కీర్తిపతాకను రెపరెపలాడించారు. ఈ క్రమంలో ఐదు దశాబ్దాల కలను భారత మహిళలు సాకారం చేశారు. ఆకాశమే హద్దుగా అద్భుత ప్రదర్శనతో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని అమ్మాయిల జట్టు ప్రపంచకప్ ఛాంపియన్‌గా నిలిచింది. అడ్డంకులన్నీ అధిగమించి, బలమైన దక్షిణాఫ్రికా జట్టును 52 పరుగులతో ఓడించడం ద్వారా భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించింది. దీంతో దేశం గర్వించింది. అయితే దీని వెనక ఒక్కో అమ్మాయి వ్యథాభరిత జీవితం ఉంది. క్రికెట్‌లో తాము రాణించడానికి వ్యక్తిగతం గా ఎంతో శ్రమించారు. ఎన్నో ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. 1973లో మనదేశంలో మహిళా క్రికెట్ సంఘం ఏర్పడిన తర్వాత అంతర్జాతీయ పోటీల్లో భారత మహిళల ప్రస్థానం మొదలైంది. తొలితరం క్రికెటర్లు సొంత బ్యాటు, కిట్టు లేకపోయినా, జనరల్ బోగీల్లో ప్రయాణిస్తూ సొంత డబ్బులపైనో, చందాల పైనో ఆధారపడి దేశం తరపున ఆడారు. ఆ తరువాత స్పాన్సర్లు ముందుకు రావడం, 2005లో బిసిసిఐ పరిధిలోకి రావడం జరిగాయి. 2022లో పురుషుల, మహిళల జట్ల మధ్య వేతన సమానత్వాన్ని, మహిళల ప్రీమియర్ లీగ్‌ను ప్రవేశపెట్టడం,అంతర్జాతీయ క్రికెటర్లతో ఆడే అవకాశం లభించడం, ప్రతిభావంతులైన క్రికెటర్లు వెలుగులోకి రావడం వంటి పరిణామాలతో మహిళల క్రికెట్‌ను ముందుకు తీసుకెళ్లాయి. ఈ క్రమంలో వారు ఎదుర్కొన్న కష్టనష్టాలు అన్నీ దేశం కోసమే అని చెప్పక తప్పదు. తమ వ్యక్తిగత ప్రతిష్ట కోసమో లేదా డబ్బు సంపాదన కోసమో వారు ఆడలేదు. వారు భారత పతకాను ఎగరేయడం వెనక ఉన్న కష్టాలను తెలుసుకుని ప్రోత్సాహనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాలి. అవసరమైతే కేంద్రమే క్రీడలకు సంబంధించి ప్రోత్సాహక కమిటీని ఏర్పాటు చేసి ఇలాంటి కష్టాలను అధిగమించేలా చేయాలి. ఇకపోతే వరుసగా రెండుసార్లు అండర్- 19 అమ్మాయిల జట్టు ప్రపంచకప్ నెగ్గడం, తాజాగా సీనియర్ జట్టు విజయం సాధించడం మహిళా క్రికెట్‌లో ఉజ్వల భవితకు పునాది. ప్రపంచకప్‌లో వరుసగా మూడు పరాజయాలతో డీలాపడిన జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో అమోల్ మజుందార్ కోచ్‌గా, మెంటార్‌గా అందించిన ప్రోత్సాహం ఆటగాళ్లలో మానసిక దృఢత్వాన్ని తీసుకొచ్చింది. వన్డే ప్రపంచకప్ టైటిల్ కొట్టడం లో ఆటగాళ్ల పాత్ర ఎంత కీలకమో.. తెర వెనుక కోచ్ పాత్ర అంతకుమించి ఉంటుంది. క్రీడాకారిణుల ఫిట్‌నెస్, జట్టు ఎంపిక, కెప్టెన్, ఆటగాళ్లకు దిశా నిర్దేశం, డ్రింక్స్‌బ్రేక్ సమయంలో కెప్టెన్‌కు ఎత్తుగడలను చేరవేయడం.. ఇలా ప్రతి విభాగంలో కోచ్ పాత్ర మరువలేనిది. ఇందుకు నిదర్శనమే వన్డే ప్రపంచకప్‌ను సాధించిన వెంటనే టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ పరిగెత్తుకొని వెళ్లి ఒక వ్యక్తి కాళ్లకు నమస్క రించి, ఆలింగనం చేసుకొని కన్నీళ్లు పెట్టుకోవడం. అతడు మరోవరో కాదు.. టీమిండియా హెడ్ కోచ్ అమోల్ మజుందార్. క్రికెటర్‌గా 21ఏళ్ల ప్రొఫెషనల్ కెరీర్‌లో ఏనాడూ జాతీయ జట్టుకు ఎంపకవ్వని ఆయన, ఇప్పుడు కోచ్‌గా మహిళా జట్టుకు దిశానిర్దేశం చేస్తున్న తీరు అభినందనీయం. ఈ విజయంలో అతనిదీ ప్రత్యేక పాత్ర అని చెప్పక తప్పదు. మజుందార్ దేశవాళీ క్రికెట్ ఆడే క్రమంలో భారత క్రికెట్ జట్టులో మరో సచిన్ అవుతాడని భావించారు. దేశవాళీ క్రికెట్లో ముంబయి తరఫున పరుగుల వరద పారించాడు. 'ది వాల్'గా పేరు తెచ్చుకున్నాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 171 మ్యాచుల్లో 11,167పరుగులు చేశాడు. ఇందులో 30సెంచరీల, 60అర్ధసెంచరీలు ఉన్నాయి. ఇక 113 లిస్ట్-ఎ క్రికెట్ మ్యాచుల్లో 3,286 పరుగులు కొట్టాడు. 3సెంచరీలు, 26అర్ధసెంచరీలు చేశాడు. కానీ ఆయనకు ఒక్కసారి కూడా టీమిండియా తరపున ఆడే అవకాశం దక్కలేదు. అయినా నిరుత్సాహానికి గురికాలేదు. భారత మహిళలజట్టుకు కోచ్‌గా బాధ్యతలు స్వీకరించాక తన పూర్వ వైభవాన్ని రంగరించి క్రీడాకారిణులను మెరికల్లా తీర్చిదిద్దాడు. దీంతో భారత మహిళల జట్టు వన్డే వరల్డ్ కప్ గెలవడంలో కోచ్‌గా కీలక పాత్ర పోషించాడు. భారత జట్టు కప్ గెలవడం వెనుక ఆయన కృషి, పట్టుదల ఎంత ఉందో అర్థం అవుతుంది. భారత జట్టుకు ఆడలేక పోయినప్పటికీ.. కోచ్‌గా తన కలను సాకారం చేసుకుని సంతృప్తిని పొందాడు. డిఫెండింగ్ ఛాంపియన్, అప్పటికే ఓసారి ఓడించిన ఆస్ట్రేలియా సెమీ ఫైనల్స్‌లో 338 రన్స్ చేయడంతో భారత్ ఓడిపోతుందని క్రీడా పండితులు అంచనా వేశారు. ప్రత్యర్థులంతా చుట్టుముడుతున్నా సహచరులు ఒక్కొక్కరు అవుటవుతున్నా అవరోధాల కు ఎదురొడ్డి ఆస్ట్రేలియాపై అజేయంగా 127 పరుగులుచేసి భారత్‌ను విజేతగా నిలపడంలో కీలక పాత్ర జెమీమా రోడ్రిగ్స్‌దే. 'ఐ వుడ్ లైక్ టు థాంక్ జీసస్' అన్న ఆమె మాటలను బట్టి ఆమె దైవబలంతో ముందుకు సాగారని గుర్తించాలి. కడపజిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన 21 ఏళ్ల నల్లపురెడ్డి శ్రీచరణి లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌గా 9 మ్యాచ్‌లు ఆడి, 14 వికెట్లు తీయడం ద్వారా ప్రపంచకప్‌లో నాలుగో స్థానంలో నిలవడం ద్వారా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. టాప్ ఆర్డర్ బ్యాటర్లుసైతం ఆమె బౌలింగ్‌ను ఎదుర్కోవ డానికి ఆపసోపాలు పడటం ఆమె నైపుణ్యానికి నిదర్శనం. 22 వికెట్లతో మన దేశానికే చెందిన దీప్తిశర్మ మొదటిస్థానాన్ని దక్కించుకుని, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌ను సొంతం చేసుకుంది. అత్యధిక పరుగులు చేసిన క్రీడాకారిణిగా వైస్ కెప్టెన్ స్మృతి మందాన నిలిచింది. గ్రూప్ దశలో బ్యాటింగ్‌లో స్మృతీ మంధాన, ప్రతీకా రావల్, అమన్‌జోత్, రిచా ఘోష్, బౌలింగ్‌లో దీప్తి శర్మ, క్రాంతిగౌడ్, రేణుకాసింగ్ సత్తా చాటారు. ఫైనల్స్ లో షఫాలీ వర్మ సూపర్ ఇన్నింగ్స్, దీప్తి శర్మ ఆల్‌రౌండ్ షో, హర్మన్ ప్రీత్‌కౌర్ కెప్టెన్సీ ఇలా అందరి సమిష్టి కృషే జగజ్జేతగా నిలిపింది. జట్టులోని చాలామంది దిగువ మధ్యతరగతివారే. శ్రీచరణి తండ్రి రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో చిన్న ఉద్యోగి. గ్రామీణ నేపథ్యం నుంచి కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్ ఎదిగారు. మూడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయి, ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న రేణుక, పోలీస్ కానిస్టేబుల్ కుమార్తె క్రాంతిగౌడ్, తన తండ్రి చెక్కిన బ్యాట్‌తో కెరీర్ మొదలు పెట్టిన అమన్‌జోత్ లాంటి వారంతా అనేక కష్టాలను ఎదురొడ్డి నిలిచిన వారే. ఇన్ని కష్టాల మధ్య కుటుంబ సభ్యులు, కోచ్‌లు లేదా ఇంకెవరైనా ప్రోత్సాహంతో రాణిస్తున్నారే తప్ప ప్రభుత్వ తోడ్పాటు, ప్రోత్సాహం కరువవుతున్నాయి. క్రీడలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు, క్రీడాకారులు రాణించడానికి కావలసిన ప్రోత్సాహం ప్రభుత్వాల నుంచి రావాలి. వారిని రంగం మీద నిలిపి గెలుపుగుర్రాలుగా మలచాలి.

## మార్పుకోసం..నవశకం కోసం ఈ ప్రస్థానం

**- న్యూయార్క్‌లోని కొత్తతరానికి థాంక్యూ**

**- నెహ్రూ ప్రసంగం 'ట్రిస్ట్ విత్ డెస్టినీ'ని ప్రస్తావన**

**- న్యూయార్క్ మేయర్ జొహ్రాన్ మమ్‌దాని**



**న్యూయార్క్,నవంబర్5( వెలుతురు):** అమెరికా స్థానిక ఎన్నికల్లో న్యూయార్క్ మేయర్ పదవిని డెమోక్రటిక్ పార్టీకి చెందిన జొహ్రాన్ మమ్‌దానీ సొంతం చేసుకున్నారు. ఆ స్థానాన్ని దక్కించుకున్న తొలి ఇండియన్-అమెరికన్ ముస్లింగా చరిత్ర సృష్టించారు. విజయానంతరం ఆయన మాట్లాడుతూ.. భారత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రస్తావన తీసుకువచ్చారు. మార్పు కోసం, నవ శకం కోసం ఈ రాత్రి తీర్పు వెల్లడైంది. జనవరి ఒకటిన నేను మేయర్‌గా ప్రమాణస్వీకారం చేస్తాను అని జొహ్రాన్ వెల్లడించారు. ఈ సందర్భంగా నెహ్రూ ప్రసంగం 'ట్రిస్ట్ విత్ డెస్టినీ'ని ప్రస్తావించారు. నవశకం వైపు అడుగువేసినప్పుడు, ఒక శకం ముగిసినప్పుడు, సుదీర్ఘ అణచివేతకు గురైన జాతి నుంచి గళం వినిపించినప్పుడు.. చరిత్రలో ఇలాంటి క్షణాలు అరుదుగా వస్తాయి' అని తన విజయానికి ఆపాదించి మాట్లాడారు. ఈ విజయాన్ని కట్టబెట్టిన తన మద్దతుదారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. న్యూయార్క్‌లోని కొత్తతరానికి థాంక్యూ. మేం మీకోసం పోరాడుతాం.. ఎందుకంటే మేం మీలాంటివాళ్లమే. మన చేతుల్లోనే భవిష్యత్ ఉంది. రాజవంశాన్ని కూల్చివేశాం. ట్రంప్.. ఇదంతా మీరు చూస్తున్నారని నాకు తెలుసు. మీకు చెప్పడానికి నా వద్ద నాలుగు మాటలు ఉన్నాయి. సౌండ్ పెంచండి. మీరు మాలో ఎవరినైనా చేరుకోవాలంటే మా అందరినీ దాటాలని మమ్‌దానీ నేరుగా ట్రంప్‌ను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన అలా మాట్లాడుతుంటే.. ఇది ప్రారంభమ వుతుంది అని ట్రూత్ సోషల్‌లో అధ్యక్షుడు రాసుకొచ్చారు. అలాగే రిచర్డ్ అనే ట్యాక్సీ డ్రైవర్‌తో కలిసి సిటీ హాల్‌లో వెలుపల 15 రోజులు నిరాహార దీక్ష చేసిన స్టోరీని వెల్లడించారు. ఇది మీ నగరం, ప్రజాస్వామ్యం మీది.. అని వ్యాఖ్యానించారు. అలాగే తన తల్లిదండ్రులకు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. నన్ను తీర్చిదిద్దింది మీరే. నేను మీ కుమారుడిని అయినందుకు గర్వంగా ఉందని అన్నారు. సోషలిస్ట్ భావజాలం ఉన్న మమ్‌దానీ న్యూయార్క్ మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై విజయం సాధించడం విశేషం. ఉగాండా జాతీయుడైన మహమూద్ మమ్‌దానీ- భారతీయ సినీ డైరెక్టర్ మీరానాయర్‌కు జన్మించిన సంతానమే జొహ్రాన్. ఈ ఎన్నికను ట్రంప్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఆయనే స్వయంగా ప్రచారంలో పాల్గొన్నా కూడా ఫలితం లేకపోయింది. ఇక, అతిపిన్న వయస్సు (34 ఏళ్లు)లో న్యూయార్క్ మేయర్‌గా ఎన్నికైన వ్యక్తిగా మమ్‌దానీ రికార్డ్ సృష్టించారు. విజయం తర్వాత మేయర్ ఆఫీస్ దృశ్యాలను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

## గజాలా హష్మి హైదరాబాద్ వాసి

**న్యూయార్క్,నవంబర్5( వెలుతురు):**



వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా డెమోక్రాట్ గజాలా హష్మీ విజయం సాధించారు. అమెరికా రాష్ట్రాల్లో ఈ పదవికి ఎన్నికైన తొలి ముస్లిం మహిళగా ఆమె సరికొత్త రికార్డు సృష్టించారు. హైదరాబాద్‌కు చెందిన గజాలా నాలుగేళ్ల ప్రాయంలో తన తల్లి, సోదరుడితో కలిసి అమెరికాలోని జార్జియాకు వెళ్లారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో పీహెచ్‌డీ పూర్తి చేసిన ఆమె తండ్రి ప్రసిద్ధ విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. చదువుల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తూ అనేక స్కాలర్‌షిప్పులు, ప్రోత్సాహకాలు అందుకున్న గజాలా.. జార్జియా సదరన్ విశ్వవిద్యాలయంలో బీఏ ఆనర్స్ చదివారు. అట్లాంటాలోని ఎమరి వర్సిటీ నుంచి సాహిత్యంలో పీహెచ్‌డీ చేశారు. అజహర్‌తో వివాహం అనంతరం గజాలా 1991లో రిచ్‌మండ్ ప్రాంతానికి మారారు. 30 ఏళ్ల పాటు ఆమె అక్కడే రేనాల్డ్స్ కమ్యూనిటీ కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. 2019లో ఆమె తొలిసారిగా అమెరికా ఎన్నికల్లో గెలుపొందారు. 2024లో ఆమె సెనేట్ విద్య, వైద్య కమిటీ ఛైర్‌పర్సన్‌గా డెమోక్రటిక్ పార్టీ తరపున ఎన్నికయ్యారు.

## "జయహో విమెన్ ఛాంపియన్స్" ఈ దేశం మగోళ్లదే కాదు!



**మన్నారం నాగరాజు**
**సామాజిక రాజకీయ విశ్లేషకులు.**

*భారతదేశంలో "శ్రీ" అనేది కేవలం మహిళను సూచించే పదం కాదు,అది సంస్కృతి, సంప్రదాయం, సత్ప్రవర్తన, మాతృత్వం, దయ, శాంతి, శ్రద్ధ వంటి విలువల సమాహారం. భారతీయ మహిళ అంటే కుటుంబానికి ఆధారం, సమాజానికి స్ఫూర్తి, దేశానికి గౌరవం. ప్రాచీన కాలం నుంచే భారతీయ స్త్రీ తన విలువలను ఆచరణలో చూపించింది. సీతాదేవి యొక్క పట్టుదల, సావిత్రి యొక్క భక్తి, గార్గీ, మైత్రేయి వంటి ఋషికుల జ్ఞానం, ఝాన్సీ లక్ష్మీబాయి యొక్క ధైర్యం ఇవన్నీ భారతీయ స్త్రీలో ఉన్న శక్తి, గౌరవం, నిబద్ధతకు ప్రతీకలు. ఆమె గృహిణిగా కుటుంబాన్ని సమతుల్యం చేస్తుంది, తల్లిగా ప్రేమను పంచుతుంది, విద్యావంతురాలిగా సమాజ అభివృద్ధికి తోడ్పడుతుంది. భారతీయ స్త్రీ విలువలు భక్తి, కర్తవ్యబోధ, అహింస, సహనశీలత, పరమాత్మ విశ్వాసం వంటి అంశాలపై నిలబడినవి. ఆమె జీవితం లోకం పట్ల సేవా దృక్పథం కలిగినది. తల్లి రూపంలో ఆమె దేవతగా భావించబడుతుంది, "మాతృ దేవోభవ" అనే వాక్యం భారతీయ సంస్కృతికి మౌలిక సూత్రం.ఇప్పటి ఆధునిక భారతదేశంలో కూడా మహిళ తన విలువలను కాపాడుతూ, విద్య, శాస్త్రం, క్రీడాలు, రాజకీయాలు, వ్యాపార రంగాల్లో విజయాలు సాధిస్తోంది. ఆధునికతను ఆమోదిస్తూ, తన మూల్యాలను మరువకుండా ముందుకు సాగడం భారతదేశ శ్రీ యొక్క అసలైన మహత్తు. సారాంశంగా, భారతదేశ మహిళ విలువలు - నైతికత, ప్రేమ, సహనం, ధైర్యం, సేవభావం - ఇవన్నీ దేశ సంస్కృతికి మూలాధారాలు. ఆమె వల్లే భారతదేశం "మాతృభూమి"గా పిలువబడుతోంది.*

### ఇక అసలు విషయానికి వద్దాం:

ఈ దేశం మగోల్లదే కాదు. క్రికెట్ అనే ఆట మగోల్లకే రాసివ్వబడిన క్రీడ కాదు. మేమూ ఈ దేశపు బిడ్డలమే, మేమూ ఆటల్లో సమానమేనని ప్రపంచానికి చాటి చెప్పిన భారత మహిళా క్రికెట్ జట్టు విజయ గాథ ఈ దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో చెక్కబడింది. వేల కోట్ల సౌకర్యాలు, కార్పొరేట్ ప్రోత్సాహం, మీడియా దృష్టి, భవిష్యత్ ఆశలు - ఇవేమీ వీరికి అందుబాటులో లేని సమయంలోనూ వీరు ఈ దేశపు మగాధిపత్యపు చెంపలపై చెల్లున చరుస్తూ ప్రపంచ ఛాంపియన్లుగా నిలిచారు. ఇది కేవలం ఒక క్రీడా విజయమేగాదు, సామాజిక సమానత్వానికి దారితీసిన ఒక విప్లవ క్షణం. సుదీర్ఘ భారత క్రికెట్ చరిత్రలో ఇంత గంభీరమైన అధ్యాయం, ఇంత స్ఫూర్తిదాయక ఘట్టం అరుదుగా కనిపించింది.తమ సత్తా ఏమిటో చేతల్లో చూపించి, అబ్బాయిలకు ఏమాత్రం తీసిపోమని నిరూపిస్తూ, ప్రపంచ వేదికపై భారత అమ్మాయిలు తమ మేటితనాన్ని నిరూపించారు. సొంత గడ్డపై జరిగిన ప్రతిష్ఠాత్మక వన్డే ప్రపంచకప్ పోరులో గెలుపు బావుటా ఎగురవేయడం వారి కల కాదు, అది దేశం మొత్తం కల. వందలాది కలలకని ఈ అమ్మాయిలు అపార శ్రమతో, అపార విశ్వాసంతో నిజం చేశారు. ఏడాది క్రితం ఇదే వేదికపై పురుష జట్టు పొట్టి ప్రపంచకప్ గెలిచినప్పుడు వారి స్ఫూర్తిగా తీసుకుని, మహిళామణులు ముంబయిలో మరో చరిత్ర రాశారు. రెండు సార్లు చేజారిన వన్డే ప్రపంచకప్ ఈసారి ముచ్చటగా మూడో ప్రయత్నంలో ఒడిసిపట్టిన కలల కప్ అయ్యింది.వేలాది అభిమానుల కేకల మధ్య, మూడు రంగుల జెండా గర్వంగా రెపరెపలాడిన ఆ క్షణం దేశం అంతా ఒక్కటైంది. సెమీఫైనల్లో ఏడుసార్లు ప్రపంచ ఛాంపియన్ ఆస్ట్రేలియాను మట్టికరిపించిన భారత జట్టు ఆ జోష్‌లోనే ఫైనల్లో దక్షిణాఫ్రికాపై అద్భుత పోరాటం సాగించింది. శ్రీలంకతో మొదలైన భారత జట్టు ప్రయాణం ఎక్కడా సాఫీగా సాగలేదు. ప్రతి మ్యాచ్ ఒక సవాల్. లంకపై విజయంతో మొదలుపెట్టిన టీమ్ ఇండియా ఆ ఉత్సాహంతోనే పాకిస్తాన్‌పై కూడా అద్భుత గెలుపు సాధించింది. కానీ ఆ తరువాత వరుసగా దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్లతో మూడు ఓటములు ఎదురయ్యాయి. సెమీఫైనల్ చేరాలంటే గెలవకపోతే దారి లేకుండా పోయింది. ఆ సంక్షోభ సమయాన భారత అమ్మాయిలు తమ అసలు సత్తాను చూపారు. న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌పై అద్భుత విజయాలతో నాకౌట్ దశలోకి అడుగుపెట్టారు. సెమీఫైనల్లో రికార్డులు తిరగరాసిన హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టు ఆస్ట్రేలియాను కంగారెత్తించింది. ఇది ఒక సాధారణ విజయం కాదు, భయాన్ని ధైర్యంగా మార్చిన ఘట్టం. మహిళల ఆట అని తక్కువగా చూసినవారికి ఇది సమాధానం. ఫైనల్లోనూ అదే ధైర్యం, అదే ఉత్సాహం కనిపించింది. టాస్ చేజారినా, తొలి వికెట్‌కు శతక భాగస్వామ్యంతో ఆరంభం. 27 ఓవర్లకే 162 పరుగులు. ఆ ఊపు చూస్తే, మ్యాచ్ అంతా భారత్ చేతుల్లోనే ఉందనిపించింది. చివరికి 299 పరుగుల గౌరవప్రద స్కోరు నిలబెట్టింది. దక్షిణాఫ్రికా ఛేదనలో లారా వోల్వార్డ్ సెంచరీ పోరాటం చేసినా, భారత బౌలర్ల సునామీ ముందు నిలబడలేకపోయారు. దీప్తి శర్మ బౌలింగ్ మంత్రం ఆ క్షణంలో భారత్ వైపు గాలిని తిప్పింది. 40వ ఓవర్లో వరుసగా రెండు వికెట్లు తీసి మ్యాచును మన వైపు తిప్పింది. ఆ తరువాత 42వ ఓవర్లో మరో రెండు కీలక వికెట్లు తీసి సఫారీ జట్టును కుదిపేసింది. చివరి బంతిలో హర్మన్ ప్రీత్ అందుకున్న క్యాచ్‌తో భారత అభిమానుల కల నెరవేరింది. స్టేడియం అంతా "జయహో విమెన్ ఛాంపియన్స్" అంటూ మార్మోగింది.ఇది కేవలం ఒక మ్యాచ్ విజయం కాదు. ఇది దశాబ్దాలుగా కొనసాగుతున్న ఆడపిల్లల కలల గెలుపు. 1978 నుండి భారత మహిళా జట్టు ఈ కప్ కోసం ప్రయత్నిస్తూనే ఉంది. ప్రతి తరం, ప్రతి జట్టు త్యాగం, శ్రమ, కన్నీరు ఇవన్నీ ఈ కప్పులో కరిగిపోయాయి. 2005లో మిథాలీ రాజ్ నేతృత్వంలోని జట్టు ఫైనల్ చేరినా ట్రోఫీ దక్కలేదు. 2017లో కూడా అదే పరిస్థితి. కానీ ఈసారి పరిస్థితి మారింది. ఈ అమ్మాయిలు తమ కలను తాము నెరవేర్చుకున్నారు.ప్రతి ఆటగాడి వెనుక ఒక కథ ఉంది. ఒకరికి గాయం, మరొకరికి కుటుంబం నుంచి వ్యతిరేకత, ఇంకొకరికి అవకాశాల లోపం. కానీ వీరందరి వెనుక ఉన్నది ఒక్క మాట "భారత జెండా ఎగరాలి". అదే విశ్వాసం వారిని ప్రపంచ శిఖరానికి తీసుకెళ్లింది. మగవారి క్రికెట్ మాత్రమే గుర్తింపు పొందిన దేశంలో, మహిళలు తమ చెమటతో చరిత్ర రాశారు. ఇవాళ దేశమంతా వీరినే గర్వంగా చూసింది.ఈ విజయం క్రికెట్‌ను మతంలా భావించే దేశంలో, మహిళా శక్తికి లభించిన న్యాయం. ఇది కేవలం క్రీడా ఘనత కాదు సామాజిక సమానత్వానికి సంకేతం. "మహిళలకు సౌకర్యాలు ఇవ్వకపోయినా వారు సాధించలేరని ఎవరన్నారు?" అని ఈ జట్టు ప్రపంచానికి ప్రశ్న వేసింది. రెడ్ కార్పెట్ అవసరం లేదు, మేమే దానిపై నడిచే అర్హత సంపాదించామని ఈ అమ్మాయిలు నిరూపించారు.

హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా స్ఫూర్తిదాయకమైన నాయకత్వాన్ని ప్రదర్శించింది. స్మృతి మందన తన సొగసైన ఇన్నింగ్స్‌తో మ్యాచ్‌లకు దిశా నిర్దేశం చేసింది. దీప్తి శర్మ బౌలింగ్‌లో చాకచక్యం చూపి కీలక సమయంలో జట్టును రక్షించింది. షెఫాలీ వర్మ తన యవ్వన ఉత్సాహంతో ప్రతి మ్యాచ్‌లో ఉత్సాహం నింపింది. స్నేహ రాణా, రేణుకా సింగ్, అమన్ జ్యోతి లాంటి ఆటగాళ్లు నిస్వార్థంగా జట్టుకి బలంగా నిలబడ్డారు. వీరి సమిష్టి కృషి వల్లే భారత్ ప్రపంచ చాంపియన్‌గా నిలిచింది.ఈ విజయం భారత సమాజానికి ఒక పెద్ద పాఠం. మహిళలకు అవకాశాలు ఇచ్చినప్పుడు వారు సాధించలేనిది ఏమీ లేదని ఇది మరోసారి నిరూపించింది. ఆటగాళ్లకు సరైన సదుపాయాలు, ప్రోత్సాహం ఉంటే వారు ప్రపంచాన్ని జయించగలరని ఈ విజయమే సాక్ష్యం. మహిళా క్రీడల పట్ల ప్రభుత్వం, మీడియా, స్పాన్సర్ల దృష్టి ఇప్పుడు మరింత మారబోతోంది. ఇది భారత మహిళా క్రీడలకు కొత్త యుగం.మహిళల విజయాన్ని చూసి గర్వపడే ప్రతి భారతీయుడు ఈ రోజు కృతజ్ఞతతో వీరిని సలాం చేస్తున్నాడు. ఈ విజయాన్ని చూసి వేలాది చిన్నపిల్లలు తమ చేతుల్లో బ్యాట్ పట్టి, బంతిని విసరాలని కలలు కనబోతున్నారు. ఇది కేవలం మహిళా జట్టు గెలుపు కాదు ప్రతి ఆడపిల్ల గెలుపు. ప్రతి తల్లి, ప్రతి చెల్లెలు, ప్రతి అక్క ,ప్రతి విద్యార్థిని గెలుపు.క్రీడ అంటే మగవారి ఆట మాత్రమే అన్న అభిప్రాయాన్ని సవాలు చేస్తూ, ఈ అమ్మాయిలు కొత్త చరిత్ర సృష్టించారు. మగాధిపత్యం మీద మానవాధికారపు చెంపదెబ్బ ఇది. ఇది స్ఫూర్తి, ఇది సాహసం, ఇది సత్యం. సమాజం వీరిని చూసి సిగ్గుపడాలి, ప్రోత్సాహం నేర్చుకోవాలి.దీప్తి శర్మ చివరి వికెట్ తీసిన ఆ క్షణం ఈ దేశం గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది. ఆ బంతి వికెట్లను తాకగానే స్టేడియం అంతా కేకలతో మార్మోగింది. "ఇండియా.. ఇండియా.." అంటూ దేశం ఊగిపోయింది. కన్నీరు పెట్టుకున్న ప్రతి ఆటగాడు ఆ కన్నీళ్లలో ఆనందం, గర్వం, త్యాగం కలిపి ఉంది. ఈ కప్‌లో వారి చెమట, వారి కష్టాలు, వారి తల్లిదండ్రుల ఆశలన్నీ కలిసిపోయాయి.క్రికెట్ ప్రపంచంలో పురుష జట్టు పేర్లు వినిపిస్తేనే మునుపు గర్వం కలిగేది. కానీ ఇప్పుడు మహిళా జట్టు పేర్లు చెబితే గుండె ఉప్పొంగుతుంది. భారత క్రికెట్ చరిత్రలో ఇది ఒక కొత్త పుట. ఇప్పుడు మహిళా క్రికెట్‌కి రెడ్ కార్పెట్ మాత్రమే కాదు, గౌరవం కూడా దక్కింది.ఈ దేశం మగోల్లదే కాదు. ఈ దేశం స్త్రీలదీ. ఈ విజయంతో భారత అమ్మాయిలు దేశానికి చెప్పారు మేమూ ఈ నేల బిడ్డలమే. మాకు అవకాశం ఇచ్చి చూడండి, మేము ప్రపంచాన్ని గెలుస్తాం. క్రికెట్ మగవారికే కాదు, భారత మహిళామణులకీ సమానంగా రాసివ్వబడిన ఆట అని ఇప్పుడు ప్రపంచం ఒప్పుకుంది. ముంబయి రాత్రి ఆకాశంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడుతుండగా, దేశం అంతా ఒకే నినాదం పలికింది - జయహో విమెన్ ఛాంపియన్స్!ఈ జట్టు మన గర్వం. ఈ అమ్మాయిలు మన సమానత్వపు ప్రతీకలు. ఈ విజయమే భారత స్త్రీ శక్తి యొక్క పరాకాష్ట. ఈ కప్పుతో మహిళా క్రికెట్ మాత్రమే కాదు, భారత ఆత్మ గెలిచింది అనేది నగ్నసత్యం.

***జయహో విమెన్ ఛాంపియన్స్ - పురుష ఆధిపత్య దేశం కాదు ఇది, సమానత్వపు భారత్ అనేది నగ్నసత్యం.***

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి బీసీల సత్తా చాటాలి.

**- బీసీ నేత లింగంగౌడ్ వెల్లడి**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 05:**
పార్టీలకతీతంగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించి బీసీల సత్తా చాటుదామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ ఓయు లోని ఆర్ట్స్ కళాశాల వద్ద మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలందరు ఐక్యంగా ఉండి నవీన్ యాదవ్ గెలుపు కోసం పని చేయాలని కోరారు. బీసీ లందరూ ఇప్పుడు ఐక్యంగా ఉండి నవీన్ యాదవ్ గారిని గెలిపించుకోకపోతే వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ కూడా బీసీలకు టికెట్లు ఇవ్వరని అన్నారు. గత పది సంవత్సరాల నుంచి పార్టీలకు అతీతంగా నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో పెద్ద ఎత్తున స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతోమంది పేద విద్యార్థులను చదివిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నక్క శ్రీశైలం యాదవ్ బూర శ్రీనివాస్ గౌడ్ లింగం యాదవ్ ఉన్నారు

## అంబర్ పేటలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు..

**- ఆలయాలకు పోటెత్తిన భక్తులు**
**- తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిం చిన టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్**



**వెలుతురు, అంబర్ పేట నవంబర్ 05 :**
కార్తీక పౌర్ణమి మహోత్సవాన్ని అంబర్ పేట నియోజకవర్గంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం తెల్లవారు జామున 4.30గంటల నుంచి మహిళలు సమీపంలోని శైవక్షేత్రాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయాల్లో జరిగిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల్లో భక్తులు పెద్ద సం ఖ్యలో పాల్గొన్నారు. హరహర నామస్మరణతో ఆలయాల పరిసరా లు మార్మోగాయి. శివస్తుతితో భక్తి పారవశ్యంలో మునిగితేలారు. భక్తు లకు ఇబ్బందులు కలగకుండ నిర్వా హకులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. అంబర్ పేటలోని రామలింగేశ్వర ఆలయంలో తెలుగుదేశం పార్టీ జా తీయ ప్రచార కార్యదర్శి జె దశరథ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి రోజు దీపాలు వెలిగి స్తే ఎన్నో జన్మల పుణ్యఫలం లభి స్తుందని ఆయన అన్నారు.

## రెండు కేసుల్లో గంజాయి స్వాధీనం.





**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 05:**
ఎస్ టి ఎఫ్ డి టీం సీఐ నాగరాజు బృందం లోయర్ ట్యాంక్ బండ్ కింద డిఎంఆర్ మీల్స్ సమీపంలో గంజాయి అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం మేరకు సిబ్బంది దాడి చేసి 400 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు. ఈ కేసులో ఆరోగ్య రాహుల్ నందకిషోర్లను అరెస్ట్ చేసి ముషీరాబాద్ స్టేషన్లో అప్పగించారు. ఇదే టీం కొండాపూర్ రోడ్ నెంబర్3 లో బొటానికల్ గార్డెన్ కొండాపూర్ సమీపంలో 25 గ్రాముల ఓజీ కుష్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మైలారిశెట్టి సాయి వర్మను అరెస్ట్ చేసి శేర్లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.

## అంబర్పేట్ పోలీస్ స్టేషన్ లో బీహార్ ఎలక్షన్ నేపథ్యంలో లలన్ సింగ్ పై కేసు నమోదు చేసిన వి హనుమంతరావు



**బషీర్ బాగ్ వెలుతురు 05 నవంబర్ :**
బీహార్ ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి లలన్ సింగ్ దళిత వర్గాలను ఓటింగ్ కు దూరంగా ఉంచాలని చేసిన వ్యాఖ్యలపై మాజీ ఎంపీ హనుమంతరావు అంబర్పేట్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయాలని కోరారు. అనంతరం వి హనుమంతరావు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం జరిగింది. అలాంటి ఓటు పేదవానికైనా, ధనవంతునికైనా ఒకటే రకమైన ఓటు హక్కు ఉంటుంది. దళితులను ఓటింగ్ కు దూరంగా ఉంచండి అనడం అంటే రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను అవమానించినట్లుగా భావిస్తున్నామన్నారు. కాబట్టి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి లలన్ సింగ్ పై కేసు నమోదు చేసి. వివరణ కొరకు అంబర్పేట్ కు రప్పించాలని కోరారు,పాల్గొన్నవారు కృష్ణ గౌడ్,దిడ్డి రాంబాబు స్వామి కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# కార్తీక మాసం అంటే ఆధ్యాత్మికం ఆరోగ్యం

**- కార్తీక పౌర్ణమిని త్రిపుర పౌర్ణమి అని కూడా అంటారు**
**- గీతా ఫౌండేషన్ మరియు నక్క వెంకటమ్మ యాదవ్ నక్క యాదగిరి స్వామి యాదవ్**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 05:**
ఎడ్యుకేషనల్ స్పోర్ట్స్ ఫౌండేషన్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రోజున రవీంద్ర భారతి సమావేశ మందిరంలో శ్రీ రామకృష్ణ చంద్రమౌళి అధ్యక్షతన కార్తీకమాసం వైశిష్టం అనే అంశంపై సభ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్యకసిరెడ్డి వెంకటరెడ్డి విశిష్ట అతిథిగా డాక్టర్ ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ భారతీయ సంస్కృతి విధానంలో నిజం,విశ్వాసం అనే అంశంపై మానవుని జీవన విధానం ఆధారపడి ఉన్నది ఈ కార్తీకమాసం అంటే వెలుగు జీవితం మరియు భారతీయ సంస్కృతి కాలంతో పాటు పండగలు జరుపుకుంటాం నక్షత్రంతో చూస్తే కృత్తిక నక్షత్రంలో కార్తీక మాసం ఏర్పడింది రుతురులో శరదృతువు ఈ రుతువు కార్తీకమాసానికి మరొక పేరు త్రిపుర పౌర్ణమి అని కూడా వివరించారు ఈ సందర్భంగా సభాధ్యక్షులు శ్రీరామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ ఆధ్యాత్మికం ఆరోగ్యం కార్తీకమాసం వైశిష్ఠం అని చెబుతూ శివ కేశవులు వేరు కాదు ఇద్దరు ఒక్కరే అని సహ భక్తి వన భోజనాలు కలిసి చేయాలని ఈ కార్తీకమాసం ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలిపా రు ఈ కార్యక్రమ నిర్వహణ పీ బడే సాబ్,నక్క శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని మాసాల కెల్లా కార్తీక మాసం శివునికి ప్రీతిపాత్రుడు ఎందుకంటే పేద ప్రజల దేవుడు శివుడు శివలింగానికి ఏ ఖర్చు లేకుండా స్వచ్ఛమైన మనసుతో స్వచ్ఛమైన నీటిని లింగానికి పోస్తే ముక్తిలభిస్తుందని శివ పురాణం చెబుతుంది అని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో తెలుగు సారస్వత పరిషత్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ రాంప్రసాద్ మరియు తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ శాఖ అధ్యక్షులు విశ్వనాథరాజు లక్ష సాధన ఫౌండేషన్ చైర్మన్ ప్రజ్ఞా రాజు గంటా మనోహర్ రెడ్డి, సరోజినీ దేవి, అంజని కుమారి,గజవల్లి సత్యనారాయణ,ఉపేంద్ర స్వామి కవి సమ్మేళ నిర్వహణ డాక్టర్ రాధాకృష్ణ నిర్వహించారు కార్యక్రమంలో కవులు రచయితలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక సభను విజయవంతం చేశారు

## రాబోయే రోజుల్లో బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

**- ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే**
**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**









**మంచాల వెలుతురు నవంబర్ 5:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామ పరిధిలోని బుగ్గ రామలింగేశ ్వరస్వామి జాతర ఉత్సవాల సందర్భంగా బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్దకు చేరుకున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి స్వాగతం పలికిన బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ అనంగళ్ళ యాదయ్య దేవాదాయశాఖ ఈవో శ్రీనివాస్ మంచాల సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల భాష బుగ్గరామ లింగేశ్వర స్వామి కి శివలింగానికి ప్రత్యేక పూజలు చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అనంతరం 20 లక్షల నిధులతో నిర్మించే గెస్ట్ హౌస్ కు శంకుస్థాపన మంచాల సహకార బ్యాంక్ చైర్మన్ తండ్రి వెదిరె హన్మంత్ రెడ్డి గారి తండ్రి రామకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన ప్రసాదాలు విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండల మధ్య నుంచి నీరు ప్రవహించి శివలింగాన్ని తాకుతూ బుగ్గ రామలింగేశ్వర స్వామిని తాకుతూ నీరు ప్రవహించడం చాలా అద్భుతంగా ఉంది అన్నారు చుట్టూ కొండలు పచ్చని చెట్లు కొండల మధ్య నుంచి ప్రవహిస్తున్న నీరును చూస్తూ ఉంటే ఈ ప్రాంతం ఒక పర్యాటక కేంద్రంగా ఊటీ లాగా తలపిస్తుంది అన్నారు రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి బుగ్గ రామలింగేశ్వర స్వామిని ఎల్లప్పుడూ భక్తులు వచ్చి దర్శించుకునేలా ఆలయాన్ని తీర్చిదిద్దుతాను అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఈసీ శేఖర్ (మామ) ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి ఉప్పరగూడ సహకార సంఘం చైర్మన్ పాండు రంగారెడ్డి, మంచాల మండలం ఎంపీడీవో అన్నారం బాలశంకర్ ఇబ్రహీంపట్నం ఏసిపి కె పి వి రాజు మంచాల సిఐ ఏ మధు ఆరుట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ మాజీ జెడ్పిటిసి భూపతిగల్ల మహిపాల్ యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు మంచాల మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ మల్లేష్ ముదిరాజ్ మాజీ సర్పంచ్ లు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి జిలమోని సత్తయ్య ముదిరాజ్. చీమల జంగయ్య యాదవ్ సపవట్ శ్రీధర్ నాయక్ పాతులోత్ మంగ శ్రీనివాస్ నాయక్ రమాకాంత్ రెడ్డి మాజీ ఎంపీటీసీలు ఎద్మ నరేందర్ రెడ్డి పల్నాటి జయనందం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వింజమూరీ ప్రేమకర్ రెడ్డి ముచ్చర్ల వెంకటేష్ యాదవ్ ఆరుట్ల ఇందిరమ్మ కమిటీ సభ్యులు మార బౌరమ్మ లక్ష్మణ్ కంబాలపల్లి బుగ్గ రాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధగోని జంగ య్యగౌడ్ గుడిమల్ల చంద్రయ్య ముదిరాజ్ మారగోని మాసయ్యగౌడ్ జాటోత్ రాజు నాయక్ ఓరిగంటి లింగంగౌడ్ గణేష్ యాదవ్ కారింగ్ జంగయ్య గౌడ్ మాధగోని శివశంకర్ గౌడ్ మంతాని శివ యాదవ్ రాజేష్ యాదవ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెదిరే సికిందర్ రెడ్డి మంచాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల రాఘవ ఆరుట్ల గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరమోని అశోక్ ముదిరాజ్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గ రామలింగేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుంది

**- మంచాల మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**మంచాల వెలుతురు నవంబర్ 5:**
మంచాల మండలం కేంద్రంలో ఐకెపి సెంటర్ల ద్వారా ఏర్పాటుచే సిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారీలకు అమ్ముకొని మోసపోవద్దు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు నష్టపోకుండా మద్దతు ధర ఇస్తుంది అన్నారు రైతు పండించే ప్రతి వడ్లప్పు గింజ ఐకెపి కేంద్రాల్లో కొనుగోలు చేయాలి అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉం టుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతులకు రెండు లక్షల వరకు రుణాలు మాఫీ చేయడం జరిగింది అన్నారు మరి కొంతమంది రైతులకు త్వరలో మాఫీ అవుతుంది రైతులు ఆందోళన చెందవద్దు అని అన్నారు రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడాని కి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి ఉప్పర గూడ సహకార సంఘం చైర్మన్ పాండురంగారెడ్డి మంచాల మండలం ఎంపీడీవో అన్నారం బాలశంకర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఈసీ శేఖర్ గౌడ్ మామ మాజీ జెడ్పిటిసి భూపతిగల్ల మహిపాల్ మాజీ ఎంపీపీ గుండెమోని జయ మ్మ మల్లేష్ ముదిరాజ్ ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి చెన్నారెడ్డి గూడా మాజీ సర్పంచ్ చీమల జంగయ్య యాదవ్ మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ జయనందం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వింజమూరు ప్రేమకర్ రెడ్డి ముచ్చర్ల వెంకటేష్ యాదవ్ జిల్లా నాయకుడు అనిరెడ్డి కరుణాకర్ గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్ మాధగోని జంగయ్యగౌడ్ మార లక్ష్మణ్ జాటోత్ రాజు నాయక్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సికిందర్ రెడ్డి మంచాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల రాఘవ ఐకెపి మంచాల మండలం అధికారులు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు

## తేలియాడే జాతీయ ఉద్యానవనం లోక్ తక్ సరస్సును సందర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

ఉంది. భారతదేశంలోనే అతిపెద్ద మంచి నీటి సరస్సు ఇది. 250 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. ఫుందిస్ అని పిలువబడే తేలియాడే దీవులవల్ల ఈ లోక్ తక్ సరస్సు ప్రసిద్ధి చెందింది. ఇవి వృక్షజాలం, నేల, సేంద్రియ పదార్థాలతో ఏర్పడినవి. ప్రపంచంలోనే ఏకైక తేలియాడే జాతీయ ఉద్యానవనం ఇదే కావడం విశేషం. అట్లాగే మణిపూర్ రాష్ట్ర జంతువు "సంగై జింక" (%=బఎవతీజబం వశ్రీసఅఅ వశ్రీసఅఅ%)కు ఈ లోక్ తక్ సరస్సు నివాస స్థలం కూడా. ఈ సరస్సులో 100 కంటే ఎక్కువ రకాల పక్షులు, 200 కంటే ఎక్కువ రకాల జల వృక్షాలు ఇక్కడ ఉన్నాయి. స్థానిక ప్రజలకు ఈ మంచినీటి సరస్సు జీవనాధారం. నీటిపారుదల, తాగునీరు, విద్యుత్ ఉత్పత్తి కోసం ఈ సరస్సును ఉపయోగిస్తారు. వేలాది మంది మత్స్యకారులు, రైతులు ఈ సరస్సుపైనే ఆధారపడుతున్నారు. లోక్తక్ హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ (105 మెగావాట్లు) ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. వాస్తానికి వేగంగా అభివృద్ధి చెందుతున్న పర్యావరణ పర్యాటక



కేంద్రమని, మణిపూర్ లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుతం పర్యాటకుల సంఖ్య గణనీయంగా తగ్గిందని అధికారులు కేంద్ర మంత్రికి తెలిపారు. ఈ సరస్సు అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదనలను పంపాలని కేంద్రంతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అనంతరం చుర్ చాంద్ పూర్ జిల్లా అభివృద్ధి, స్థానిక సమస్యలపై స్థానిక జిల్లా కలెక్టర్, వివిధ శాఖల ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కరం కోసం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. గ్రామాల నుండి జిల్లా కేంద్రం, రాజధాని వరకు రవాణా సౌకర్యం లేదని, ప్రధానంగా దీనిపై దృష్టి సారించాలని అధికారులు కోరారు. చుర్ చాంద్ పూర్ సహా మణిపూర్ అభివృద్ధికి కేంద్రం పెద్ద ఎత్తున నిధులిస్తోందని, తగిన ప్రతిపాదనలు పంపితే తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

# రైతులకు ఎలాంటి నిబంధనలు కొర్రీలు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

**- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం**



**రామన్నపేట వెలుతురు నవంబర్ 05:** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పత్తి పంట సాగు చేస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతులను చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పక్రృతి వాతావరణం సహకరించక నెల రోజుల నుండి ఎడతెరిపిలేని వర్షాలకు రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే పత్తి సాగుకు పెట్టుబడి పెరిగి కూలీలు దొరకక నిండా మునిగిన రైతులకుతాజాగా ప్రభుత్వాలు తీసుకొచ్చిన కొత్త నిబంధనలతో స్లాట్ విధానంలో పత్తి అమ్మకానికి ముందే స్లాట్ బుక్ చేసుకోవడం ఓటీపీ సమస్యలు ఒక ఎకరంకు 7 ఏడు క్వింటాళ్ల పత్తి దిగుబడిని మాత్రమే కొనుగోలు చేస్తామని తేమశాతం 8 నుండి 12 శాతం వరకు ఉంటే మాత్రమే దిగుబడి చేసుకుంటామని పత్తి కేంద్రం వద్ద అధికారులు చెప్పుతుండడంతో, తేమ శాతం ఎక్కువ రావడం వల్ల పత్తి కొనుగోలు చేయడం లేదు ఏమి చేయాలో అర్థం కాక రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో దళారుల వద్ద తక్కువ ధరలకు క్వింటాకు 5000 నుండి6000 అమ్ముకొని రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుంది. కావున రైతులుగత సంవత్సరం మాదిరిగానే రైతులకు ఎకరంకు 12 క్వింటాళ్ల పత్తిని సిసిఐ కొనుగోలు చేయాలని తేమ శాతం ఎక్కువగా ఉన్న కొనుగోలు చేయాలని పత్తి అమ్మకానికి స్లాట్ విధానాన్ని రద్దు చేసి రైతు ఇష్టమున్న కాటన్ మిల్లు వద్ద పత్తి అమ్ముకోవడానికి అవకాశం కల్పియాలని ఈ సంవత్సరం తీసుకొచ్చిన కొత్త నిబంధనలను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాలను కోరడం జరిగింది.

# జేపల్లిలో భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు...



**వెలుతురు, కల్వకుర్తి నవంబర్ 05 :**
పవిత్రమైన కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పలు ఆలయా లు భక్తులతో కిటకిటలాడాయి. చారకొండ మండలంలోని జేపల్లి గ్రామంలో ఆంజనే యస్వామి దేవాలయంలో భక్తులు పెద్ద ఎత్తున దీపాలను వెలిగించారు. అర్చకు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఇళ్లల్లో తులసి చెట్లను అందంగా అలంకరించి, ఉసిరి దీపాలు వెలిగించారు. ఆలయ ప్రాంగణం లో కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించి, మొక్కులు తీర్చుకు న్నారు.పౌర్ణమి రోజున శివాలయాల్లో దీపాలు వెలిగించిన వారికి సకల సంపద లు కలుగుతాయని భక్తులు తెలిపారు. శివుడిని పూజిస్తే కోటి జన్మల పుణ్య ఫలం ప్రాప్తిస్తుందన్నారు.

# అనంత స్వర్ణ గిరిలో..కార్తీక పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం.

**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 05:**
మండలంలోని కక్కిరేణి గ్రామ మరియు తుమ్మలగూడెం, మాంద్ర గ్రామాల పరిధిలో ఉన్న అనంత స్వర్ణ గిరి శ్రీ పఠాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామీ వ్రతం,మరియు శ్రీ పట్టాభి సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అనంతరం మహాలక్ష్మి అమ్మవారి కొలనులో కార్తీక దీపాలు నిర్మించడం జరిగింది. దాదాపు 500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీరామదాసు సేవాసమితి అధ్యక్షులు ఉంద్రా లింగారెడ్డి బాగ్యమ్మ మాట్లాడుతూ మూడు గ్రామాల మధ్య వెలిసిన శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి దేవాలయము ఎంతో పవిత్రమైనదని శ్రీ మహాలక్ష్మి , శ్రీ మహాభిరామచంద్రస్వామి దేవాలయ పుణ్యక్షేత్రాన్ని చూడడానికి విదేశాల నుండి కూడా వస్తున్నారని , ప్రజలందరూ మనశ్శాంతి కోసం ప్రకృతిలో ప్రశాంతంగా ఉన్న దేవాలయం ఇదేనని అనేక గ్రామాల నుండి వస్తున్నారని.నిత్యం దైవ దర్శనం,అర్చనలు ప్రతినెల అమ్మవారికి ,పట్టాభి సీతారామచంద్రస్వామి మాస కల్యాణం ప్రతినెల నిర్వహించడం జరుగుతుందని మహాలక్ష్మి అమ్మవారి, పట్టాభి సీతారామచంద్రస్వామి గార్ల ఆశీస్సులు ఎల్లపుడూ ప్రజలు పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు ఉత్తరపల్లి నరసింహచార్యులు , మనీ , యాట వెంకన్న , మదూరి జమున కిషన్ రావు, సామజిక కార్యకర్త వేముల సైదులు , కొనతం కృష్ణారెడ్డి , అవుల సైదులు , జానయ్య , దంతూరి లింగయ్య , చిల్లా సునీత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్

**బీరంగూడ వెలుతురు నవంబర్ 05:**
కార్తీక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని.. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శివాలయం గుట్టపైన బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి..



భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, వారి కుటుంబ సభ్యులు. ఉదయం 11 నుండి రాత్రి 10 గంటల వరకు నిర్విరామంగా అన్నదాన కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు నరసింహా గౌడ్ తెలిపారు. భగవంతుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మా సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

## సుర్వి యాదయ్య గౌడ్ రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 05:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మా సర్పంచ్ల: పెండింగ్ బిల్లులు చెల్లించాలని... తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఆందోళన చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్పంచుల పెండింగ్ బిల్లులు... 531 కోట్ల రూపాయల బాకీ తీర్చి న్యాయం చేయాలని... తెలంగాణ అమరవీరుల స్థూపంకు నివాళిలర్పించి... తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ నిరసన చేపట్టింది. 23 నెలలుగా మాకు రావలసిన బిల్లులు ఇవ్వకపోవడంతో... ఆర్థిక ఇబ్బందులతో సతమతమ వుతున్నామని... ఐకాస అధ్యక్షుడు సుర్వీ యాదయ్య గౌడ్ తెలిపారు. గ్రామలలో పలు అభివృద్ధి




పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇవ్వక పోవడంతో... వడ్డీలు తెచ్చిన అప్పుల వారికి చెల్లించక వేదింపులకు గురౌతున్నామన్నారు. సర్పంచులు కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యే పరిస్థితులలో ఉందని... కొంత మంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు.

స్థానిక సంస్థల్లో బి.సి.లకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి... సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించిన తరువాతే గ్రామ పంచాయతి ఎన్నికలు నిర్వహించాలని కోరారు. పిల్లల చదువుకోవడానికి డబ్బులు లేక పాఠశాలలకుపంపించడం లేదని... దయాచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని బిల్లులు విడుదల చేయాలని... లేకపోతే ఆత్మహత్యలే శరణ్యమని ఓ మహిళా మాజీ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో గుంటి మధుసూదన్ రెడ్డి కేశ బోయిన మల్లయ్య రంగారెడ్డి జిల్లా సప్ప అంజయ్య గౌడ్ వరంగల్ నర్సంపేట సాగర్ వికారాబాద్ అరవింద్ రెడ్డి రవీందర్ మోడం విద్యాసాగర్ నిర్మల్ జిల్లా బండమీది రాము మహబూబాద్ బోడ లక్ష్మణ్ భువనగిరి కృష్ణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎలాంటి శరతులు లేకుండా సీసీఐ పత్తి కొనుగోలు చేయాలి

**- ఎకరాకు 7క్వింటలు మాత్రమే కొనుగోలు చేస్తామానడం రైతులకు అన్యాయం చేయడమే.**

**- 20శాతం తేమ ఉన్న పత్తి కొనుగోలు చేయాలి.**

**- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 5:**
పత్తి రైతుల వద్ద ఎకరాకు 7క్వింటల్ మాత్రమే కొనుగోలు చేస్తామనే నిబంధన ఎత్తివేసి, 20శాతం తేమ ఉన్నా షరతులు విధించకుండా పత్తిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరిపురం గ్రామంలో సిపిఎం-రైతు సంఘం ఆధ్వర్యంలో ఇటీవల కురుస్తున్న తుఫాను మూలంగా నష్టపోయిన పత్తి పంటను పరిశీలించి, రైతులతో సమస్యలు అడిగి తెలుసుకొని అనంతరం మాట్లాడుతూ అప్పులు చేసి పెట్టుబడి పెట్టి చేత్తికొచ్చే సమయానికే వర్షాలు నిండా ముంచాయని ఇదిలా ఉంటే ఎకరాకు కేవలం 7క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రభుత్వం షరతులు పెట్టడంతో కపాస్ కిసాన్ యాప్ గురించి రైతులకు శాంకేతిక అవగాహన లేక ముందస్తుగా నమోదు చేసుకోలేక పోవడంతో పత్తిని సీసీఐ కేంద్రాలు కొనుగోలు చేయడం లేదని అన్నారు. కొనక పోవడంతో నాలుగు వేల ధరకు ప్రయివేటు వ్యాపారులకు అమ్ముకొని నష్టపోవాల్సి వస్తుందన్నారు.కపాస్ కిసాన్ యాప్ తో కాకుండా టోకెన్ విధానంతో వ్యవసాయ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎలాంటి శరతులు లేకుండా ఎకరానికి 12 క్వింటాళ్ళు కొనుగోలు చేయాలని అన్నారు. తెమశాతం 20శాతం ఉన్నా మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. మోడీ ప్రభుత్వం పత్తి పంటపై విదేశీ సుంకం 11శాతం కు తగ్గించాలని చూస్తుందని అలా అయితే మద్దతు ధర తగ్గుతుందని రైతులకు నష్టం జరుగుతుందన్నారు.అధిక వర్షాలకు నష్టపోయిన పత్తి రైతులకు ప్రభుత్వం ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం అందించి, ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బల్గురి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి సురేందర్ రెడ్డి,కునూరు వెంకటేశం,దాడి మల్లారెడ్డి, సుభాష్ రెడ్డి, పల్లె సత్యం, కునూరు గణేష్,మల్లేష్, మార్త భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఝరాసంగం శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

**- కార్తీక పౌర్ణమి సందర్భంగా 200 మంది భక్తులకు ఆరోగ్య సేవలు**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 05:**
సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రములోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో, ప్రజల ఆరోగ్య సంక్షేమం దృష్టిలో ఉంచుకొని బిగ్ టీవీ ౧ మన హాస్పిటల్ సౌజన్యంతో ఈ మెగా హెల్త్ క్యాంపు జరిగింది. ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 3:30 గంటల వరకు సాగిన ఈ శిబిరంలో స్థానికులు మాత్రమే కాకుండా కార్తీక పౌర్ణమి సందర్భంగా దర్శనానికి వచ్చిన కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం 180 నుండి 200 మంది భక్తులు ఈ శిబిరంలో ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. రోగులకు షుగర్ టెస్ట్, బీపీ, ఈసీజీ, కంటి పరీక్షలు, అలాగే జనరల్ ఫిజీషన్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఉచిత మందులు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు రోగులు మాట్లాడుతూ ౧ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. బిగ్ టీవీ యాజమాన్యానికి, మన హాస్పిటల్ వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో




పట్టణ ప్రజాప్రతినిధులు, మన హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిక్కు గురువులు సమాజ హితం, ధర్మ రక్షణ,స్థాపన కోసం పనిచేశారు.

**- గురు గోవింద్ సింగ్ భారతీయ సంస్కృతి కోసం చేసిన సేవలు మరువలేనివి**

**- ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి....**

**కరీంనగర్ వెలుతురు నవంబర్ 05:**
సిక్కుల మొదటి గురువు గురునానక్ దేవ్ నుంచి పదవ గురువు గురు గోవింద్ సింగ్ వరకు ప్రతి ఒక్కరూ సమాజ హితం, ధర్మ స్థాపన రక్షణ కోసం పనిచేశారని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి తెలిపారు. గురు గోవింద్ సింగ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం రోజున ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు పట్టణంలోని గురుద్వారాను సందర్శించి , ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బూర్ల దక్షిణామూర్తి మాట్లాడుతూ సిక్కు గురువుల బోధనలన్నీ దేశ హితం కోసం కొనసాగాయన్నారు. సిక్కుల తొమ్మిదవ గురువు గురు తేగ్ బహదూర్ మత స్వేచ్ఛ కోసం అమరులయ్యారని తెలిపారు. ముఖ్యంగా పదవ గురువు గురు గోవింద్ సింగ్ బోధనలు ధైర్యం , సమానత్వం , నిస్వార్థ సేవల కోసం కొనసాగాయని ఆయన కొనియాడారు. గురు ప్రతి గోవింద్ సింగ్ భారతీయ సంస్కృతి , వారసత్వానికి, ధర్మ రక్షణ కోసం చేసిన సేవలు మరువలేనివన్నారు. గురు గోవింద సింగ్ ను సిక్కు మత నాయకుడిగా మాత్రమే కాకుండా భారతదేశ గొప్ప యోధుడిగా కీర్తించబడ్డారన్నారు. ముఖ్యంగా గురు గోవింద్ ను భారతీయ ఆధ్యాత్మిక నాయకుడిగా , భారతీయ సంస్కృతిలో ఒక భాగంగా



ఆయనను చూస్తారని తెలిపారు. గురు గోవింద సింగ్ జీవితం అనేక విషయాలలో ఎంతోమందికి స్ఫూర్తినిస్తుందని తెలిపారు. గురుద్వారా సందర్శించిన వారిలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు రాజశేఖర్ జి , సుధాకర్ జి , బాల రాజ్ జి, భానుజీ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లోని ఇస్లామియా అక్బర్-ఉల్-ఉలూమ్ మద్రసాలో అరబ్బీ విద్య పరీక్షలు

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 05:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని కరీం కాలనీలో గల ఇస్లామియా అక్బర్–ఉల్–ఉలూమ్ మద్రసాలో ప్రతి నెలా జరిగే అరబ్బీ విద్య పరీక్షలు క్రమబద్ధంగా నిర్వహించబడ్డాయి. ఈ పరీక్షలను ముఫ్తీ ఇల్యాస్ అహ్మద్ ఖాస్మి ఆధ్వర్యంలో నిర్వహించగా, ప్రధాన అతిథిగా మౌలానా ముఫ్తీ ఖలీల్ ఖాస్మి పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రశంసించిన ఆయన, అరబ్బీ భాష దైవభక్తి మరియు జ్ఞాన వికాసానికి దారి చూపుతుందని పేర్కొన్నారు. పట్టణంలోని వివిధ మద్రసాల్లో అరబ్బీ బోధించే ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా నిర్వహించడం జరిగిందని మద్రాసా అధ్యక్షులు సయ్యద్ మంజూర్ హుస్సేన్ తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో మద్రాసా అధ్యక్షులు, ఉపాధ్యాయులు, స్థానిక మౌలవీలు, విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రియాజ్‌తో నాకు సంబంధం లేదు

**- సోషల్ మీడియా వార్తలను ఖండించిన ఆసిఫ్**

**నిజామాబాద్,నవంబర్5( వెలుతురు):**
నిజామాబాద్‌లో కానిస్టేబుల్ ప్రమోద్ ను దారుణంగా హత్య చేసిన కరుడుగట్టిన నేరస్థుడు రియాజ్ ను పోలీసులు ఎన్ కౌంటర్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎన్ కౌంటర్ మృతుడు రియాజ్ తో తనకు ఎలాంటి పరిచయం లేదని రియాజ్ ను పట్టుకున్న ఆసిఫ్ వెల్లడించారు. కానిస్టేబుల్ ను హత్య చేసిన నిందితుడు పారిపోతుంటే పట్టుకున్నానని తెలిపారు. నాపై సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. దొంగ నోట్ల కేసు, వాహనాల దొంగతనానికి కేసులు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. నా పేరు పై ఒక్క వాహనం లేదు, ఒక్క పోలీస్ కేసు లేదు అని ఆసిఫ్ వెల్లడించారు. తాను మెకానిక్ ని కాదని.. తనది వెల్డింగ్ షాప్ అని వెల్డింగ్ పనులు చేస్తూ జీవిస్తున్నాని తెలిపారు. రియాజ్ ఎన్ కౌంటర్ పై ఫ్యాక్ట్స్ ÷రైడింగ్ కమిటీ నాపై దుష్ప్రచారం చేస్తుంది అని ఆసిఫ్ మండిపడ్డారు.

# 51.9 కేజీల గంజాయి పట్టివేత.

- కారు బైకు సీజ్, 26 లక్షల గంజాయి స్వాధీనం.
- ముగ్గురిపై కేసు నమోదు.. ఇద్దరు అరెస్ట్.



**ఖమ్మం వెలుతురు నవంబర్ 05:**
ఒరిస్సా నుంచి గంజాయి కేరళాకు కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై శ్రీహరి రావు సిబ్బంది కలిసి భద్రాచలం కూనవరం క్రాస్ రోడ్ వద్ద పట్టుకున్నారు. కారు ఇంజన్ లో తనిఖీలు నిర్వహించగా గంజాయి పాకెట్లు కనిపించాయి. లభించిన గంజాయి పాకెట్లను తూకం వేయగా 51.9 నైన్ కేజీల గంజాయిగా ఉంది. పట్టుకున్న గంజాయి విలువ రూ. 26 లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు. గంజాయి తో పాటు కారు ఒక బైకును కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో కేరళకు చెందినటువంటి జకారియా పర్యాల్, నసిర పూర్తియా వేట్టల్ లను అరెస్ట్ చేశారు. ఈ కేసులో కందుల రవి సూర్యాపేటకు చెందిన వ్యక్తిపై కూడా కేసు నమోదు చేశారు ఇతను పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఇద్దరు వ్యక్తులను గంజాయిని కార్లను భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ సిఐ కి అప్పగించారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షాన్వాస్ ఖాసీం చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా గంజాయిని పట్టుకున్నట్లు ఖమ్మం అసిస్టెంట్ కమిషనర్ గణేష్ తెలిపారు. ఈ కేసును కరం చంద్ ఏఈ ఎస్ దర్యాప్తు నిర్వహించనున్నారు. గంజాయిని పట్టుకున్నటువంటి ఎక్సైజ్ సిబ్బందిని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షాన్వాస్ కాసిం అభినందించారు.

# వేయిస్తంభాల గుడిలో కార్తీక పౌర్ణమి వేడుకలు

- లక్షదీపోత్సవం నిర్వహించిన అర్చకులు
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు



**హనుమకొండ,నవంబర్5( వెలుతురు):**
చారిత్రక వేయిస్తంభాల దేవాలయంలో కార్తిక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవరం లక్ష వత్తులతో లక్ష దీపోత్సవం నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి రుద్రేశ్వరస్వామికి మంగళవాయిద్యసేవ, ఉత్తిష్టగణపతికి హరిద్రాకుంకుమా విలేపన అభిషేకం, రుద్రేవ్వరస్వామికి అఘోరపశు పత ఏకాదశ రుద్రాభిషేకం, 108 లీటర్ల పుట్టతేనేతో మధుక్షీరాభిషేకం, వెయ్యిమంది భక్తులకు, నమక, చమకాదులతో, రుద్ర అధ్యయములతో సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు. సుమారు 30వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. నాగపుట్టల వద్ద ఉసిరిక, తులసీ, మారేడు, వృక్షాల కింద మహిళలు ముగ్గులు వేసి తమ కోరికలు నెరవేర్చాలని దీపాలు వెలిగించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అందించిన ఉచిత మట్టి ప్రమిదలు, వత్తులు, నువ్వుల నూనెతో లక్ష దీపోత్సవాన్ని నిర్వహించారు. నగరపాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి, ఆర్యవైశ్య మహాసభ నాయకులు గట్టు మహేష్‌బాబు, కొమ్మ పూజ నిర్వహించి లక్ష దీపోత్సవాన్ని ప్రారంభించారు. 'స్వామివారిని దర్శించుకున్నవారిలో హనుమకొండ ఏసీపీ నర్సింహారావు, మాజీ జడ్పీ ఛైర్మన్ సాంబారి సమ్మారావు, హనుమకొండ, వరంగల్ ప్రధాన కోర్టు జడ్జీలు, సీఎంఆర్ జనరల్ మేనేజర్ కృష్ణమూర్తి, ప్రముఖ ఇంజినీర్ రమేశ్, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీనివాస్ గుప్తా, హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ స్వామివారిని దర్శించుకని అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి అనిల్‌కుమార్ వేడుకలను పర్యవేక్షించారు.

## బీహార్‌లో నేడు తొలిదశ పోలింగ్

విడత పోలింగ్ 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో గురువారం జరుగనుంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటలతో ముగుస్తుంది. కొన్ని నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో మాత్రం ముందస్తు జాగ్రత్తగా సాయంత్రం 5 గంటలకే పోలింగ్ ముగుస్తుంది. తొలి విడత పోలింగ్ జరుగనున్న నియోజకవర్గాల్లో అందరి దృష్టి ప్రధానంగా వైశాలి జిల్లాలోని రఘోపూర్ అసెంబ్లీ నియోజకవర్గంపై ఉంది. ఇక్కడి నుంచి ఆర్జేడీ నుంచి 'మహాగఠ్‌బంధన్' ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ పోటీ చేస్తున్నారు. రెండు సార్లు వరుసగా రఘోపూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఆయన హ్యాట్రిక్ విజయం కోసం బరిలో ఉన్నారు. గతంలో ఆ నియోజకర్గానికి తేజస్వి తండ్రి లాలూప్రసాద్ యాదవ్ రెండుసార్లు, తల్లి రబ్రీదేవి మూడుసార్లు ప్రాతినిధ్యం వహించారు. ఇద్దరూ రఘోపూర్ నుంచి గెలిచే ముఖ్యమంత్రులు అయ్యారు. మహూవా నియోజకవర్గం కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ కొత్తగా ఏర్పాటు చేసిన 'జన్‌శక్తి జనతా దళ్' నుంచి పోటీ చేస్తున్నారు. ఈ ఏడాది మొదట్లో ఆర్జేడీ నుంచి తేజ్ ప్రతాప్ బహిష్కరణకు గురయ్యారు. ఇటీవల జన్‌సురాజ్ కార్యకర్త దులార్ చంద్ యాదవ్ హత్యకు గురైన మొకామా నియోజకవర్గంలోనూ ఓటర్లు ఎవరికి పట్టం కడతారనే ఆసక్తి నెలకొంది. ఈ హత్య కేసులో అరెస్టయిన అనంత్ సింగ్ మొకామా నుంచి జేడీయూ టిక్కెట్‌పై పోటీలో ఉన్నారు. ఆయన తరఫున కేంద్ర మంత్రి లలన్ సింగ్ ప్రచారం చేశారు. కాగా, గురువారంనాడు పోలింగ్ జరుగనున్న తారాపూర్ నియోజకవర్గంపైనా ఆసక్తి నెలకొంది. ఇక్కడి నుంచి ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు సామ్రాట్ చౌదరి పోటీలో ఉన్నారు. గురువారంనాడు పోలింగ్ జరుగనున్న తొలి విడత ఎన్నికల్లో 1,314 మంది అభ్యర్థులు తమ అదృష్టం పరీక్షించుకోనున్నారు. 3.75 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 50,000కు పైగా పోలింగ్ స్టేషన్లను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. మహిళల కోసం 1,000కు పైగా ప్రత్యేక బూత్‌లు ఏర్పాటు చేసింది. ఓటర్ ఐడీ కార్డు లేకపోతే ఆధార్, పాన్, పెన్షన్ కార్డు, డ్రైవర్ లైసెన్స్ వంటి 11 పత్రాలు ఉపయోగించుకునే అవకాశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కల్పించింది. భద్రత కోసం పోలీసులు, కేంద్ర బలగాలతో కలిపి 50,000 వేల మందిని మోహరించింది. డ్రోన్లు, సీసీటీవీల పర్యవేక్షణలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయి. అసెంబ్లీ ఎన్నికల పోరు ప్రధానంగా ఎన్డీయే, ఇండియా కూటమి మధ్యనే ఉంటుందనే అంచనా ఉండగా, ప్రశాంత్ కిషోర్ జన్‌సురాజ్ పార్టీ కూడా అన్ని స్థానాల్లోనూ పోటీకి దిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 8 సభల్లో పాల్గొనగా, రాహుల్ 14 సభల్లో, నితీష్ 41 సభల్లో, తేజస్వి అత్యధికంగా 96 సభల్లో పాల్గొన్నారు. కాగా, రెండో విడత పోలింగ్ 122 నియోజకవర్గాల్లో నవంబర్ 11న జరుగనుంది. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

# టెన్త్ విద్యార్థులకు బండి సంజయన్న నజరాన


- "మోదీ గిఫ్ట్" పేరుతో ఎగ్జామ్ ఫీజును చెల్లిస్తానని ముందుకొచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే 12 వేల మంది విద్యార్థులకు ఫీజు మొత్తం చెల్లించేందుకు అంగీకారం
- ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాసిన బండి సంజయ్



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 05:**
కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ శుభవార్త. ఈ ఏడాది టెన్త్ ఎగ్జామ్ ఫీజును పూర్తిగా చెల్లించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముందుకొచ్చారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు కేంద్ర మంత్రి లేఖ రాశారు. అధికార వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 12,292 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి చదువుకుంటున్నారు. వీరిలో కరీంనగర్ జిల్లాలో 4,847, సిరిసిల్ల జిల్లాలో 4059, సిద్దిపేట జిల్లాలో 1118, జగిత్యాల జిల్లాలో 1135, హన్మకొండ జిల్లాలో 1133 మంది విద్యార్థులున్నారు. వీరందరికీ పరీక్ష ఫీజు చెల్లించాలంటే రూ.15 లక్షలకుపైగా ఖర్చవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారే. వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి బతికేటోళ్లు. పిల్లలకు పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించుకున్నారు.

ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారు. వాస్తవానికి బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులతోపాటు సరస్వతి శిశు మందిరాల్లో చదువుకునే విద్యార్థులుసహా దాదాపు 20 వేల మందికి "మోదీ గిఫ్ట్" పేరుతో బ్రాండెడ్ సైకిళ్లను పంపిణీ చేశారు. అతి త్వరలోనే సర్కారీ స్కూళ్లలో 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేస్తామని ప్రకటించారు. అట్లాగే వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే 'మోదీ కిట్స్' పేరుతో విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, జామెట్రీ బాక్స్, పెన్ను, పెన్సిళ్లు, స్టీల్ వాటర్ బాటిల్ ను పంపిణీ చేయబోతున్నారు.

# రవాణా శాఖ గౌరవాన్ని పెంపొందించాలి



**యూనిసెఫ్ ఆధ్వర్యంలో హోటల్ మెర్క్యూరీ లో ఆర్టీఏ మెంబర్ (రీజనల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ నాన్ ఆఫీసియల్ మెంబెర్స్) కి రోడ్డు బద్రత పై తీసుకోవాల్సిన చర్యలు, అవగాహన కల్పించాల్సిన అంశాలపై శిక్షణ కార్యక్రమం**

**రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కింది స్థాయిలో రవాణా శాఖ అధికారులతో కలిసి సమన్వయం చేసుకునేలా ఆర్టీఏ మెంబెర్స్ కి అవగాహన శిక్షణ కార్యక్రమం.**

**వచ్చే రోడ్ సేఫ్టీ మంత్ ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేల ఆర్టీఏ మెంబెర్స్ కి శిక్షణ**

**రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి గ్రామీణ ప్రాంతాల నుండి రాజధాని వరకు స్కూల్, కాలేజి, ఇతర విద్యా సంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి..**

**చనిపోయే కేసుల్లో రోడ్డు ప్రమాదాల వల్లే అధికంగా ఉన్నాయి**

**ఆర్టీఏ మెంబెర్స్ కి యూనిసెఫ్ శిక్షణ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

**కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రోడ్డు ప్రమాదాల్లో క్యాష్ లెస్ ట్రీట్మెంట్ పై అవేర్నెస్ కల్పించాలి**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 05:**
ఇటీవల వరుస రోడ్డు ప్రమాదాలు సంభవిస్తుండడం మరణాల సంఖ్య కూడా రోడ్డు ప్రమాదాల ద్వారా అధికంగా జరుగుతుండడంతో రవాణా శాఖ అప్రమత్తమైంది.. రవాణా శాఖ చేస్తున్న కార్యక్రమాలు రవాణా శాఖ అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ గ్రామీణ స్థాయిలో కూడా కార్యక్రమాలు నిర్వహించేలా యూనిసెఫ్ ఆధ్వర్యంలో ఆర్టీఏ మెంబెర్స్ రీజనల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ నాన్ ఆఫీసియల్ మెంబెర్స్ కి హోటల్ మెర్క్యూరీ లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల కర్నూలు బస్సు ప్రమాదం ,చేవెళ్ల బస్సు ప్రమాదాలు జరిగిన తీరు పై మంత్రి పొన్నం ప్రభాకర్ వారికి వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి స్కూల్ లు కాలేజీలు ,విద్యా సంస్థల్లో రోడ్డు నిబంధనల పై వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయాలి. కరపత్రాలు పంపిణీ చేయాలి. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించాలి. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకొని మరణాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వారికి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అమలు చేస్తుందని వెల్లడించారు లక్షా 50 వేల రూపాయలు 8 రోజుల్లో చికిత్స కు అందిస్తారని సూచించారు. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

యూనిసెఫ్ ప్రతినిధి డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీస్ రిపోర్ట్ ప్రకారం 10-19 సంవత్సరాల్లో మరణిస్తున్న వారు ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు కారణమని తెలిపారు .రోడ్డు ప్రమాదాలను నివారించడానికి యూనిసెఫ్ మూడు దేశాల్లో అవగాహన కల్పించడానికి ఎంపిక చేయగా మన దేశం నుండి అహ్మదాబాద్ , ముంబై , హైదరాబాద్ పట్టణాలను ఎంపిక చేసినట్టు తెలిపారు. దేశంలో సగటున 1317 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దేశంలో 477 మరణాలు ప్రతి రోజూ సగటున రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారనీ పేర్కొన్నారు. ఇండియన్ ఇన్స్టూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డీన్ డాక్టర్ శైలజ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలపై స్కూల్ లు , కాలేజీల్లో అవగాహన కల్పించాలన్నారు.రోడ్డు బద్రత నిబంధనలు తెలవాలంటే విద్యార్థి దశ నుండి ప్రవర్తన ముఖ్యమైందని అందులో భాగంగా ఆక్టివ్, బ్లీడింగ్, కంట్రోల్ ప్రోగ్రాం అమలు చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో యూనిసెఫ్ ప్రతినిధి డాక్టర్ శ్రీధర్ , ఇండియన్ ఇన్స్టూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డీన్ డాక్టర్ శైలజ స్కూల్ , రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి హాజరైన రీజనల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ నాన్ ఆఫీసియల్ మెంబెర్స్ ( ఆర్టీఏ మెంబర్) పాల్గొన్నారు.

## డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్

ఎన్నికల్లో భారత సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించారు. ఈ ఘనత సాధించిన తొలి ముస్లిం, భారత సంతతి, ఆఫ్రికన్ సంతతికి చెందిన తొలి మేయర్‌గా ఆయన రికార్డు సృష్టించారు. 34 ఏండ్ల మమ్దానీ జూన్‌లో జరిగిన డెమోక్రాటిక్ ప్రైమరీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మేయర్ అభ్యర్థిగా నిలిచారు. తాజాగా జరిగిన మేయర్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై మమ్దానీ విజయం సాధించారు. ఒక ఉన్నత కుటుంబం నుంచి స్వయం ప్రకటిత ప్రజాస్వామ్య సోషలిస్ట్ అయిన మమ్దానీ భారత సంతతికి చెందిన తల్లిదండ్రులకు ఉగాండాలో జన్మించాడు. ఏడేళ్ల నుంచి అమెరికాలో ఉంటున్నారు. 2018లో సహజ పౌరసత్వం పొందారు. మరోవైపు వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ రేసులో భారత సంతతికి చెందిన డెమోక్రటిక్ అభ్యర్థిని గజాలా హాష్మీ విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి జాన్ రీడ్‌పై భారీ మెజారిటీతో గెలుపొందారు. హాష్మీ 15వ సెనెటోరియల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వర్జీనియా సెనేట్‌లో పనిచేసిన మొదటి ముస్లిం, తొలి దక్షిణాసియా అమెరికన్ గజాలా. ఇలా న్యూయార్క్ నగర మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీకి చెందిన జొహ్రాన్ మమ్‌దానీ గెలిచి చరిత్ర సృష్టించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎత్తులను చిత్తు చేస్తూ 34 ఏళ్ల జొహ్రాన్ మేయర్ గా విజయం సాధించారు. ఈ పదవి దక్కించుకున్న తొలి భారత-అమెరికన్ ముస్లిం ఈయనే. భారతీయ మూలాలున్న మమ్‌దానీ మరెవరో కాదు.. బాలీవుడ్ ప్రముఖ దర్శకురాలు మీరా నాయర్ కుమారుడే. జొహ్రాన్ మమ్‌దానీ 1991 అక్టోబరులో ఉగాండాలోని కంపాలాలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులిద్దరూ భారత మూలాలున్న వ్యక్తులే కావడం విశేషం. తల్లి మీరా నాయర్ పంజాబీ హిందూ మహిళ. భారత దిగ్గజ దర్శకుల్లో ఆమె ఒకరు. 'సలామ్ బాంబే', 'మాన్‌సూన్ వెడ్డింగ్' వంటి ప్రముఖ చిత్రాలతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. తండ్రి మహ్మద్ మమ్‌దానీ గుజరాతీ ముస్లిం. బాంబేలో జన్మించిన మహ్మద్ మమ్‌దానీ ఆ తర్వాత ఉగాండాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. ఈయన విద్యావేత్త. జొహ్రాన్ మమ్‌దానీకి ఐదేళ్ల వయసు ఉన్నప్పుడు ఆయన కుటుంబం దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌కు మారింది. ఆ తర్వాత రెండేళ్లకే న్యూయార్క్‌కు మకాం మార్చి అక్కడే స్థిరపడింది. సైన్స్, ఆఫ్రికన్ స్టడీస్‌లో జొహ్రాన్ మమ్‌దానీ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. జొహ్రాన్ మమ్‌దానీ రాజకీయ విజయాల వెనుక తల్లిదండ్రుల పాత్రే ఎక్కువ. ముఖ్యంగా తల్లి మీరా నాయర్ జీవితం నుంచే ఆయన ఎన్నో పాఠాలు నేర్చుకున్నారు. నాలుగు దశాబ్దాల తన సుదీర్ఘ కెరీర్‌లో ఆమె ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. సంప్రదాయ వాద, మూస సిద్ధాంతాలను సవాల్ చేస్తూ ముందుకుసాగారు. తన జీవిత అనుభవాలను ఒక్కగానొక్క కొడుకు జొహ్రాన్‌కు పాఠాలుగా చెప్పారు.

'మన కథలను తర్వాతి తరానికి మనం చెప్పకపోతే ఇంకెవరు చెబుతారు' అనేది ఆమె సిద్ధాంతం. ఆమె చెప్పిన కథలే జొహ్రాన్ రాజకీయ ప్రయాణానికి మూలస్తంభాలుగా నిలిచాయి. అణచివేతకు గళమెత్తాల్సిందే అనే నినాదంతో జొహ్రాన్ రాజకీయాల్లోకి వచ్చారు. 2020లో తొలిసారి న్యూయార్క్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పుడు న్యూయార్క్ నగర మేయర్‌గా విజయం సాధించి మరో చరిత్ర సృష్టించారు. మమ్‌దానీ విజయం అధ్యక్షుడు ట్రంప్ పాలనకు గట్టి ఎదురుదెబ్బగా మారింది. ఈ ఎన్నికల్లో ఆయనను అడ్డుకునేందుకు రిపబ్లికన్ నేతలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించ లేదు. రిపబ్లికన్ల విధానాలను తీవ్రంగా వ్యతిరేకించే మమ్‌దానీ.. తన ప్రచారంలో పదునైన విమర్శలతో ఓటర్లను ఆకట్టుకున్నారు. దీంతో ట్రంప్ స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చింది. మమ్‌దానీ ఎన్నికల్లో గెలిస్తే న్యూయార్క్ సిటీకి ఫెడరల్ సాయం అందదని ఓ దశలో అధ్యక్షుడు హెచ్చరించారు కూడా..! యూదు వ్యతిరేకి అంటూ రిపబ్లికన్లు ఆయనపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. వాటన్నింటికి ఎదురొడ్డి నిలిచిన మమ్‌దానీ.. ఓటర్ల దృష్టిని ఆకర్షించడం పైనే ప్రధానంగా దృష్టిపెట్టారు. ఉచితాలు, హామీలతో ప్రచారం చేశారు. అవన్నీ కలిసొచ్చి మమ్‌దానీ విజయం సాధించారు.

# మల్టీప్లెక్సుల్లో మండుతున్న ధరలు

- ఇలా అయితే థియేటర్ల మూత తప్పదు
- హెచ్చరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,నవంబర్5( వెలుతురు):**
దేశంలోసింగిల్ స్క్రీన్ థియేటర్లు బాగా తగ్గిపోయాయి. మల్టీప్లెక్స్‌ల హవా నడుస్తోంది. అయితే, టికెట్ రేట్ల దగ్గరినుంచి తినే వస్తువుల వరకు మల్టీప్లెక్స్‌లో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మినిమం టికెట్ ధర 200 రూపాయలు పైనే ఉంటోంది. కొన్ని మల్టీప్లెక్స్‌లలో వాటర్ బాటిల్ ధర 100 రూపాయలు.. కాఫీ ధర 700 రూపాయలు ఉంటోంది. సాధారణ, మధ్య తరగతి కుటుంబాలు మల్టీప్లెక్స్‌లకు వెళ్లే పరిస్థితి కనిపించటం లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మల్టీప్లెక్స్‌లపై భారత అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. అత్యధిక ధరలు ఇలానే కొనసాగితే సినిమా హాళ్లు మూసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. మల్టీప్లెక్స్‌లలోని టికెట్ రేట్లు 200 రూపాయల వద్ద ఉండాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో పాటు మరికొంతమంది హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ప్రభుత్వ నిర్ణయంపై స్టే విధించింది. కానీ.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా అమ్మే ప్రతీ టికెట్‌కు సంబంధించిన ఆడిటబుల్ రికార్డ్స్ మెయిన్‌టేన్ చేయాలని ఆదేశించింది. అంతేకాదు.. ఆఫ్‌లైన్‌లో టికెట్ కొనే వారి నుంచి ఐడీ ప్రూఫ్ తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు నిర్ణయంపై ఓ పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహ్తా బెంచ్ తాజాగా విచారణ జరిపింది. ఇఃుచారణ సందర్భంగా జస్టిస్ విక్రమ్ నాథ్ మాట్లాడుతూ.. 'మీరు వాటర్ బాటిల్‌కు 100 రూపాయలు, కాఫీకి 700 రూపాయలు తీసుకుంటున్నారు' అని అన్నారు. ఇందుకు మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తరఫున కేసు వాదిస్తున్న అడ్వకేట్ ముకుల్ రోహత్గీ స్పందిస్తూ.. 'తాజ్ హోటల్‌లో కాఫీకి 1000 రూపాయలు తీసుకుంటున్నారు. మరి మీరు ఆ రేట్‌ను ఫిక్స్ చేస్తారా?' అని అడిగారు. ఇందుకు విక్రమ్ నాథ్ బదులిస్తూ.. 'ఈ రేట్లు స్థిరంగా ఉండాలి. సినిమా రంగం రోజురోజుకు దెబ్బ తింటోంది. ఇలాంటి సమయంలో జనం వచ్చి సినిమాను ఎంజాయ్ చేసేలా రేట్లు ఉండాలి. లేకపోతే సినిమా హాళ్లు ఖాళీగా ఉండాల్సి వస్తుంది' అని అన్నారు. ముకుల్ స్పందిస్తూ..'కర్ణాటక హైకోర్టు తీసుకున్న నిర్ణయం సరైనది కాదు. ఆఫ్‌లైన్‌లో టికెట్ కొనే వారి నుంచి ఐడీ ప్రూఫ్ తీసుకోమంటే ఎలా?. ఐడీ కార్డులు పెట్టుకుని థియేటర్లకు ఎవరు వస్తారు?' అని ప్రశ్నించారు.

## తప్పుడు వార్తలపై అనిత ఆగ్రహం

**- వైసిపీ తీరును ఖండించిన హోంమంత్రి**

**అమరావతి,నవంబర్5( వెలుతురు):**
కూటమి ప్రభుత్వంపై తప్పుడు వార్తలు రాయడంపై సాక్షి మీడియా, వైసీపీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత గట్టి వార్నింగ్ ఇచ్చారు. ప్రజలను తపపుదోవ పట్టించే వార్తలు రాస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సాక్షి పత్రికలో ప్రైవేట్ స్కూల్ బాలికపై లైంగిక దాడి అని వార్త ఇచ్చారని.. అదే వార్తపై ఇవాళ(బుధవారం) బాలిక కాదు.. వివాహిత అని రాశారని మండిపడ్డారు. ఆ తర్వాత కూడా వైసీపీ ట్విట్టర్ హ్యాండిల్‌లో బాలికపై లైంగిక దాడి అని ఎందుకు ప్రచారం చేస్తున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. బుధవారం సచివాలయంలో మీడియాతో హోంమంత్రి అనిత మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాటపై కూడా వైసీపీ తన ట్విట్టర్ ఖాతాలో కూడా కల్పిత వార్తలు రాసిందని ధ్వజమెత్తారు. బాలికల మాన ప్రాణాలు, చావుల మీద ఎందుకు ఇలాంటి పోస్టులు పెడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సద్విమర్శలు చేయాలి.. కానీ అబద్ధపు ప్రచారాలు వద్దని హితవు పలికారు. ప్రతి అంశంలోనూ సాక్షి, వైసీపీలు గోతికాడ నక్కలులాగా ఎదురుచూస్తున్నాయని ఎద్దేవా చేశారు. చాలా సెన్సిటీవ్ అంశాలకి సంబంధించి వైసీపీ, సాక్షి మీడియా తప్పుడు వార్తలు రాయడంపైన తాము చర్చించామని పేర్కొన్నారు. తప్పుడు వార్తలు రాస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు.

## భూపాలపల్లి జిల్లాలో భారీ సుడిగాలులు

**- గాలుల బీభత్సానికి నేలకొరిగిన పంటలు**

**జయశంకర్ భూపాలపల్లి,నవంబర్5( వెలుతురు):**
జిల్లాలో భారీ సుడిగాలులు బీభత్సం సృష్టించాయి. పలిమెల మండలంలోని లెంకలగడ్డలో గోదావరి పరివాహక అటవీ ప్రాంతంలో సుడిగాలుల ఏర్పడడంతో భారీగా చెట్లు ,మిర్చి, పత్తి పంటలు నెలకొరిగాయి. గత సంవత్సరం సెప్టెంబర్ నుండి ఇప్పటి వరకు మూడు సార్లు ప్రకృతి విలయతాండవం చేయడం సంచలనంగా మారింది. అయితే గత సంవత్సరం సెప్టెంబర్, డిసెంబర్ నెలల్లో ములుగు జిల్లా మేడారం అటవీ ప్రాంతంలో బీభత్సం చోటు చేసుకోగా తాజాగా లెంకలగడ్డ అటవీ ప్రాంతంలో ప్రళయం సంభవించడం గమనార్హం. మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల మధ్య ఏర్పడిన వాటర్ స్పౌట్ ఉత్తర దిశ నుండి దక్షిణం వైపు ప్రయాణం చేసింది. దాదాపు 60 మీటర్ల వెడల్పుతో 3 కిలో మీటర్ల పొడవున సుడిగాలులు బీభత్సం సృష్టించాయి. అయితే లెంకలగడ్డ అటవీ ప్రాంతంలో వచ్చిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల కొంతమంది రైతులు ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు. వ్యవసాయ అవసరాల కోసం మోటార్లను తరలిస్తున్న ఎద్దుల బండి కూడా సుడిగాలుల ఉధృతికి కొట్టుకపోయింది. దీంతో ఎడ్ల బండిలో తీసుకెల్తున్న వ్యవసాయ పనిముట్లన్ని తునాతునకలు అయ్యాయి.. వ్యవసాయ పనుల్లో నిమగ్నం అయిన కొంతమంది రైతులు వాటర్ స్పౌట్ కారణంగా పలుమార్లు గాల్లోకి లేవగా గురత్వాకర్షణ శక్తి వల్ల తిరిగి నేలపై పడిపోయారు. ఇక్కడే ఉన్నట్టయితే ప్రాణాలు పోయేలా ఉందని గమనించిన రైతులు రాత్రి వరకూ ఇండ్లకు చేరుకుని భిక్కుభిక్కుమంటూ కాలం వెల్లదీశారు. లెంకలగడ్డ అటవీ ప్రాంతంలో సంభవించిన వాటర్ స్పౌట్ ప్రభావంతో సుమారు 200 చిన్న,పెద్ద చెట్లు నేలకొరిగాయని తెలిపారు. లెంకలగడ్డ అటవీ ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న వ్యవసాయ భూముల్లోని 10 ఎకరాల్లో మిర్చి, పత్తి పంటలు కూడా నాశనం అయ్యాయి. తాము తీవ్రంగా నష్టపోయామని , ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థుల కుటుంబాన్ని ఆదుకుంటాం

**- ప్రమాద బాధితులతో సిఎంను కలుస్తా**

**- పరిహారం చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే**

**వికారాబాద్,నవంబర్5( వెలుతురు):**
బస్సు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు. త్వరలోనే బాధితులతో సిఎం రేవంత్‌ను కలిసి చర్చిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ. 7 లక్షల చొప్పున మొత్తం రూ. 42 లక్షలు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ వారి గ్రామాలకు వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. చేవెళ్ల మండలం మీర్జాపూర్ వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే చెక్కులను అందించారు. యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన కురుగుంట లక్ష్మి, బందెప్ప దంపతులు, లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన విద్యార్థిని అఖిలారెడ్డి, పేర్ కంపల్లి గ్రామానికి చెందిన సాయి ప్రియ, నందిని, తనూష ప్రమాదంలో మరణించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హాజీపూర్ గ్రామానికి చెందిన కురుగుంట బందప్ప, లక్ష్మి దంపతులు అక్కడికక్కడే మరణించారు. వాళ్ల పిల్లలు శివలీల, భవానీ అనాథలు కావడంతో వారికి తన సొంత డబ్బులతో ఇల్లు కట్టిస్తానని, వారి పూర్తి బాధ్యతను ప్రభుత్వమే చూసుకుంటుందన్నారు. త్వరలోనే వారిని సీఎం రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్తానని చెప్పారు. లక్ష్మీనారాయణపూర్, పేరుకంపల్లిలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ఆర్థిక సహాయం చేయడంతో పాటు, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత ఉన్నారు.

## బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు

**మండిపడ్డ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్**

**హైదరాబాద్,నవంబర్5( వెలుతురు):**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా తనపై బీఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు చేస్తోందని కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు తనపై తప్పుడు నిందలు వేస్తూ, అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ప్రజలు దొంగ సర్వేలను నమ్మరని పేర్కొన్నారు. ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉన్నానని, గతంలో ఓటమి చెందినా ప్రజలతో మమేకం అయ్యానని నవీన్ యాదవ్ మాట్లాడారు. తాను చదువుకున్న వ్యక్తినని, ప్రజల కోసం నిజాయితీగా పని చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. గతంలో తమ గల్లీకి ఎమ్మెల్యే కూడా రాలేదని, ఇప్పుడు సీఎం వస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తనను కుడి భుజంగా భావించడం తమ అదృష్టమని ఆయన పేర్కొన్నారు. తన తండ్రి గతంలో కేసీఆర్‌కు సహాయం చేశారన్న నవీన్ యాదవ్, కేసీఆర్ తమ ఇంటికి వచ్చి సహాయం అడిగారని, శత్రువు ఇంటికి వచ్చినా సహాయం చేస్తామని నవీన్ యాదవ్ అన్నారు. 2018లో తనకు అవకాశం ఇవ్వకుండా బీఆర్ఎస్ అడ్డుకుందని ఆయన విమర్శించారు. తనపై వస్తున్న విమర్శలను పట్టించుకోనని, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఆధారంగా ఓట్లు అడగాలని ఆయన సూచించారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరో ఎన్‌కౌంటర్

**- ముగ్గురు మావోయిస్టుల హతం**

**ఖమ్మం,నవంబర్5( వెలుతురు):**
ఛత్తీస్‌గఢ్ – తెలంగాణ సరిహద్దు బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నారం, మారిమల్ల అడవుల్లో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఆ ప్రాంతంలోని మావోయిస్టులను భద్రతా దళాలు చుట్టుముట్టినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతమైనట్లు సమాచారం. భద్రతా దళాలు సంఘటనా స్థలంనుంచి పెద్ద సంఖ్యలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ఇంకా అదే ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే, మావోయిస్టుల మృతిపై పోలీసులు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

## హర్యానాలో ఓటుచోరీ ఆరోపణలు

**- రాహుల్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన ఎన్నికల సంఘం**

**- సర్‌కు అనుకూలమో.. వ్యతిరేకమో చెప్పాలని వ్యాఖ్య**




**న్యూఢిల్లీ,నవంబర్5( వెలుతురు):**
హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో తీర్పును బీజేపీ తారుమారు చేసిందని, 25 లక్షల ఓట్ల చోరీ జరిగిందని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది ఆయన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పేర్కొంది. హర్యానాలో ఓటర్ల జాబితాపై ఒక్క అప్పీల్ కూడా రాలేదని వివరించింది. హర్యానా ఎన్నికల ఫలితాన్ని బీజేపీ చోరీ చేసిందని, గెలుపు కోసం ఎన్నికల కమిషన్‌తో ఆ పార్టీ కుమ్మక్కయిందని రాహుల్ చేసిన ఆరోపణల నేపథ్యంలో ఈసీ తాజా వివరణ ఇచ్చింది. హర్యానాలో కాంగ్రెస్‌కు దక్కాల్సిన అద్భుత విజయాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవడం ద్వారా 'ఆపరేషన్ సర్కార్ చోరీ' జరిగిందని రాహుల్ ఆరోపించారు. ఎన్నికల కమిషనర్లు బీజేపీతో కుమ్మక్కయ్యారని అన్నారు. దీనిపై ఈసీ స్పందిస్తూ, 90 అసెంబ్లీ స్థానాలకు గాను కేవలం 22 ఎలక్షన్ పిటిషన్లు మాత్రమే హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నట్టు తెలిపింది. బూత్‌లలో ఉన్న కాంగ్రెస్ పోలింగ్ ఏజెంట్ల పాత్రను ఈసీ నిలదీసింది. ఆ పార్టీ పోలింగ్ ఏజెంట్లు ఏం చేస్తున్నట్టు? ఓటరు ఎవరైనా అప్పటికే ఓటు వేసినట్టు అనుమానం వచ్చినా, ఓటరు ఐడెంటిటీపై అనుమానం వచ్చినా అప్పుడే అభ్యంతరం వ్యక్తి చేసి ఉండొచ్చని పేర్కొంది. పౌరసత్వ వెరిఫికేషన్‌తో పాటు డూప్లికేట్లను, చనిపోయిన వారిని, చిరునామా మార్చుకున్న ఓటర్లను తొలగించేందుకు చేపట్టిన ఎస్ఐఆర్‌ను రాహుల్ గాంధీ సపోర్ట్ చేస్తున్నారా? వ్యతిరేకిస్తున్నారా? అని ఈసీ ప్రశ్నించింది. కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్లు ఎందుకు అభ్యంతరాలు లేవనెత్తలేదని ప్రశ్నించింది. ఒకే పేరు పదేపదే రాకుండా నిరోధించేందుకు రివిజన్ జరిగినప్పుడు కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్లు అభ్యంతరం చెప్పి ఉండవచ్చని పేర్కొంది. అక్టోబర్ 1 నుంచి అక్టోబర్ 15 వరకూ బిహార్‌లో ఎస్ఐఆర్ సమయంలో కూడా కాంగ్రెస్ ఎందుకు అప్పీల్ చేయలేకపోయిందో చెప్పాలని పేర్కొంది. హర్యానాలో 25 లక్షల ఓట్ల చోరీ జరిగిందని, టాప్-5 ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ విజయం సాధిస్తుందని చెప్పినప్పటికీ బీజేపీ గెలిచిందని న్యూఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాహుల్ తెలిపారు. ఒక నియోజకవర్గంలో ఒక ఫోటోతో వంద ఓట్లున్నాయని, అనేక బూతులలో ఫేక్ ఓట్లున్నాయని, అక్రమాలు బయటకు రావద్దని ఎన్నికల సంఘం సీసీటీవీ ఫుటేజ్‌ను డిలీట్ చేసిందని ఆరోపించారు. బ్రెజిలియన్ మోడల్, యూపీ బీజేపీ ఓటర్లు, డూప్లికేట్ ఓటర్లు, ఓటర్ల తొలగింపుతో హర్యానాలో గెలిచారని అన్నారు. యూపీ, హర్యానాలో వేల సంఖ్యల్లో డూప్లికేట్ ఓటర్లున్నారని, యూపీలో ఓటు వేసే వ్యక్తికి హర్యానాలో కూడా ఓటు ఉందని తెలిపారు. బిహార్‌లోనూ ఓట్ల చోరీ జరుగుతుందని, అక్కడ ఎన్నికల తరువాత ఓట్ల చోరీ అంశాన్ని బయటపెడతామని అన్నారు.

## పోక్సో కోర్టు సంచలన తీర్పు

**- మైనార్ బాలికపై పదేపదే అత్యాచారం**

**- నిందితుడికి సహకిరించిన బాలిక తల్లి**

**- ఇద్దిరికి 190 ఏళ్ల జైలుశిక్ష విధింపు**




తిరువనంతపురం,నవంబర్5( **వెలుతురు**):
కేరళలోని మంజేరిలోని ప్రత్యేక లైంగిక నేరాల నుంచి బాలల పరిరక్షణ కోర్టు సంచలన తీర్పునిచ్చింది. మైనర్ బాలికపై పదేపదే లైంగిక దాడికి పాల్పడినందుకు ఒక జంటకు చెరో 180 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. 2019 నుంచి 2021 మధ్యకాలంలో నిందితులైన మహిళ, ఆమె భర్త కలిసి దారుణానికి పాల్పడ్డారు. మొదటగా బాధితురాలి తల్లి తన భర్తను విడిచిపెట్టిన తర్వాత ఈ దారుణమైన కేసు వెలుగులోకి వచ్చింది. తిరువనంతపురంలో ఉన్నప్పుడు నిందితురాలు ఆమె భర్తతో పరిచయం పెంచుకుని ఆ తర్వాత తన చిన్న కుమార్తెతో సహా అతనితో పారిపోయింది. ఆ తర్వాత డిసెంబర్ 2019 –అక్టోబర్ 2021 మధ్య ఈ ముగ్గురూ పాలక్కాడ్, మలప్పురం జిల్లాల్లో అద్దె ఇళ్లలో నివసించారు. ఈ సమయంలోనే ఆ వ్యక్తి బాలికపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. తల్లి కేవలం ప్రేక్షకురాలుగా ఉండటమే కాకుండా.. ఈ నేరాలకు సహకరించినట్లు నిర్ధారణ అయింది. ప్రాసిక్యూటర్లు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆ మహిళ తన కుమార్తెకు బలవంతంగా మద్యం తాగించి, బెదిరింపులకు పాల్పడిందని.. అమ్మాయి మెదడులో చిప్ అమర్చారని, నువ్వు ఈ దారుణాన్ని ఎవరికైనా చెబితే తమకు తెలిసిపోతుందని ఆ బాలికను భయపెట్టినట్లు ప్రాసిక్యూషన్ తెలిపింది. దీనితో కోర్టు ఇద్దరికి చెరో 180 ఏళ్ల జైలు శిక్షతో పాటు.. ఇద్దరు దోషులకు చెరో రూ.11.75 లక్షల జరిమానా కూడా విధించింది. ఒకవేళ జరిమానా చెల్లించడంలో విఫలమైతే వారి జైలు శిక్షకు మరో 20 నెలలు చేరుతుందని వెల్లడించింది. కోర్టు ఈ శిక్షను పేర్కొంటూ.. చట్టంలోని వివిధ నేరాలకు గాను నిందితులు ఏకకాలంలో అనేక 40 ఏళ్ల శిక్షలను అనుభవించాలని ఆదేశించింది. దీని ద్వారా మొత్తం శిక్ష 180 సంవత్సరాలుగా మారింది. బాధితురాలికి మద్దతుగా, నిందితుల నుంచి వసూలు చేసిన జరిమానాలను ఆ బాలికకు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. అంతేకాకుండా ప్రభుత్వ సర్వైవర్ అసిస్టెన్స్ స్కీమ్ కింద ఆమెకు అదనపు ఆర్థిక సహాయం అందించాలని జిల్లా న్యాయ సేవల అథారిటీని ఆదేశించింది.

## కూతరు కులాంతర వివాహం

**- నమ్మించి కిడ్నాప్ చేయబోయిన తల్లిదండ్రులు**

**జగిత్యాల,నవంబర్5( వెలుతురు):**
వాళ్లిద్దరు మనస్ఫూర్తిగా ఒకరినొకరు ఇష్టపడ్డారు. ఆరేళ్ల ప్రేమలో ఉన్న వారు కులాంతర వివాహం చేసుకొని పెళ్లిబంధంతో ఒక్కటయ్యారు. అయితే ఇది నచ్చని వధువు తల్లిదండ్రులు కూతురిని నమ్మించి కిడ్నాప్‌కు ప్రయత్నించారు. వివరాల్లోకి వెళ్తే..జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లికి చెందిన మర్రి రాకేష్‌తో పెద్దపెల్లి జిల్లా పాలకుర్తికి చెందిన ప్రియాంక ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కాగా, కులాంతర వివాహానికి ప్రియాంక తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో వారు ఓ గుడిలో పెళ్లి చేసుకున్నారు. అయితే కొన్ని నెలల తర్వాత ప్రియాంకకు ఆమె తల్లి ఫోన్ చేసి మాట్లాడి కలిసిపోయినట్లు నటించారు. జరిగింది ఏదో జరిగిపోయిందని సొంతి ఊరికి రమ్మని నమ్మబలికారు. వారి మాటలు నమ్మి వెళ్లగా మార్గమధ్యంలో ప్రియాంకను ఆమె తల్లిదండ్రులు, బావ కిడ్నాప్ చేయడానికి యత్నించారు. ఎలాగోలా స్థానికుల సహాయంతో తప్పించుకున్న ప్రియాకం తల్లిదండ్రులపై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## గవర్నర్ జస్టిస్ నజీర్‌కు లా డాక్టరేట్

**- అభినందనలు తెలిపిన సిఎం చంద్రబాబు**



**అమరావతి,నవంబర్5( వెలుతురు):**
కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం నుంచి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రతిష్టాత్మక డాక్టర్ ఆఫ్ లాస్ డిగ్రీని అందుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ గౌరవం.. చట్టం, న్యాయం, ప్రజాసేవలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేసిన కృషిని ప్రతిబింబిస్తోందన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను సీఎం చంద్రబాబు అభినందనలతో ముంచెత్తారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఈ ఎక్స్ ఖాతాకు గవర్నర్ ఏపీ అంటూ ట్యాగ్ చేసి.. ఈ పోస్ట్ చేశారు. బుధవారం హుబ్లీలోని నవనగర్‌లో కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం.. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆ రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ చేతుల మీదగా డాక్టర్ ఆఫ్ లాస్ డిగ్రీని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో పాటు యూనివర్శిటీ అధికారులు పాల్గొన్నారు. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అబ్దుల్ నజీర్ పని చేశారు. ఆ పదవి నుంచి రిటైర్ అయిన తర్వాత ఏపీ గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ బాధ్యతలు చేపట్టారు.

## విశాఖలో ప్రతిష్టాత్మకంగా సిఐఐ సదస్సు

**- సమ్మిట్ ద్వారా 9.8 లక్షల కోట్ల పెట్టుబడుల రాక**

**- పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ఏర్పాట్లు పరిశీలించిన డోలా**



**విశాఖపట్నం,నవంబర్5( వెలుతురు):**
ఉద్యోగాల కల్పనకు కూటమి ప్రభుతం ప్రత్యేక చర్యలు చేపట్టిందని విశాఖపట్నం ఇన్‌ఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వ్యాఖ్యానించారు. ఎన్నికల మేనిఫెస్టోలో తాము ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాలని కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. విశాఖపట్నంలో సాంకేతిక రంగంలో పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నామనిమంత్రి డోలా స్పష్టం చేశారు. ఆర్థిక కేంద్రంగా విశాఖ అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించారు. బుధవారం ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌లో ఈనెల 14, 15వ తేదీల్లో జరిగే పార్టనర్‌షిప్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి డీబీవీ స్వామి పరిశీలించారు. పార్టనర్‌షిప్ సమ్మిట్ ద్వారా 9.8 లక్షల కోట్ల పెట్టుబడుల ఆహ్వానానికి అవకాశాలు ఉన్నాయని వివరించారు. భారీ పెట్టుబడులు, ఒప్పందాలకు విశాఖ వేదిక కాబోతోందని ఉద్ఘాటించారు. ఈ పార్టనర్‌షిప్ సమ్మిట్ ద్వారా సుమారు 410 ఒప్పందాలు జరుగుతాయని వెల్లడించారు. అలాగే, 7.5 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకెళు ్తందని నొక్కిచెప్పారు. భాగస్వామ్య సదస్సు సందర్భంగా ఒప్పందాలు, పరిశ్రమలకు శంకుస్థాపనలు కూడా జరుగుతాయని మంత్రి డోలా బాల వీరంజనేయ స్వామి పేర్కొన్నారు.మంత్రి వెంట ఎమ్మెల్యేలు వెలగపూడి, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణు కుమార్ రాజు, జిల్లా కలెక్టర్ అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడారు. ఈనెల 14, 15వ తేదీల్లో ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నంలో పార్టనర్‌షిప్ సమ్మిట్ జరుగుతుందని వివరించారు. ఈ భాగస్వామ్య సదస్సుకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు, కేంద్రమంత్రులతో సహా 20 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. మరోవైపు..విశాఖపట్నం కేజీహెచ్ ఆస్పత్రి నెఫ్రాలజీ విభాగంలో 9 హిమో డయాలసిస్ మిషన్లను మంత్రి డోలా బాల వీరంజనేయ స్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, కేజీహెచ్ వైద్యులు పాల్గొన్నారు. సీఎస్ఆర్‌లో భాగంగా ఎన్‌టీపీసీ రూ.2కోట్ల వ్యయంతో 9 హిమో డయాలసిస్‌లని సమకూర్చింది. నెఫ్రాలజీ విభాగానికి 9 హిమో డయాలసిస్ మిషన్లను సమకూర్చిన ఎన్‌టీపీసీకి మంత్రి డీబీవీ స్వామి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తోందని ఉద్ఘాటించారు. ప్రభుత్వ ఆస్పత్రులను తాము బలోపేతం చేస్తున్నామని నొక్కిచెప్పారు. సంజీవిని పేరుతో హెల్త్ రికార్డులను డిజిటలైజేషన్ చేస్తున్నామని వివరించారు. పైలట్ ప్రాజెక్టు కింద కుప్పంలో సంజీవిని ప్రాజెక్టును ప్రారంభించామని వెల్లడించారు. కేజీహెచ్‌లో నెఫ్రాలజీ విభాగం ఉత్తమ సేవలను అందిస్తుందని మంత్రి డోల బాలా వీరాంజనేయ స్వామి ప్రశంసించారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**- శ్రీకాకుళం విమెన్స్ కాలేజీలో అదనపు గదులకు ప్రారంభం**

**- విద్యార్థులతో ముచ్చటించిన కేంద్రమంత్రి రామ్మోహన్**







**శ్రీకాకుళం,నవంబర్5( వెలుతురు):**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆకాంక్షించారు. అందుకు వారికి తన సహకారం ఉంటుందని అన్నారు. బుధవారం శ్రీకాకుళం పట్టణంలో ఉమెన్స్ కళాశాలలో అదనపు భవనాల ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా కళాశాలలో తన తల్లి కూడా చదివారని తెలిపారు. స్టేట్‌లో అధికంగా ఈ మహిళా కళాశాలలో విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. రూ. 99 లక్షలతో 5 అదనపు తరగతి గదులు నిర్మించామని తెలిపారు. పిల్లల మైండ్ అభివృద్ధి చెందాలంటే అందరూ ఆటలు ఆడాలని కేంద్రమంత్రి అన్నారు. కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల నుంచి కోరుకునేది ఒక్కటే అని.. యూత్ అంతా రాణించాలని ఆకాంక్షించారు. పిల్లలంతా పెద్ద పెద్ద లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పిల్లలంతా చదువు సమయంలో చదువు పైనే దృష్టి పెట్టాలని సూచించారు. వేదిక ఎదురుగా విద్యార్థులతో కలిసి నేలపైన కూర్చుని మరీ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ముచ్చటించారు. అనంతరం కల్లేపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్రమంత్రి ప్రారంభించారు. కోతకు గురైన పెద్ద గనగళ్లవానిపేట వద్ద సముద్ర తీరాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పరిశీలించారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ బెదిరింపులు


- అభ్యర్థి నవీన్ యాదవ్ తీరుపై బిఆర్ఎస్ మండిపాటు
- ఈ బెదిరింపులు దేనికి సంకేతమన్న బాల్కా సుమన్




**హైదరాబాద్,నవంబర్5( వెలుతురు):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి బెదిరింపులకు పాల్పడుతున్నాడని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి మద్దతుతోనే ఆయన బెదిరింపులకు దిగుతున్నారని మండిపడ్డారు. ఈ బెదిరింపులు దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో శాంతి భద్రతలు క్షీణించాయని విమర్శించారు. పట్టపగలే హత్యలు, దోపిడీలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌లో చిన్న అవాంఛనీయ ఘటన జరగలేదని తెలిపారు. హైదరాబాద్‌లో బతుకుతున్న ప్రతి ఒక్కరూ హైదరాబాదీయులే అని.. వాళ్ల కాలికి ముళ్లు గుచ్చుకుంటే.. నా పంటితో తీస్తానని కేసీఆర్ సీఎం హోదాలో అన్నారని గుర్తుచేశారు. శాంతి భద్రతలు కఠినంగా అమలుచేశారని తెలిపారు. దీనివల్ల హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఐటీ రంగం విస్తరించిందని అన్నారు. కేసీఆర్ పాలనలో పారిశ్రామికరంగం, రియల్ ఎస్టేట్ రంగం పెరిగిందని తెలిపారు. కేసీఆర్ పాలనలో పెట్టుబడులకు తెలంగాణ గేట్‌వే ఆఫ్ ఇండియాగా ఉంటే.. కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ గన్ కల్చర్‌కు అడ్డగా మారిందని బాల్క సుమన్ విమర్శించారు. జూబ్లీహిల్స్ అనేది సంగమం లాంటి నియోజకవర్గమని బాల్క సుమన్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రవర్తన ఎలా ఉందో ఆలోచించుకోవాలని సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. హైదరాబాద్ ప్రగతి తెలంగాణ పురోగతికి దోహదపడిందని అన్నారు. హైదరరాబాద్ లో ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేసినందుకు .. 2018లో అత్యధిక సీట్లు వచ్చాయని తెలిపారు. రెండు సందర్భా ల్లో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మేయర్, డిప్యూటీ మేయర్ బీఆర్ఎస్ కైవసం చేసుకుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో తిరోగమన దిశగా కొనసాగుతోందని బాల్క సుమన్ విమర్శించారు. వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని అన్నారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతుంటే మంత్రి, ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో తిరగడం లేదని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు అన్నారని.. ఒక్క గ్యారంటీ కూడా అమలుకు నోచుకోలేదని తెలిపారు. రైతు డిక్లరేషన్ అన్నారని.. రైతులకు ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. నిరుద్యోగులపై లాఠీచార్జ్ చేశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. మంత్రివర్గం మొత్తం జూబ్లీహిల్స్‌లో దిగారని.. జూబ్లీహిల్స్‌ను రణరంగంగా మార్చేశారని అన్నారు. ఆడబిడ్డ కన్నీళ్లపై డ్రామా అని మంత్రులు మాట్లాడుతున్నారని.. గోపీనాథ్ కూతుళ్ల ప్రచారం చేస్తే వాళ్లపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.

# జిల్లాల పునర్ వ్యవస్థీకరణ

- మరోమారు కేబినేట్ కమిటీ భేటీ
- చంద్రబాబుకు తుది నివేదిక అందించే యత్నం




**అమరావతి,నవంబర్5( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణ పై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో సచివాలయంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రుల బృందం బుధవారం సమావేశమైంది. ఈ భేటీకి మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత పాల్గొన్నారు. వర్చువల్‌గా మంత్రి నారాయణ, సత్య కుమార్ యాదవ్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. ఈ నేపథ్యంలో గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై మంత్రులు మాట్లాడారు. జిల్లాల విభజన వల్ల ఉన్న ఇబ్బందులను తీరుస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు జీవోఎం ఏర్పాటు చేసి కార్యాచరణ చేపట్టారు. ఇప్పటికే జీఎంవో ప్రాథమికంగా ఇచ్చిన నివేదికపై కొన్ని మార్గదర్శకాలు సీఎం చంద్రబాబు ఇచ్చిన విషయం తెలిసిందే. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని ఇప్పటికే జీఎంవో నిర్ణయించింది. మంత్రుల బృందం సమావేశంలో చర్చించిన అంవాలతో తుది నివేదికను రూపొందించి సీఎం చంద్రబాబుకు మంత్రివర్గ ఉప సంఘం అందజేయనుంది. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే నివేదిక ఇచ్చేందుకు జీవోఎం ప్రయత్నిస్తోంది. ఈ నెల 10వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కీలక చర్చలు జరిపి మంత్రివర్గ ఉప సంఘం సిఫారసులకు ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి

# పత్తి కొనుగోళ్లలో సిసిఐ నిబంధనలు

- బిజెపి ఎంపి నగేశ్ ఇంటిని ముట్టడించిన బిఆర్ఎస్

**ఆదిలాబాద్,నవంబర్5( వెలుతురు):**
పత్తి కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ వైఖరిని నిరసిస్తూ బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన బీజేపీ ఎంపీ నగేష్ ఇంటి ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతలకు దారితీసింది. మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎంపీ నగేశ్ ఇంటి ముందు బైఠాయించారు. పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అక్కడి నుంచి తొలగించే ప్రయత్నం చేయడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఆందోళనకు దిగిన మాజీ మంత్రి తోపాటు బీఆర్ఎస్ నాయకులు పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ.. సీసీఐ తేమ పేరిట పత్తి కొనుగోళ్లను నిరాకరిస్తూ రైతులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. తేమతో సంబంధం లేకుండా సీసీఐ పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్షాలకు కారణంగా రైతులు పత్తి పంటను నష్టపోగా సీసీఐ పరిమితులు విధించడం సరికాదని అన్నారు. ఎకరాకు 7 క్వింటాళ్ల కాకుండా 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న పత్తికి సుంకం తగ్గించి కేంద్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని తీవ్రంగా ఖండించారు. ర్గ÷తుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి స్థాయికి దిగజారి మాట్లాడుతున్నారు

- జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణ రాజకీయ యవనికపై ఓ ముఖ్యమైన ఘట్టంగా మారనుంది
- కేసీఆర్ ను రక్షించేందుకే కేటీఆర్ ను రక్షించేందుకు బిజెపిని దెబ్బ కొట్టేందుకే రేవంత్ రెడ్డి లాలూచీ రాజకీయాలు చేస్తున్నారు
- బిజెపి సీనియర్ నేత ప్రకాశ్ రెడ్డి

**జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 05:**
జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణ రాజకీయ యవనికపై ఓ ముఖ్యమైన ఘట్టంగా మారనుందని బిజెపి సీనియర్ నేత ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం రోజున పత్రిక ప్రకటన విడుదల చేశారు. అందులో పేర్కొన్న విశేషాలు ఏమిటంటే... రాష్ట్రంలో ఓ దురదృష్టకరమైన పరిస్థితి నెలకొంది.. ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకోవడం.. ఇద్దరూ కలిసి బిజెపిని విమర్శించడం..జరుగుతోంది.. సీఎం రేవంత్ రెడ్డికి అవగాహనలేదు..రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నాడు.తెలంగాణ ప్రజలకు అబద్ధాలు చెబుతున్నాడు. ప్రజలను తప్పుబోవ పట్టిస్తున్నాడు. కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐ విచారణ కోరడంలోనూ అబద్ధాలే చెబుతున్నాడు. ప్రచారంలో భాగంగా కేంద్రం కేసీఆర్ ను కాపాడుతోంది. చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు చేసాడు.. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి స్థాయికి దిగజారి మాట్లాడారని భావిస్తున్నాను కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబందించి జీవో 104 ను 1/9/2025లో విడుదల చేసారు.. ఈ జీవోలో కాళేశ్వరం ప్రాజెక్టు గురించి చెప్పలేదు. కేవలం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిల గురించి సీబీఐ విచారణ కోరుతున్నట్లు చెప్పారు. ఇక రెండో, మూడో పేరాలో పీసీ ఘోష్ కమిటీ విచారణ గురించి చెప్పారు ఈ కమీషన్ మూడు బరాజ్ ల విషయంలో విచారణ పూర్తి చేసింది.. ఈ కమీషన్ విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించింది. ఈ విచారణతో పాటు డ్యాం సేఫ్టీ అథారిటీ రిపోర్టు ఆధారంగా సీబీఐ విచారణ అడుగుతున్నట్లు చెప్పారు.. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల కాదు.. రేవంత్ రెడ్డి చెప్పింది పచ్చి అబద్ధం.. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే దాని కింద 13



రిజర్వాయర్లు, 3 బ్యారేజీలు, ఇంకా కాలువలు.. ఈ ప్రాజెక్టు కోసం లక్ష కోట్ల అప్పును గత ప్రభుత్వం చేయడం జరిగింది. అందులో భాగంగా ఈ మూడు బ్యారేజీల ఖర్చు సుమారు 12వేల కోట్లు ఉండొచ్చు.. మరి మల్లన్న సాగర్ ఏమైంది..? కొండపోచమ్మ ఏమైంది..?బసవేశ్వర, సంగమేశ్వర ఏమైంది..? మొత్తం కాళేశ్వరంపై విచారణ అంటే ఇవన్నీ వస్తాయి.. అసలు అవినీతి మూడు బ్యారేజీల్లోనే జరిగిందా..? లేదంటే మొత్తం ప్రాజెక్టులో జరిగిందా..? మరి ఎవరిని కాపాడేందుకు.. కేవలం మూడు బ్యారేజీల్లోనే సీబీఐ విచారణను సీఎం కోరుతున్నారని తెలంగాణ బిజెపి తరఫున డిమాండ్ చేస్తున్నాను.. కేసీఆర్ ను కాపాడేందుకే.. నీవు ఇలా చేస్తున్నావు.. గతంలో ఓటుకు నోటు కేసును ట్రయల్ కు రాకుండా 9 ఏండ్ల పాటు కేసీఆర్.. రేవంత్ రెడ్డిని కాపాడాడు.. ఇప్పుడు ఆ విశ్వాసంతో నువ్వు కేసీఆర్ ను కాపాడుతున్నావు. అదీ మీ ఇద్దరి మధ్య అండర్ స్టాండింగ్ తోనే జరుగుతోంది. తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే రెండో అంశం ఏమిటంటే.. ఈ పీసీ ఘోష్ కమీషన్ నివేదికపై మిత్రులు కేటీఆర్, హరీశ్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు పీసీఘోష్ కమీషన్ ఆధారంగా ఎలాంటి చర్యలు చేపట్టొద్దని స్టే ఇచ్చింది.. ఆ స్టే కంటిన్యూ అవుతోంది.. కేసు ఇంకా ముగియలేదు.. ఈ కేసు విషయంలో పూర్తి తీర్పు రాకమందే.. జీవోలో కమిషన్ రిపోర్టును ఎందుకు మెన్షన్ చేసారు..? జీవోలో పెట్టారంటే కేసు క్లియర్ చేయాలి.. కానీ కోర్టులో క్లియర్ చేయకుండా కేసీఆర్ అండ్ వారి కుటుంబాన్ని కాపాడేందుకే జీవో 104లో ఘోష్ కమిషన్ ను రిఫర్ చేసారు.. ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి ఇవ్వలేదు.. ఫార్ములా ఈ రేసు కేసులో గవర్నర్ గారి దగ్గర నుంచి ఇంకా సమాచారం రాలేదు అన్నారు.. గవర్నర్ గనుక మూడు నెలలైనా నిర్ణయం తీసుకోకపోతే.. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా నిర్ణయం తీసుకోవచ్చని కోర్టు తీర్పు చెప్పింది కదా.. కేసీఆర్ ను రక్షించేందుకే .. కేటీఆర్ ను రక్షించేందుకే ఈ కాలయాపన బిజెపిని దెబ్బ కొట్టేందుకే మీరు లాలూచీ రాజకీయాలు చేస్తున్నారు.. మీ మధ్యలో ఇంకా ఏమైనా లావాదేవీలు కుదిరాయేమో తెలియదు.. ఆయన కబ్జా పెట్టిన భూములు మీకేమైనా ఇచ్చిండా..?ఆయన దోచుకున్న డబ్బు మీకేమైనా పంచిండా? లెక్కలు తెలియదు.. కానీ మీ ఇద్దరి మధ్యపూర్తి అవగాహన ఉంది కాబట్టే ఈ పని చేస్తున్నారు.. గతంలో 2023 కంటే ముందు రేవంత్ రెడ్డి గురువు రాహుల్ గాంధీ పాలమూరు మీటింగ్ లో లక్షకోట్ల అవినీతి జరిగింది.. బీఆర్ఎస్ పాలనలో జరిగిన ఈ అవినీతిలో ప్రతి రూపాయిని కక్కిస్తా అన్నారు.. మరి రేవంత్ రెడ్డి ఒక్క రూపాయి అయినా కక్కించావా..? ఎందుకు కక్కించలేదు..? తెలంగాణ బిజెపి తరఫున 10 ప్రభుత్వ భూముల కబ్జా వివరాలను అందించాం.. గుట్టల బేగం పేటలో 53 ఎకరాలు,కోకాపేటలో భూ కబ్జాలు,మియాపూర్ భూ కబ్జా..వివరాలు ఇస్తే ఎవరిని కాపాడేందుకు ఇంతవరకు చర్యలు తీసుకోలేదు..? హెటిరో సంస్థకు భూకేటాయింపును తప్పుబట్టి.. అధికారంలోకి రాగానే రద్దు చేసి.. ఇప్పుడు మళ్లీ అదే సంస్థకు కట్టబెట్టారు.. ఎందుకు రేవంత్ రెడ్డీ ..? మీ అవినీతి కుంభకోణాల కోసం.. మీ అవినీతి డబ్బు కోసం..డబ్బు సంచులు ఢిల్లీకి మోయడం వకోసం..మీరు చేస్తున్న తప్పుడు ప్రచారం ఇది.. ధరణితో లక్షల ఎకరాలు మాయమయ్యామని చెప్పావు.,. మరి ఏమన్నా దొరకబట్టినవా..? ఒక్క ఎకరా వెనక్కి తీసుకోలే.. ఒక్క పైసా వెనక్కి తీసుకోలే.. మీ రెండు పార్టీల లావాదేవీలు.. లాలూచీలు బయటకు రాకుండా బిజెపి మీద బట్టకాల్చి మీదేస్తున్నారు.. మీ ఇద్దరి అవగాహనతోనే ఈ ఉప ఎన్నిక జరుగుతోంది..

# ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

- రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం
- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

**అమరావతి,నవంబర్5( వెలుతురు):**
ఈసారి ఖరీఫ్ మాసానికి 51 లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యం కొనేందుకు సిద్ధం అయ్యామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అంటే రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం అయినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమైన సంస్కరణ చేశామని.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో రైతులను ఆదుకోవాలని నిర్ణయించామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అనేక సందర్భాల్లో ఏ విధంగా దళారులను ప్రోత్సహించినా పరిస్థితులను మార్చేందుకు కృషి చేశామన్నారు. రైతులతో మాట్లాడి ఈ పరిస్థితుల్లో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు. తేమ శాతంలో పారదర్శకత లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడేవారన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను.. 6 కోట్ల గోతాలను కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కొన్ని సందర్భాలలో 6 నెలలు నుంచి 9 నెలల వరకు బకాయిలు ఇవ్వలేదని గుర్తుచేశారు. దాదాపు రూ.1670 కోట్ల బకాయిలు గత ప్రభుత్వం వదిలి వెళ్ళిందని విమర్శించారు. దాదాపు 87 శాతం ధాన్యం కొనుగోలు డబ్బులు 48 గంటల్లో ఇచ్చామని తెలిపారు. ఈ సారి 24 గంటల్లోనే పేమెంట్ చేసేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఉదయం, 12 గంటలకు, 2 గంటలకు, 4 గంటలకు, 7 గంటలకు ధాన్యం అమ్మినా రోజు వారికి పేమెంట్ చేస్తున్నామని.. అంటే కేవలం 2 గంటల్లోనే



డబ్బు చెల్లిస్తామన్నారు. సెలవు రోజుల్లో మాత్రం తదుపరి రోజు చెల్లిస్తామని మంత్రి చెప్పారు. మాయిశ్చర్ రీడింగ్ విషయంలో బ్లూ టూత్ ద్వారా లెక్కించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సప్ ద్వారా ధాన్యం కొనుగోలుకు అవకాశం ఇస్తున్నామని... ఈ సీజన్‌లో రైతులు ఇప్పటికే ఈ సౌలభ్యాన్ని వాడుతున్నారని మంత్రి తెలిపారు. నవంబర్‌లో 11 లక్షలు, డిసెంబర్‌లో 25 లక్షలు, జనవరిలో 8 లక్షలు, ఫిబ్రవరిలో 3 లక్షలు, మార్చిలో మరో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధం అవుతున్నట్లు వెల్లడించారు. జనవరి నుంచి జిల్లా హెడ్ క్వార్టర్‌లలో గోధుమ కేజీ 18 రూపాయలకు అందించాలని చూస్తున్నట్లు తెలిపారు. దీపం 2 పథకం విషయంలో నవంబర్ 30 వరకు 3వ విడత కొనసాగుతుందని స్పష్టం చేశారు. మొంథా తుఫాను బాధితులకు పౌరసరఫరాల శాఖ నిత్యావసరాలు అందించిందన్నారు. ఇప్పటికే స్మార్ట్ కార్డ్‌లు 92 శాతం పంపిణీ పూర్తి అయిందని అన్నారు. నెలాఖరున మిగిలిన కార్డులు వెనక్కి తీసుకుని... మనమిత్ర యాప్ ద్వారా కోరిన వారికి పరిశీలించి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కౌలు రైతులకు 50 వేలు టారపాలిన్‌లు ఉచితంగా అందిస్తామని మంత్రి అన్నారు. చాలా జిల్లాల్లో ఈ క్రాప్ పూర్తి అయిందని.. అసలు గతంలో వారు ఎంతమంది దగ్గర నుంచి కొనుగోలు చేశారో ఆ పార్టీ నేత చెప్పాలని డిమాండ్ చేశారు. 39 లక్షల 51 వేల ఎకరాలు ధాన్యం కొనుగోలు ఈ క్రాప్ కింద నమోదు అయినట్లు తెలిపారు. 85 లక్షల మెట్రిక్ టన్నులు క్రాప్ వస్తుందని భావిస్తున్నామన్నారు. పంట నష్టం నమోదు చేసి అందించినప్పుడు ధాన్యం కొనుగోలు చేయరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నూటికి నూరు శాతం ఈ క్రాప్‌లో నమోదు అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. తమవి కాని ఆస్తులు రేషన్ కార్డు జారీలో చూపిస్తున్న మాట నిజమే అని అదంతా లెగసీ వల్ల వచ్చిందని.. దీనిపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కందిపప్పు విషయంలో ప్రైస్ ఇంటర్వెన్షన్ అవసరం లేదని భావిస్తున్నామన్నారు. గోధుమ 1 కేజీ కుటుంబానికి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పీడీఎస్ రైస్ విషయంలో 5 నిముషాల్లో నిర్ధారణ చేసి సీజ్ చేసే అవకాశం ఉంటుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి సందడి

- సముద్రతీరాలు, నదీతీరాల్లో పుణ్యస్నానాలు
- ఆలయాల్లో శైవరాధన..కార్తీక దీపాల వెలిగింపు

**హైదరాబాద్/విజయవాడ,నవంబర్5( వెలుతురు):**
తెలుగు రాష్ట్రాల్లో కార్తీకపౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునే సముద్ర, నదీస్నానాలు ఆచరించారు. దగ్గరలోని ఆలయాలకు వెళ్లి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదావరి, కృష్ణానదుల్లో స్నానం చేయడంతో పాటు, తీరప్రాంతాల్లో ఆలయాల్లో సందడి నెలకొంది. ఇకపోతే శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు జరిగాయి. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపారాధన చేసి, అరటి డొప్పలలో దీపాలు వెలిగించి నదిలో వదిలారు. భక్తులు దానధర్మాలు, నదీ స్నానాలు చేసారు. శ్రీశైలంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా మల్లన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండే పాతాళగంగలో పుణ్య స్థానాలు ఆచరించి స్వామిఅమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. స్వామిఅమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం, ప్రత్యేక దర్శాన్నికి 2 గంటల సమయం పట్టింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా శైవక్షేత్రాలకు పోటెత్తిన



భక్తులు.. ఆలయాల్లో దీపాలు వెలిగించి, పూజలు, అభిషేకాలు చేసారు. వరంగల్ వేయిస్తంబాల దేవాలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, రామప్ప దేవాలయం, కురవి వీరభద్రస్వామి, పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ కొనసాగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు జరిగాయి. యాదాద్రి లక్ష్మీనరసింహుడి క్షేత్రంలో భక్తుల రద్దీ కనిపించింది. స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తులతో శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. శివనామస్మరణంతో శివాలయాలు మారుమోగాయి. తెల్లవారుజాము నుండే అలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించి, భక్తులు ప్రత్యేక అభిషేకాలు చేసారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారి దర్శనానికి బారులు తీరారు. బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, ఝూరాసంగం కేతకి సంగమేశ్వర, సంగారెడ్డి సోమేశ్వర ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా భద్రాచలం వద్ద గోదావరి నదిలో భక్తుల పుణ్య స్నానాలు ఆచరించారు. కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేసారు. మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో శివాలయాలు కిటకిట లాడాయి. తెల్లవారుజాము నుంచి భక్తులు కార్తీక దీపాలు వెలిగించి, పూజలు చేస్తున్నారు. ధర్మపురి,బాసర, కాళేశ్వరంల వద్ద గోదావరి స్నానాలకు భక్తుల రద్దీ పెరిగింది. అనంతరం ఆలాయాల్లో దీపారాధాన చేపట్టారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్ గూడా డివిజన్ శ్రీ కృష్ణ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్..







**జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 05:**
యూసఫ్ గూడా డివిజన్ లోని వెంకటగిరి వాటర్ , కృష్ణ నగర్ బి – బ్లాక్ , యూసుఫ్ గూడ చెక్ పోస్ట్ వరకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, శివసేన రెడ్డి స్థానిక నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు.. ఒక్కో ఓటరు తో ఆప్యాయంగా మాట్లాడుతూ నవీన్ యాదవ్ కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.. అనంతరం యూసుఫ్ గూడా డివిజన్ లోని శ్రీ కృష్ణ నగర్ లో స్థానిక నాయకులతో కలిసి పిల్లి పద్మ ఆంజనేయులు యాదవ్ నివాసంలో ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, శివసేన రెడ్డి భోజనం చేశారు.. ప్రభుత్వం నుండి అందిస్తున్న సన్న బియ్యం వస్తున్నాయా అని లబ్ధిదారులతో మాట్లాడారు.. గతంలో రేషన్ ద్వారా వచ్చే బియ్యం తినలేకుండా ఉండేవని.. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం చాలా బాగున్నాయన్న ఇంటి యజమాని.. తాము చాల సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నామని ప్రభుత్వం రాగానే రేషన్ కార్డులు పంపిణీ చేసిందని సంతోషాన్ని వ్యక్తం చేసిన ఇంటి యజమాని పిల్లి పద్మ .. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తుందని,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తుందని వెల్లడించారు.. సన్న బియ్యం వడ్డించి భోజనానికి ఆహ్వానించిన పిల్లి పద్మ కు ధన్యవాదాలు తెలిపారు..



జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళ్రావు నగర్ డివిజన్ జవహర్ నగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 05:



జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని యూసఫ్ గూడ వెంకటగిరిలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న కొండ సురేఖ, ఈ సందర్భంగా కాంగ్రెస్? అభ్యర్థి నవీన్? యాదవ్? కు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు.

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 05:

# ప్రతి హామీ నెరవేర్చుతాం ఆందోళన వద్దు

**- ఓర్వలేకే మాపై ప్రతిపక్షాల విమర్శలు**

**- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీధర్ బాబు**





**జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 05:**
ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చుతామని, ప్రతి పక్షాల మాటలు నమ్మి ఆందోళనకు గురి కావొద్దని ప్రజలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి... అత్యధిక మెజార్టీతో నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరుతూ బుధవారం ఎల్లారెడ్డి గూడ, కమలాపురి కాలనీ, ఇమాంగూడ, జయప్రకాష్ నగర్, తవాక్కల్ నగర్, అలీ నగర్ తదితర ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఇంటింటికి తిరిగి వివరించారు. తొమ్మిదేళ్ల పాలనలో నిరుద్యోగులను గాలికొదిలేసిన బీఆర్ఎస్ నేతలు ఈ ఉప ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. మా అభివృద్ధి, సంక్షేమ పథకాలు లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతుంటే, అది చూసి ఓర్వలేకే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మాపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి అజెండాగా ముందుకు సాగుతున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు.. రేంవత్ రెడ్డితోనే సాధ్యం

**- జూబ్లీహిల్స్ఉప ఎన్నికలోనూ బీఆర్ఎస్ కు ప్రజలు మరోసారి బుద్ధి చెప్పుతారు**

**- బీఆర్ఎస్ పార్టీ నేతలు పగటి కలలు కంటున్నారు**

**- బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు**

**- ఎన్నికల ప్రచారంలో మంత్రి జూపల్లి కృష్ణారావు**

**జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 05:**
ప్రజల అకాంక్షలను అనుగుణంగా సీయం రేవంత్ రెడ్డి పరిపాలన కోనసాగిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కోనసాగాలంటే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో





మంత్రి జూపల్లి కృష్ణారావు తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఉప ఎన్నికపై ప్రత్యేక దృష్టి సారించిన జూపల్లి... కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎర్రగడ్డ డివిజన్ లో బోరబండలోని సాయిబాబా నగర్ లో బుధవారం నవీన్ యాదవ్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వృద్దులను, మహిళలను అప్యాయంగా పలుకరిస్తూ... అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ... హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్ని ఇబ్బందులు ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు. ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు పగటి కలలు కంటున్నారని, కేటీఆర్ కు కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు లేదని, అడ్డగోలుగా రాష్ట్రాన్ని నిలువునా దోచుకుని బాకీ కార్డు పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ఖజానాను లూటీ చేసిన కేసీఆర్ కుటుంబమే రౌడీ కుటుంబమని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తే.. పునీతులా.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికల బరిలో ఉంటే రౌడీ షీటర్లు అంటారా అని నిలదీశారు. దోచుకున్న డబ్బుతో విచ్చలవిడిగా ఎ న్నికల్లో ఖర్చు చేస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రజా వ్యతిరేఖ బీఆర్ఎస్ పార్టీని అడుగడుగునా నిలదీయాలని కోరారు. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం నవీన్ యాదవ్‌కే ఓటు వేయాలి

## - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 05:**
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడ ఎల్.ఎన్.నగర్‌లో బుధవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దళిత నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇది దొరల సర్కారు కాదు, ప్రజల సంక్షేమానికి అంకితమైన ప్రజా ప్రభుత్వం" అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి వర్గం, ప్రతి కుటుంబం అభివృద్ధి ఫలాలు పొందుతున్నాయని తెలిపారు. మూడు సార్లు బీజేపీని, రెండు సార్లు బీఆర్ఎస్‌ను గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలు, ఒక్కసారి ఆలోచించాలన్నారు. "పది ఏళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, మున్సిపల్ శాఖామంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. స్లమ్ ప్రాంతాల పరిస్థితి ఎంత దారుణంగా మారిందో ప్రజలే సాక్ష్యం అన్నారు. ఇప్పుడా పార్టీ తిరిగి వస్తే ఏమి చేస్తుంది? అని మీరే ప్రశ్నించాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు.బీఆర్ఎస్, బీజేపీ రెండూ కలిసి కాంగ్రెస్‌ను





అడ్డుకోవడానికి కుట్రలు పన్ని చూస్తున్నాయని, ఎన్నికలో వారికి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

అభివృద్ధి కి కేరాఫ్ జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ లో ఇప్పటివరకు దాదాపు రూ.400 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టాం. పేదలస్వప్నం 'ఇందిరమ్మ ఇల్లు' పథకాన్ని వేగవంతం చేసాం. సీఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు గృహనిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ నియోజకవర్గానికి అధికంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించారని" గుర్తుచేశారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించే దిశగా చర్యలు జరుగుతున్నాయని వివరించారు. మహిళల స్వయం సహాయక సంఘాల బలోపేతంతో ఆర్థిక స్వావలంబనను కల్పిస్తున్నామని తెలిపారు. "బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అనుభవించిన అవినీతి, అహంకారం ఇక మళ్లీ తిరిగి రావు. మా కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం, నిబద్ధత, అభివృద్ధి అనే మూడు స్తంభాలపై నిలుస్తుంది" అని అన్నారు. "జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలే న్యాయనిర్ణేతలు. అభివృద్ధికి ఓటేయండి – విధ్వంసానికి కాదు. నవీన్ యాదవ్ విజయం అంటే ప్రజల గెలుపు." అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.

# పేదల కడుపు నింపడం మాకు గొప్ప విషయమే కేటీఆర్

**- మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది**

**- అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది**

**- మూడు దశాబ్దాల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ చేసినా మొదటి ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం**

**- జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం**

**- దళిత ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి**

**జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 05:**
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేసినందుకు కృతజ్ఞతగా వెంగళరావు నగర్ డివిజన్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా దళిత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథిగా మంత్రులు వాకిటి శ్రీహరి,తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్



హాజరయ్యారు.ఈ సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ అంబేద్కర్ ఇచ్చిన వజ్రాయధం ఓటని,ఆ ప్రాంత ప్రజల అభివృద్ధి గురించి ఆలోచించే వారికి ఓటు వేస్తేనే అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కుకు విలువ ఉంటుందని తెలిపారు.బి.ఆర్.ఎస్ కి 3పర్యాయాలు అధికారం ఇచ్చిన తరువాత కూడ ఈ ప్రాంతంలో మురికి కాలువలు, హై టెన్షన్ వైర్లు,తాగునీటి సమస్యలు ఎందుకు ఉన్నాయో ఒకసారి ప్రజలు



ఆలోచించాలన్నారు.10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఈప్రాంత అభివృద్ధికి బి.ఆర్.ఎస్ పార్టీ ఏం చేసిందని, ఇప్పుడు ఏదో చేస్తామని మాయమాటలు చెప్తున్నారని,ఈ మాయమాటలు చెల్లుబాటు అయ్యే రోజులు ఎప్పుడో పోయాయని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులను దుయ్యబట్టారు. కాంగ్రెస్ తోనే జూబ్లీహిల్స్ అభివృద్ధి సాధ్యమని, ఇప్పటికే జూబ్లీహిల్స్ లో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని గుర్తు చేశారు.గతంలో బి.ఆర్.ఎస్ పార్టీ వరి వేస్తే ఉరి అనింది కానీ కాంగ్రెస్ పార్టీ వరి వేస్తే సిరి అని గుర్తిస్తూ వరి పంటకు 2300 రూపాయలు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ ఇచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు.ప్రతి పేదవాడికి 6కిలోల చొప్పున సన్నబియ్యం ఇస్తున్నామని,10 ఏళ్లలో బి.ఆర్.ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయకపోగా పేద ప్రజల కడుపు నింపడం కోసం కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న రేషన్ కార్డులు చూసి వారు చేయనిది మేము చేస్తున్నామని ఓర్వలేక అహంకార ధోరణితో కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు.ఇప్పటివరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దాదాపుగా 14వేల నూతన రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటుగా,అప్పటికే ఉన్న కొత్తగా 8వేల మందిని చేర్చడం జరిగిందన్నారు.ఈ నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపుగా 23,500 క్వింటాళ్ల సన్నబియ్యం పేదప్రజలకు సరఫరా చేశామన్నారు. దాదాపుగా 20వేల కుటుంబాలకు 1,14,206 పైగా గ్యాస్ సిలిండర్లు 500 కే ఇచ్చామన్నారు.దీంతో ప్రజలకు 3.6 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని తెలిపారు.25,925 కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్,మహిళా సాధికారతలో భాగంగా ఉచిత బస్ ప్రయాణం,ఆటో మొబైల్ వాహనాలు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ,పెట్రోల్ బంక్ నిర్వహణ మహిళా సంఘాలకు కేటాయించామన్నారు. బీద బడుగువర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,నేను ఈరోజు మంత్రి అయ్యానంటే అది కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యం అయిందని స్పష్టం చేశారు.అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఇందులో భాగంగానే రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కులగణన చేశామన్నారు,3దశాబ్దాల ఎస్సీల చిరకాల ఆకాంక్ష అయిన వర్గీకరణను అమలు చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు.నవీన్ యాదవ్ గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి బాధ్యత మేము తీసుకుంటామని 11 తేదీన జరిగే పోలింగ్ లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, మేడి పాపన్న,సతీష్ తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

## గర్ల్‌ఫ్రెండ్ మూవీ సంతృప్తిని ఇచ్చే సినిమా

### నిర్మాత అల్లు అరవింద్ కామెంట్స్

రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో, రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో రూపొందిన 'ది గర్ల్‌ఫ్రెండ్' ఈనెల 7న విడుదల కానుంది. అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై వస్తున్న ఈ చిత్రం ట్రైలర్ నుంచి మంచి హైప్ క్రియేట్ చేయడంతో సినిమాపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. సినిమా విడుదలకు మరో రెండు రోజుల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో తాజాగా బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. అల్లు అరవింద్ మాట్లాడుతూ.. పలు ఆసక్తికర అంశాలు పంచుకున్నారు. నేను చాలా సినిమాలు తీశాను, డబ్బులు సంపాదించాను. కానీ 'ది గర్ల్‌ఫ్రెండ్' మాత్రం తృప్తికోసం తీశాను అంటూ వ్యాఖ్యానించారు. 2021లో ఈ కథ విన్నప్పటి నుంచి సినిమా తీయాలని ఎదురుచూశాను. సమాజానికి బోల్డ్‌గా కొన్ని విషయాలు చెప్పాలనిపించింది. అందుకే ఈ సినిమా చేశాము. ఇది చాలా సున్నితమైన సబ్జెక్ట్. ప్రతి యువకుడు, యువతి తప్పకుండా చూడాల్సిన సినిమా ఇదని అన్నారు. ఇందులో ఎన్ని పాటలు ఉన్నాయి, ఎన్ని ÷టింగ్‌లు ఉన్నాయి, ఏం పంచ్‌లు ఉన్నాయనేది ఈ సినిమాకు వర్తించదని, 'మన ఇంట్లో ఆడవాళ్ల మనస్సుల్లో ఏమి కోరికలు, భావోద్వేగాలు ఉంటాయో ఈ సినిమా చూపిస్తుంది. కథ అతి సున్నితంగా మొదలై, అతి ఘాటుగా ముగుస్తుంది. చూసిన వారు ఈ సినిమాను మర్చిపోలేరు? ఈ కథ వెంటాడుతుంది. 'ది గర్ల్‌ఫ్రెండ్' కి తక్కువ రేటింగ్ ఇవ్వలేరు అంత సంతృప్తికరంగా ఉంటుంది సినిమా అని స్పష్టం చేశారు. ప్రస్తుతం అల్లు అరవింద్ కూడా ముందుకు వచ్చి చెప్పిన ఈ మాటలు ఇప్పుడు సినిమాపై మరింత బజ్ తీసుకొచ్చేలా ఉన్నాయి. ఇదిలా ఉంటే.. ఓ విలేఖరి ఇటీవల బండ్ల గణెశిష్ చేసిన కామెంట్స్ గురించి మాట్లాడాలి అని అడగగా.. నేను ఆయన గురించి మాట్లాడను నాకంటూ ఓ స్దాయి ఉంది అంటూ కౌంటర్ ఇచ్చారు.




## రజనీకాంత్ - కమలహాసన్ మల్టీ స్టార్ మూవీ



**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 5 :** మరోసారి రజనీకాంత్ కమల్ హాసన్ స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నట్లు కోలీవుడ్ టాక్ నడుస్తోంది.నవంబర్ 7న తన బర్త్డే సందర్భంగా రజనీకాంత్ మూవీ పై కమలహాసన్ నుంచి అఫీషియల్ అనౌన్స్మెంట్ రానున్నట్లు చెప్తున్నారు. రజనీకాంత్, కమలహాసన్ సినిమాకు దర్శకుడు ఎవరన్నది ఆసక్తికరంగా మారింది. తాజాగా మూవీకి జైలర్ ఫేమ్ నెల్సన్ డైరెక్టర్ గా కన్ఫామ్ అయినట్లు టాక్ వినిపిస్తుంది. ఈ సినిమాను కమలహాసన్ స్వయంగా నిర్మించబోతున్నారు.

## సుధీర్ బాబు "జటాధర " మూవీ రిలీజ్, ట్రైలర్ విడుదల.

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 5 :** సుధీర్ బాబు హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ జటాధర . ఈ సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెట్టబోతున్నారు బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా. వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వంలో మైథాలజికల్ యాక్షన్ త్రిల్లర్ గా తెరకెక్కింది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని నవంబర్ 7న తెలుగు, హిందీ భాషల్లో విడుదలకు సిద్ధమైంది. ఇప్పటికే రిలీజ్ చేసిన పోస్టర్లు , ట్రైలర్ ప్రేక్షకులకు ఆకట్టుకున్నాయి. తాజాగా చిత్ర బృందం రిలీజ్ ట్రైలర్ లాంచ్ చేసింది.ఒక నాస్తిక యువకుడు, ధనపిశాచి మధ్య జరిగే యుద్ధంగా ఈ చిత్రం తెరకెక్కినట్లు తెలుస్తోంది.




## పెద్దిలో చికిరి చికిరి స్టెప్పులు



రామ్ చరణ్ బుచ్చిబాబు సానా కాంబోలో వస్తున్న పెద్ది సినిమాపై ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. జాన్వీ కథానాయిక కాగా ఆస్కార్ విన్నర్ రెహామాన్ సంగీతం అందిస్తున్నాడు. అయితే.. ఈ సినిమా నుంచి అప్డేట్ ఎప్పుడు వస్తుందా అని మెగా అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ షాట్ వీడియో ప్రపంచ వ్యాప్తంగా తెగ వైరల్ అయింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శర వేగంగా జరుగుతుండగా ఇటీవలే శ్రీలంకలో ఓ పాట సైతం చిత్రీకరణ పూర్తి చేసుకుని టీం తిరిగి వచ్చింది. వచ్చే మార్చిలో ఈ మూవీ ప్రేక్షకులకు ఎదుటకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ చిత్రం నుంచి ఓక్కొక్కటిగా అప్డేట్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఈ సినిమా నుంచి పాట రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించిన డైరెక్టర్ బుచ్చి బాబు సానా పాటకు సంబంధించి బుధవారం చిన్న గ్లిమ్స్ రిలీజ్ చేసి నవంబర్ 7, శుక్రవారం రోజున పూర్తి పాటను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం బుచ్చిబాబు ఏకంగా ఈ సినిమా సంగీత దర్శకుడు రెహామాన్ నే రంగంలోకి దింపాడు. ఆయనతో తన ఫస్ట్ ఇంటరాక్షన్ గురించి వివరించి చివరకు ఈ సినిమా సాంగ్ సిట్యువేషన్ చెప్పి ఓ ట్యూన్ అడగడం అయన వెంటనే చికిరి చికిరి అంటూ ఓ ట్యూన్ ఇవ్వడం అంతా చకచకా జరిగిపోయినట్లు చూపించారు. చివర్లో పాట ట్యూన్‌కు తగ్గట్టు రామ్‌చరణ్ వేసిన స్టెప్స్ ను సైతం చూపించి ఒక్క సారిగా పాటపై హైప్ పెంచేశారు. ఈ వీడియో బయటకు వచ్చిన క్షణాల్లోనే రామ్ చరణ్ హుక్ స్టెప్ సోషల్ మీడియాను కమ్మేపింది. రామ్ చరణ్ , మెగా అభిమానులే కాక చాలామంది నెటిజన్లు సైతం ఈ వీడియోకు, ఆ స్టెప్పులకు ఫిదా అవుతున్నారు. రానున్న నెలరోజులు ఈ పాట ఇంటర్నెట్‌ను షేక్ చేస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎక్కడ చూసినా రామ్ చరణ్ స్టెప్పులే దర్శణమివడం గ్యారంటీ.


### మోహన్ లాల్ తనయుడు ప్రణవ్ లాల్ మూవీ డీఎస్ ఈరే

మలయాళ స్టార్ నటుడు మోహన్‌లాల్ కొడుకు ప్రణవ్ లాల్ చాలా రోజుల తర్వాత నటిస్తున్న తాజా చిత్రం 'డీయస్ ఈరే'. ఈ సినిమాకు బ్రహ్మయుగం దర్శకుడు రాహుల్ సదశివన్ దర్శకత్వం వహించగా మలయాళంలో ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఇదే చిత్రం తెలుగులో నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. మిస్టరీ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రాబోతుంది.

## మగాళ్లకు కూడా పీరియడ్స్ వస్తే బాధ తెలుస్తుంది

### *టీవీ షోలో రష్మిక మందన్న సంచలన కామెంట్స్*

ఈ ఏడాది ఇండియన్ సినీ పరిశ్రమలో రష్మిక మందన్నా సందడి ఎక్కువగా కనిపిస్తోంది. నెల, రెండు నెలల గ్యాప్‌లో ఓ సినిమా విడుదల చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇప్పటివరకు ఆమె నటించిన నాలుగు సినిమాలు థియేటర్లలో విడుదలై మంచి విజయాన్ని సాధించాయి. గత ఏడాది డిసెంబర్‌లో విడుదలైన 'పుష్ప 2' తో రష్మిక తన సత్తా చాటుకోగా, ఈ ఏడాది 'ఛావా', 'సికందర్', 'కుబేర', 'థామా' చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు రష్మిక నటించిన తాజా చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో రష్మిక పలు ప్రమోషనల్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది. షోలు, ఇంటర్వ్యూలలో పాల్గొంటూ అభిమానులను అలరిస్తోంది. తాజాగా ఆమె జగపతిబాబు హోస్ట్‌గా రన్ అవుతున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్ షోలో పాల్గొని సందడి చేసింది. ఈ సందర్భంగా రష్మిక తన చిన్ననాటి అనుభవాలను పంచుకుంటూ, స్కూల్ రోజుల్లో జరిగిన ఒక సంఘటనను గుర్తుచేసింది. జగపతిబాబు అడిగిన ప్రశ్నలకు రష్మిక ఇచ్చిన సరదా సమాధానాలు ప్రేక్షకులను అలరించాయి. అంతేకాకుండా, షోలో రష్మిక మహిళలకు సంబంధించిన సమస్యలపై మాట్లాడింది. 'మగాళ్లకు కూడా పీరియడ్స్ వస్తే బాగుండని అనిపించింది. ఆ సమయంలో మహిళలు ఎదుర్కొనే నొప్పి, బాధ ఎలా ఉంటుందో అబ్బాయిలు కూడా అనుభవిస్తే వారికి అర్థం అవుతుందని చెప్పి అందర్నీ ఆకట్టుకుంది. ఆమె మాటలకు జగపతిబాబు, ఆడియెన్స్ ఇద్దరూ చప్పట్లు కొట్టారు. ఇక రష్మిక నటించిన 'ది గర్ల్ ఫ్రెండ్' ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీగా తెరకెక్కింది. దీక్షిత్ శెట్టి హీరోగా నటించిన ఈ చిత్రానికి రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా, ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహరించారు. గీతా ఆర్ట్స్ సమర్పణలో రూపొందిన ఈ చిత్రంలో ప్రేమకథలోని కొత్త కోణాన్ని చూపించబోతున్నట్లు దర్శకుడు తెలిపారు. ఈ సినిమా చూసిన తర్వాత అమ్మాయిలు తమ లవర్స్ గురించి ఆలోచించేలా ఉంటుందని ఆయన చెప్పడం విశేషం. ప్రస్తుతం రష్మిక మందన్నా 'మైసా' అనే లేడీ ఓరియెంటెడ్ మూవీలో నటిస్తోంది. అదనంగా బాలీవుడ్‌లో ఒక కొత్త ప్రాజెక్ట్‌లోనూ భాగమవుతోంది. అంతేకాకుండా విజయ్ దేవరకొండతో కలిసి రాహుల్ సాంక్రిత్యాన్ దర్శకత్వంలో ఒక పీరియాడిక్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్‌లో నటిస్తోంది. పలు క్రేజీ ప్రాజెక్టులపై చర్చలు కొనసాగుతున్నాయని సినీ వర్గాల సమాచారం.



## రాహుల్ తాళి వ్యాఖ్యలపై దుమారం



అందాల రాక్షసి'తో హీరోగా, చి ల సౌ సినిమాతో దర్శకుడిగా మంచి పేరు సంపాదించుకున్న రాహుల్ రవీంద్రన్ ఇటీవల మంగళ సూత్రం విషయంలో చేసిన కామెంట్లు పెద్ద రచ్చ చేస్తున్నాయి. చూస్తూ ఉంటే సమస్య అంతకంతకు పెరిగేలానే ఉంది. ఇప్పటికే ఆయన భార్య, గాయని చిన్మయి తరుచూ పలు కామెంట్లతో నిత్యం వార్తల్లో నిలుస్తూ ఉన్న సంగతి తెలిసిందే. ఆ ఇష్యూలు అలా ఉండగానే ఇప్పుడు రాహుల్ మాట్లాడిన మాటలు పెద్ద దుమారమే రేపుతున్నాయి. గీతా ఆర్ట్స్ సమర్పణలో రష్మిక మందన్నా కథానాయికగా రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' మరో రెండు రోజుల్లో 7న) విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న రాహుల్, ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పెళ్లి తర్వాత మహిళలు తప్పనిసరిగా మంగళసూత్రం ధరించాలనే ఆచారాన్ని నేను సమర్థించను. అది పూర్తిగా నా భార్య చిన్మయి ఇష్టం. నేను ఎప్పుడూ ఆమెపై బలవంతం చేయలేదు. ఒక మహిళ మెడలో తాళి ఉంటేనే ఆమె పెళ్లయిందని ఎందుకు గుర్తించాలి? మగవాడికి అలాంటి గుర్తు ఉండదు కదా? ఇది లింగ వివక్షలోకి వస్తుంది. సమాన హక్కులు రావాలంటే ఇలాంటి పాత ఆచారాలను ప్రశ్నించాలని చెప్పారు. ఈ వ్యాఖ్యలు వైరల్ అవ్వడంతో సోషల్ మీడియాలో విపరీతమైన స్పందన వస్తోంది. కొంతమంది నెటిజన్లు రాహుల్-చిన్మయి దంపతులను తీవ్రంగా విమర్శిస్తున్నారు. నీ భార్య తాళి వేసుకోదు.. నువ్వు జంధ్యం వేసుకున్నావా?, హిందూ సంప్రదాయాలను ఎందుకు అవమానిస్తున్నావు? అంటూ కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు మాత్రం రాహుల్ అభిప్రాయాన్ని సమర్థిస్తూ.. ప్రతి ఒక్కరికీ తమ ఆలోచన స్వేచ్ఛ ఉంది. సమాజం మారాలంటే ఇలాంటి అభిప్రాయాలు రావాలి అని చెబుతున్నారు. ఇక చిన్మయి కూడా తన భర్తకు మద్దతుగా స్పందించింది. ఒక నెటిజన్ మంగళసూత్రం స్త్రీకి భద్రత ఇస్తుందని రాయగా, చిన్మయి సమాధానంగా.. మంగళసూత్రం లైంగిక దాడులు లేదా వేధింపులను ఆపలేదు. పుట్టిన పిల్లలపైనా దారుణాలు జరుగుతున్నాయి కదా అప్పుడు తాళి ఎలా రక్షిస్తుంది?అని కౌంటర్ ఇచ్చింది. ఈ వ్యాఖ్యలతో రాహుల్,చిన్మయి దంపతులపై సోషల్ మీడియాలో చర్చ కొనసాగుతోంది.

# మరికొంత తగ్గిన బంగారం వెండి

**హైదరాబాద్,నవంబర్5( వెలుతురు):**
డాలర్ బలపడుతున్న నేపథ్యంలో బంగారం ధరలు దిగొస్తున్నాయి. ఫెడ్ రేట్‌లో కోతపై కూడా ఆశలు సన్నగిల్లుతుండటంతో బంగారం రేటు నానాటికీ పడిపోతోంది. అంతర్జాతీయ ట్రెండ్స్‌ను ప్రతిఫలిస్తూ భారత్‌లో కూడా పసిడి ధరలు దిద్దుబాటుకు లోనవుతున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం బుధవారం ఉదయం 6.30 గంటల సమయంలో దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ. 1,22,540గా ఉంది. నిన్నటితో పోలిస్తే సుమారు రూ.800 మేర ధరలో కోత పడింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,12,450 వద్ద కొనసాగుతోంది. వెండి ధరల్లో కూడా భారీగా కోత పడింది. కిలో వెండి ధర రూ.3200 మేర తగ్గి రూ.1,50,900కు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఔన్స్ 24 క్యారెట్ బంగారం ధర 3,969 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక డాలర్ సూచీ 0.12 శాతం మేర పెరిగి 99.99కు చేరుకుంది. గత మూడు నెలల్లో ఇదే గరిష్ఠం. దీంతో, పసిడి, వెండి ధరలు దిగొస్తున్నాయి. ఈ వారమంతా బంగారం ధరల్లో దిద్దుబాట్లు తప్పవనేది మార్కెట్ వర్గాల అంచనా.

# యూపిలో పట్టాలు దాటుతుండగా ఘోరం

**- రైలు ఢీకొని నలుగురు యాత్రికుల దుర్మరణం**



**లక్నో,నవంబర్5( వెలుతురు):**
ఉత్తరప్రదేశ్‌లో రైలు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. మిర్జాపుర్‌లో బుధవారం రైల్వే పట్టాలు దాటుతున్న యాత్రికులను ఓ రైలు ఢీకొంది. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందినట్లు తెలుస్తోంది. కార్తిక పౌర్ణమి నేపథ్యంలో యాత్రికులు గంగానదిలో పవిత్ర స్నానాలు ఆచరించడానికి చోపాన్ ప్రాంతం నుంచి వారణాసికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. యాత్రికులు చోపాన్-ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ రైలులో చునార్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. అనంతరం వారు ప్లాట్‌ఫాం వైపు దిగకుండా మరోవైపు ఉన్న పట్టాలపై దిగారు. అక్కడి నుంచి ఎదురుగా ఉన్న ప్లాట్‌ఫాం పైకి వెళ్లడానికి ప్రయత్నిస్తున్న సమయంలో ట్రాక్ పైకి వచ్చిన హౌరా-కల్కా నేతాజీ ఎక్స్‌ప్రెస్ వారిని ఢీకొట్టింది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు.

# కర్నాటక రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

**- మృతులు సంగారెడ్డి జిల్లా వాసులుగా గుర్తింపు**



**సంగారెడ్డి,నవంబర్5( వెలుతురు):**
కర్ణాటకలోని హల్లిఖేడ్‌లో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వ్యాను, కారు ఢీకొన్న ఈ ఘటనలో నలుగురు తెలంగాణవాసులు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన నవీన్ (40), రాచప్ప (45), కాశీనాథ్ (60), నాగరాజు (40)గా గుర్తించారు. వీరంతా గానుగాపూర్ దత్తాత్రేయ ఆలయానికి వెళ్లి కారులో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది.

# సంగారెడ్డి జిల్లా వద్ద అదుపుతప్పిన బస్సు

**- బ్రేకులు ఫెయిల్ అయి విద్యుత్ స్తంభానికి ఢీ**

**- ప్రమాదం నుంచి బయటపడ్డ ప్రయాణికులు**

**సంగారెడ్డి,నవంబర్5( వెలుతురు):**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల బస్సు ప్రమాదం ఘటన ఎంతటి విషాదాన్ని నింపిందో అందరికీ తెలిసిందే. బస్సును టిప్పర్ లారీ ఢీకొట్టడంతో అందులోని కంకర బస్సులో పడి దాదాపు 19 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన మరువక ముందే మరో ప్రమాదం చోటు చేసుకుంది. సంగారెడ్డి జిల్లాలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. అయితే ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బస్సులోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. జాతీయ రహదారి 65 సమీపంలో పటాన్‌చెరు మండలం ముత్తంగి వద్ద ఆర్టీసీ బస్సుకు ప్రమాదం జరిగింది. ముందు ఉన్న కారును తప్పించబోయి బ్రేక్ ఫెయిల్ కావడంతో బస్సు డివైడర్‌పైకి దూసుకెళ్లి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే ప్రయాణికులు ఎవరూ కూడా గాయపడకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గురైన బస్సు మేడ్చల్ డిపోకు చెందింది. మేడ్చల్ నుంచి ఇస్నాపూర్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే పటాన్‌చెరు పోలీసులు సంఘటనా స్థలికి చేరుకున్నారు. బస్సులో సాంకేతిక లోపం కారణంగా ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు. అయితే ఆర్టీసీ బస్సులకు వరుసగా జరుగుతున్న ప్రమాదాలతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్న పరిస్థితి.

# కుటుంబ కలహాలతో బిడ్డతో సహా తల్లి ఆత్మహత్య

**- హుస్సేన్ సాగర్‌లో లభించిన శవాలను గుర్తించన పోలీసులు**

**హైదరాబాద్,నవంబర్5( వెలుతురు):**
కుటుంబ కలహాలతో వివాహిత తన కుమార్తెతో కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అయితే గుర్తు తెలియని శవంగా పోలీసులు భద్రపరిచారు. చివరకు దర్యాప్తులో ఆమెను కీర్తిక అగర్వాల్‌గా గుర్తించారు. లేక్ పోలీసుల వివరాల ప్రకారం..పాతబస్తీలో నివాసముంటూ వ్యాపారం చేస్తున్న పృథ్వీలాల్, చార్టెడ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న కీర్తిక అగర్వాల్(28) దంపతులు. వీరికి రెండేళ్ల కుమార్తె బియ్యారా ఉంది. దంపతుల మధ్య గొడవలతో ఆమె ఏడాదిన్నర కిందటే బహదూర్‌పురలో నివాసముంటున్న తల్లిదండ్రుల వద్ద కుమార్తెతో కలిసి ఉంటోంది. ఈనెల 2న హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. సోమవారం నెక్లెస్ రోడ్డులోని నీరా కేఫ్ సమీపంలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వివరాలు లభ్యం కాకపోవడంతో మార్చురీకి తరలించి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తమ కుమార్తె, మనుమరాలు కనిపించడం లేదని ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఆత్మహత్యకు పాల్పడిన మహిళ కీర్తిక అగర్వాల్‌గా గుర్తించిన ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఆమె తన కుమార్తెతో కలిసి ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని భావించి పరిశీలించగా మంగళవారం పాప మృతదేహాన్ని గుర్తించారు.

# పర్యాటకంగా మంగినపూడి అభివృద్ధి

**- సముద్రతీరంలో సాగరహారతి పట్టిన మంత్రి**

**విజయవాడ,నవంబర్5( వెలుతురు):**
కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్‌లో భక్తులు సముద్ర స్నానాలు చేసారు. సాగర సుప్రభాత హారతితో మంత్రి కొల్లు రవీంద్ర సముద్ర స్నానాలను ప్రారంభించారు. ప్రముఖ వేదపండితుల ఆధ్వర్యంలో సముద్రునికి ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర పవిత్ర సముద్ర స్నానం ఆచరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... సముద్ర స్నానాలకు విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు. లక్ష మంది పైబడి భక్తులు వస్తారని అంచనా వేసామని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సాగర హారతితో ఓ చక్కటి సాంప్రదాయానికి శ్రీకారం చుట్టామన్నారు. తీర ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. మంగినపూడి బీచ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు నదీ స్నానాలు చేసి శివయ్యను దర్శించుకున్నారు. మహిళలు దీపాలకు వెలిగించి నదిలో వదులుతూ నదీ పూజలు చేస్తున్నారు. రాష్ట్రంలోని శివాలయాలు అన్నీ భక్తులతో కిటకిట లాడాయి. హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఆ దేవదేవుడిని స్మరించుకుంటున్నారు.

# కెనడాలోనూ తిరోగమన చర్యలు

**- భారతీయులకు తాత్కాలిక వీసాల రద్దు**

**- విద్యార్థులకు కూడా భారీగా కోత విధింపు**




**న్యూఢిల్లీ,నవంబర్5( వెలుతురు):**
భారతీయులకు జారీచేసిన తాత్కాలిక వీసాలను మూకుమ్మడిగా రద్దు చేయాలని కెనడా ప్రభుత్వం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. అమెరికా తరవాత అంతో ఇంతో ఆశగా ఉన్న కెనడాలో సైతం ఈ మధ్యజాత్యహంకారం పెరగింది. దీంతో పార్లమెంట్ ఆమోదం కోసం ఎదురుచూస్తున్న ఓ బిల్లు ప్రకారం కొవిడ్-19 వంటి మహమ్మారి లేదా యుద్ధ సమయాలలో విదేశీయులకు మంజూరు చేసే తాత్కాలిక వీసాలను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. అయితే కెనడా ప్రభుత్వం మాత్రం ప్రత్యేకించి కొన్ని దేశాలను లక్ష్యంగా చేసుకుని ఈ అధికారాలను ప్రయోగించాలని భావిస్తున్నట్లు సీబీసీ న్యూస్ వెల్లడించింది. విధానంలోని లోపాలను ఉపయోగించుకుని మోసపూరితంగా తాత్కాలిక వీసాలు పొందకుండా అడ్డుకునే అధికారాలను కూడా ఈ బిల్లులో పొందుపరచాలని కెనడా ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఇమిగ్రేషన్, రెఫ్యూజీస్ అండ్ సిటిజెన్‌షిప్ కెనడా(ఐఆర్‌సీసీ), కెనడియన్ బార్డర్ సర్వీసెస్ ఏజెన్సీస్(సీబీఎస్‌ఏ) నివేదికలను ఉటంకిస్తూ సీబీసీ తెలిపింది. కెనడా ప్రభుత్వం ప్రత్యేకంగా భారత్, బంగ్లాదేశ్‌లను లక్ష్యంగా చేసుకుని ఈ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు పేర్కొంది. తాత్కాలిక నివాసులలో ఉద్యోగులు, అంతర్జాతీయ విద్యార్థులతోపాటు సందర్శకులు కూడా ఉంటారు. కెనడా సరిహద్దులను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ బిల్లును పార్లమెంట్‌కు సమర్పించింది. సంబంధిత మంత్రికి అపారమైన అధికారాలను కట్టబెట్టే స్టాం÷-రగ్ బార్డర్స్ బిల్లుకు లిబరల్ ప్రభుత్వం ఆమోదించిన పక్షంలో వీసా దరఖాస్తులు భారీ స్థాయిలో రద్దయ్యే అవకాశం ఉందని ఇమిగ్రేషన్ న్యాయవాది సుమిత్ సేన్ గతంలోనే ఆందోళన వ్యక్తం చేశారు. శాశ్వత, తాత్కాలిక వలసలకు అడ్డుకట్ట వేయాలని కెనడా ప్రభుత్వం భావిస్తున్న తరుణంలో ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం కోసం వేచి ఉంది. కెనడా కళాశాలల్లో చదువుకునేందుకు పర్మిట్ల కోసం వచ్చిన భారతీయ దరఖాస్తులలో దాదాపు 74 శాతం దరఖాస్తులు ఈ ఏడాది ఆగస్టులో తిరస్కరణకు గురైనట్లు రాయిటర్స్ వెల్లడించింది. దశాబ్ద కాలంగా కెనడాలో చదివే అంతర్జాతీయ విద్యార్థులలో అత్యధికులు భారతీయులే ఉంటున్నారు. అయితే ఈ ఏడాది ఆగస్టులో వీసా దరఖాస్తుల తిరస్కరణకు గురైన విద్యార్థులలో కూడా భారతీయులే అత్యధికంగా ఉండడం గమనార్హం.2023 ఆగస్టులో సుమారు 32 శాతం దరఖాస్తులు మాత్రమే తిరస్కరణకు గురయ్యాయి. కెనడా ప్రభుత్వం ఈ నెలలోనే తన ఇమిగ్రేషన్ ప్రణాళికను వెల్లడించనున్నది. దేశంలోకి విదేశీయుల ప్రవేశాన్ని తగ్గించాలని ప్రభుత్వంపై దేశీయంగా ఒత్తిడి పెరుగుతున్నది. జారీ అయిన తాత్కాలిక వీసాలను మూకుమ్మడిగా రద్దు చేసేందుకు ప్రభుత్వానికి అధికారాలు కట్టబెట్టే బిల్లుపై 300కి పైగా పౌర సంఘాలు తీవ్ర నిరసన తెలియచేశాయి. మూకు మ్మడిగా వీసాలను రద్దు చేయడం ద్వారా కెనడా ప్రభుత్వానికి దేశంలో ఉంటున్న విదేశీయులందరినీ ఇక్కడి నుంచి తరలించే అధికారాలు లభిస్తాయని ఆ సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. మూకుమ్మడిగా వీసాలను రద్దు చేసే అధికారాన్ని పొందడం ద్వారా ప్రభుత్వం పెరిగి పోతున్న పెండింగ్ వీసా దరఖాస్తుల సంఖ్యను తగ్గించాలని భావిస్తోందని ఇమిగ్రేషన్ న్యాయవాదులను ఉటంకిస్తూ బీబీసీ తెలిపింది. ఆశ్రయం కోరుతూ భారతీయులు సమర్పిస్తున్న దరఖాస్తులు భారీగా పెరిగిపోవడమే భారతీయులను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకోవడానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. 2023 మేలో కేవలం నెలకు 500 లోపలే ఈ దరఖాస్తుల సంఖ్య ఉండగా 2024 జూలైలో ఇది దాదాపు 2,000కి పెరిగిపోయింది. భారత్ నుంచి వచ్చే తాత్కాలిక వీసా దరఖాస్తులను తనిఖీ చేయడం వల్లే దరఖాస్తుల ప్రాసెసింగ్ కుంటుపడుతున్నట్లు ప్రభుత్వం భావిస్తోంది. 2023 జూలై చివరి నాటికి వీసా దరఖాస్తుల ప్రాసెసింగ్ సగటు సమయం 30 రోజులు ఉండగా మరుసటి సంవత్సరానికి అది 54 రోజులకు పెరిగింది. ఈ కారణంగా వీసా ఆమోదాలు 2024లోనే బాగా తగ్గిపోయాయి. జనవరిలో 63 వేల దరఖాస్తులను ఆమోదించగా జూన్‌లో అది 48 వేలకు పడిపోయింది.

# దుబాయ్‌లో కొనసాగుతున్న నారాయణ పర్యటన

**- పెట్టుబడులు లక్ష్యంగా పలు సంస్థలతో భేటీ**

**అమరావతి,నవంబర్5( వెలుతురు):**
ఏపీకి పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు విదేశాల్లో పర్యటిస్తున్నారు. ప్రముఖ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలను కలుస్తూ పెట్టుబడులకు ఏపీ అనువైన ప్రాంతమని చెబుతున్నారు. కొద్దిరోజుల క్రితం సీఎం చంద్రబాబు దుబాయ్‌లో, మంత్రి లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించి ఇన్వెస్ట్‌మెంట్స్‌పై ఫోకస్ పెట్టారు. ఇప్పుడు తాజాగా మంత్రి నారాయణ బృందం దుబాయ్‌లో పర్యటిస్తోంది. రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం మూడు రోజులుగా దుబాయ్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన కొనసాగుతోంది. ఈరోజు (బుధవారం) బీఆ ఫెసిలిటీ, టెక్టాన్ ఇంజనీరింగ్, అరబ్ - ఇండియా స్పైసెస్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమావేశంకానున్నారు. వేస్ట్ మేనేజ్మెంట్, రికవరీ ఎ÷-లాంట్‌లు, వైద్య రంగంలో ఫెసిలిటీ సంస్థ ప్రపంచ ప్రసిద్ధి పొందింది. విద్యుత్, ఆయిల్, గ్యాస్, వాటర్ ప్రాజెక్ట్స్ నిర్మాణంలో టెక్టాన్ ఇంజినీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్ కంపెనీ పేరుగాంచింది. ప్రపంచంలో ఆహార ధాన్యాల ఎగుమతిలో అరబ్ - ఇండియా స్పైసెస్ సంస్థ రెండో స్థానంలో ఉంది. ఈ క్రమంలో ఆయా సంస్థల ఛైర్మన్‌లతో మంత్రి నారాయణ సమావేశమై ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించనున్నారు. అనంతరం విదేశీ పర్యటనను ముగించుకుని రాత్రికి మంత్రి నారాయణ దుబాయ్ నుంచి బయలుదేరి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com